ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
16-7-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 166, పేజీలు : 10+4 వెల : 8.00

దేశంలోని 50 శాతం ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు
ఆస్ట్రేలియాలో భారతీయ విద్యార్థిపై దాడి
5లో



శనివారం పోలవరం ప్రాజెక్టువద్ద భారీగా చేరిన గోదావరి వరద

## పోలవరం వద్ద పెరిగిన గోదారి వరద

**పోలవరం 15 ప్రభాతవార్త:** ఎగువ రాష్ట్రాలలో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నది క్రమేపి పెరుగుతూ ఆప్రోచ్ చానెల్ గుండా పోలవరం ప్రాజెక్టు స్పిల్ వే వద్ద 27.850 మీటర్లు చేరుకుంది. ఈ సీజన్ లో గోదావరి వరద పెరగడం దృష్య ఇరిగేషన్ అధికారులు ఇప్పటికే ప్రాజెక్టువద్ద రక్షణ చర్యలు చేపట్టారు. గోదావరి వరద పెరిగినప్పటికి ఎగువ, దిగువ కాపర్ డ్యాం పూర్తి చేయడం వల్ల ప్రాజెక్టు పనులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే ప్రాజెక్టులో స్పిల్ వే 48 గేట్లు ద్వారా 1లక్షా 50 క్యూసెక్కుల వరదనీరు గిగువకు విడుదల చేయడం జరుగుతుందన్నారు. స్పిల్‌వే దిగువన శని వారం సాయంత్రానికి గోదావరి నీటి మట్టం 17.91 చేరుకుందన్నారు. గోదావరి వరద పెద్ద ఎత్తున వరద వచ్చినప్పటికి రాక్ ఫిల్డ్ డ్యాం, బండ్ 2 వద్దజరిగే పనులకు ఆటంకాలు ఉండవని అధికారులు చెబుతున్నారు.

# 'సురక్ష'కు అపూర్వ ఆదరణ

- ఈ కార్యక్రమంపై ప్రజలలో మరింత అవగాహన పెంచాలి
- రాష్ట్ర వ్యాప్తంగా 1.02 కోట్ల గృహాల సర్వే పూర్తి
- గ్రామ, వార్డు శిబిరాల్లో పారదర్శకత ఉండాలి: సిఎం జగన్



**విజయవాడ, జులై15, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అనుకున్న లక్ష్యాలకు తగినట్లు జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందని సిఎం జగన్ వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కార్య క్రమంపై ప్రజలకు మరింత అవగాహన కల్పించా లన్నారు. వ్యక్తిగత ప్రజా వినతులను సైతం సంతృప్త స్థాయిలో పరిష్కరించడమే లక్ష్యంగా అన్ని గ్రామ/వార్డు సచివాలయాల వద్ద మండల స్థాయి అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జగనన్న సురక్ష క్యాంపుల నిర్వహణ ఖర్చుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.25కోట్లు విడుదల చేసిందన్నారు. జగనన్న చెబుదాం కార్యక్రమానికి అనుసరణగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజల దగ్గరగా తీసు కుని వెళ్లడంలో క్షేత్రస్థాయి నుంచి అధికారులు సిబ్బంది చూపిస్తున్న శ్రద్ధకు, కృషికి అభినందనలు అన్నారు. జగనన్న సురక్షపై అధికారులకు కీలకా దేశాలు జారీ చేసిన సిఎం జగన్ ఇప్పటి వరకు ఈ సర్వేలో రాష్ట్ర వ్యాప్తంగా 1,02,13,622 గృహాలు పూర్తి కావడం హార్షణీయంశంగా పేర్కొన్నారు.

సర్వే ద్వారా తెలుసుకున్న సమాచారాన్ని అను సరించి సచివాలయాల దగ్గర నిర్వహించిన ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తోందన్నారు. ఈ శిబిరాలు ధ్రువపత్రాలను పంపిణీ చేయడానికి, పౌరుల సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించడానికి ఒక వేదిక పనిచేస్తున్నాయన్నారు. 41,83,436 మంది ప్రజలు ఈ కార్యక్రమం వలన ప్రయోజనం పొందారన్నారు. సర్వేను అనుసరించి ప్రజలకు పలు అంశాలను సంబంధించి దృవీకరణ పత్రాలు అందించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 15,000 శిబిరాలను నిర్వహించాలనే లక్ష్యంలో భాగంగా ఇప్పటికే 8,577 క్యాంపులను విజయవంతంగా నిర్వహించడంతో ప్రభుత్వం గణనీయమైన ప్రగతిని సాధిస్తోందన్నారు. పథకాలకు, ధ్రువీకరణ పత్రాలు సంబంధించిన ఏవైనా సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలనే దృఢ సంకల్పంతో సీఎం జగన్ అధికారుల నివేదికలను అనుసరించి తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ రకాల వ్యక్తిగత ధ్రువీకరణ పత్రాలు వినతులను కూడా సేకరి స్తారు. క్యాంపుల నిర్వహణ సమయంలో వినతుల స్వీకరణ, పరిష్కారంకోసం రిజిస్ట్రేషన్, వెరిఫికేషన్, సర్వీసు రిక్వెస్ట్ డెస్క్‌లను వేర్వేరుగా ఏర్పాటు చేయాలని ఉత్తర్వుల్లో జారీ చేసామన్నారు. ఆ దిశలోనే ఆయా డెస్క్‌ల్లో మండల స్థాయి అధికా రులు, సచివాలయాల సిబ్బంది నిర్వహించాలని బాధ్యతలను కుడా పొందుపరిచినట్లు తెలిపారు. జగనన్న సురక్ష శిబిరాల్లో సర్వీసు చార్జీలు లేకుండా ఇంటిగ్రేటేడ్ సర్టిఫికెట్లు (కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు), ఆదాయ ధ్రువీకరణ పత్రం, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఆన్‌లైన్‌లో భూవివ రాలు నమోదులో మార్పులు, చేర్పుల్లో భాగంగా మ్యుటేషన్ ఫర్ ట్రాన్సాక్షన్ (భూకొను గోలు అనం తరం ఆన్‌లైన్‌లో నమోదు),

≫2



## గుజరాత్ హైకోర్టు తీర్పుపై 'సుప్రీం'కు రాహుల్

**న్యూఢిల్లీ, జులై 15:** క్రిమినల్‌పరువునష్టం కేసులో రెండేళ్ల జైలుశిక్ష పడిన ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ గుజరాత్ హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనకు పడిన జైలుశిక్ష తీర్పుపై స్టే ఉత్తర్వులు జారీచేసేందుకు గుజరాత్ హైకోర్టు తిరస్క రించడంతో రాహుల్ ఇపుడు సుప్రీం తలుపులు తట్టారు. అలాగే ఈ పిటిషన్‌ను సత్వరమే విచారణచేయాలని రాహుల్ తరపు న్యాయవా దులు అభ్యర్థించారు. 2019 ఎన్నికల సంద ర్భంగా మోడీ ఇంటిపేరుపై చేసిన వ్యాఖ్యలపై గుజరాత్ ఎమ్మెల్యే దాఖలుచేసిన క్రిమినల్ పరువునష్టం కేసులో రాహుల్‌గాంధీకి దిగువ కోర్టు రెండేళ్ల జైలుశిక్ష విధిస్తూ 30 రోజులు బెయిల్ మంజూరుచేసింది. జిల్లాకోర్టు ఆపై హై కోర్టులను ఆశ్రయించిన రాహుల్‌కు స్టే ఉత్తర్వులు మంజూరు కాకపోవ

≫2

# ప్రకృతిని కాపాడుకుందాం..

### పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం
### ఐక్య రాజ్యసమితి వేదికగా ప్రపంచ దేశాలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పిలుపు
### 'మిషన్ లైఫ్' వంటి కార్యక్రమాలతో ప్రభుత్వం ముందుకు



శనివారం న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి సదస్సులో మాట్లాడుతున్న కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 15 ప్రభాతవార్త:** ప్రకృతిని కాపాడుకుంటూ పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ పరస్పర సమన్వయంతో ముందకెళ్లినప్పుడు, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించుకున్న సమయానికే చేరుకోవచ్చునని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఇందుకోసం ప్రపంచదేశాలన్ని ఏకతాటిపైకి వచ్చి పనిచేద్దామని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. పర్యాటక రంగంలో ఆర్థిక ప్రగతి, సామాజిక, పర్యావరణ సుస్థిరత అంశంపై న్యూయార్స్‌లోకి ఐక్యరాజ్య సమితి ప్రపంచ పర్యాటక సంస్థ ఆధ్వర్యంలో ఐక్యరాజ్యసమితి హైలెవల్ పొలిటికల్ ఫోరం వేదికగా జరిగిన సదస్సులో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ప్రసంగించారు. ఈ సమావేశంలో భారతదేశం తరుపున పాల్గొనడం గర్వంగా ఉందని, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకునే క్రమంలో గత దశాబ్ద కాలంగా ఆర్థిక, సామాజిక, పర్యావరణ స్థిరత్వమే ప్రధాన ఎజెండాగా చేపట్టిన పాలసీలు, ప్రాధాన్యతలను భారతదేశం సాధిస్తున్న ప్రగతిని వివరించారు. గత పదేళ్లుగా పర్యావరణ సుస్థిరత కోసం మోడి సర్కారు చేస్తున్న కృషి కారణంగా నేడు టూరిజం వర్కింగ్‌గ్రూప్ సమావేశాలకు ఏజెండానిర్దేశించడంతోపాటు ముందుండి విజయవంతంగా నడిపామన్నారు.

జి-20 ప్రెసిడెన్సీ ద్వారా పర్యాటక వర్కింగ్ గ్రూపు సమావేశాల నిర్వహణతో పాటు గోవాలో గత నెలలో జరిగిన జి 20 సభ్యదేశాలు, ఆతిథ్య దేశాల పర్యాటక మంత్రుల సమావేశంలో ఏకగ్రీవంగా గోవా రోడ్ మ్యాప్‌కు ఆమోదం తెలిపిన విషయాన్ని కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. ఈ గోవా రోడ్ మ్యాప్‌లో గ్రీన్ టూరిజం, డిజిటలైజేషన్, స్కిల్స్, టూరిజం ఎంఎస్ఎఈ, డిస్టినేషన్ మేనేజ్ మెంట్ అనే ఐదు కీలకమైన అంశాలపై ఏకగ్రీవంగా ఆమోదించిన విషయాన్ని కేంద్ర మంత్రి గుర్తుచేశారు.

గోవారోడ్ మ్యాప్ ద్వారా ప్రత్యక్షంగా, సానుకూలంగా సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధన దిశగా అడుగుల పడ్డాయన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆలోచనల మేరకు ఘనమైన భారతదేశ చరిత్ర, సంస్కృతి, వారసత్వ కేంద్రంగా పర్యాట కాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు ప్రపంచస్థాయి మౌలికవసతుల కల్పనతో ముందకెళ్తున్నట్లు కిషన్‌రెడ్డి తెలిపారు. పర్యాటకాన్ని ప్రోత్సాహించడంతో పాటు వారసత్వాన్ని కాపాడుకునేందుకు వివిధ వేశాలతో కలిసి థీమ్ బేస్ట్, బుద్దిస్ట్ సర్క్యూట్, రామయణసర్క్యూట్, హిమాలయన్ సర్క్యూట్, హెరిటేజ్ సర్క్యూట్ మొదలైన వాటిని అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. భారత ప్రభుత్వం రూపొందించిన నూతన జాతీయ పర్యాటక విధానం ముసాయిదాలో ఇలాంటి వాటికి సరైన ప్రాధాన్యత కల్పించామన్నారు. ఈ విధానం అమల్లోకి వచ్చిన తరువాత భారత్‌తో పాటు ప్రపంచ పర్యాటకానికి ఎంతో సానుకూల ఫలితాలను అందిస్తుందన్నారు. పర్యాటక రంగ సుస్థిరత, సమగ్రత

≫2



శనివారం అబుదాబిలో ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జాయేద్ అల్ నహ్యాన్‌తో ప్రధాని మోడీ భేటీ

## ఎమిరేట్స్‌తో భారత్ కీలక ఒప్పందాలు

### మైత్రీబంధం మరింత పటిష్టం
### ఢిల్లీ జి-20 సదస్సుకు యుఎఇ అధ్యక్షునికి ప్రధాని మోడీ ఆహ్వానం

**అబూదాబి, జులై 15:** ఫ్రాన్స్‌లో రెండురోజుల పర్యటన అనంతరం ప్రధాని నరేంద్రమోడీ గల్ఫ్‌దేశం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చేరుకున్నారు. అబూదాబి విమానాశ్రయంలో ప్రధాని మోడీని ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్‌మహ్మద్ బిన్ జాయేద్ అల్ నహ్యాన్ ప్రధాని మోడీకి స్వాగతం పలికి తోడ్కొనివెళ్లారు. అనంతరం ఇరువురు అధిప

≫2



ఢిల్లీలోని ఎర్రకోటవద్ద ఇంకా వరద నీరు ప్రవహిస్తున్న దృశ్యం

## ఇంకా వరద ముంపులోనే ఢిల్లీ

### యమునకు తగ్గిన ఉధృతి

**న్యూఢిల్లీ, జులై15:** దేశ రాజధాని నగరం ఢిల్లీ కాస్త ఊపిరిపీల్చుకుంటోంది. ప్రమాదకరస్థాయి దాటి ప్రవహిస్తోన్న యమునా నది నీటి మట్టం క్రమంగా తగ్గుముఖం పడుతుండటమే అందుకు కారణం. అయితే నగరవాసులుమాత్రం పూర్తిగా జలదిగ్బంధం నుంచి బయటపడలేదు. ఐటిఒ శాంతివాన్ ఏరియా, ఇన్‌కంటాక్స్ ఆఫీస్ సమీ పంలో ఇంకా పలు కీలక ప్రాంతాల్లో మోకాళ్ల లోతు వరకు నీళ్లు నిలిచే ఉన్నాయి. శనివారం యమునా నది నీటి మట్టం 207 మీటర్ల సమీపంలో ఉంది. ఇప్పటికీ ప్రమాదస్థాయి కంటే రెండు మీటర్ల ఎగువే ఉన్నప్పటికీ, నీటి ప్రవాహం తగ్గుముఖం పట్టడం కాస్త ఊరట నిస్తోంది. అయితే ఇంకా వరద నుంచి బయట పడని ఢిల్లీ నగరానికి శనివారం వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ

≫2



శనివారం గంజాయి లభ్యతపై గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తున్న లోకేష్

## గంజాయి పరివేతలో ప్రభుత్వం విఫలం

### గట్టి చర్యలు తీసుకోవాలని గవర్నర్‌ను కోరిన లోకేష్

**విజయవాడ, జులై15, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి లభ్యతపై మాజీ మంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఫిర్యాదు చేసారు. ఈ అంశంపై ప్రభుత్వం తగిన రీతిలో స్పందించడం లేదని అభియోగించారు. ఆ మేరకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఫిర్యాదు పత్రం అందజేసారు. ఈ ఫిర్యాదు పత్రంతో పాటు పోలీసు వ్యవస్థ ఈవిషయంలో అలసత్వంతో వ్యవ హరిస్తోందన్నారు. డ్రగ్స్ సరఫరాలో ఎపి అగ్రస్థా నంలో ఉందని చెబుతున్న డీఆర్ఐ నివేదికను ఆధారాలుగా అందజేసారు. దేశంలో ఎక్కడ గంజాయి దొరికినా వాటి మూలాలు ఎపికి ముడి పడి ఉంటున్నాయని వివరించారు.

హవాలా లావదేవిలే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ప్రతి కూల ప్రభావం చూపుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని నారా లోకేష్ కోరారు. గవర్నర్ లోకేష్ మాట్లాడుతూ వైఎస్సార్సీ నేతలు రాష్ట్రంలో మాదక ద్రవ్యాల సరఫరా జరుగు తోందని ఆరోపించారు. డ్రగ్స్ ఉత్పత్తి, స్మగ్లింగ్‌లలో పట్టుబడిన వారిలో కాంగ్రెస్

≫2

## పంట పొలంలో గ్యాస్ మంటలు

**అమలాపురం, జూలై 15, (ప్రభాతవార్త) :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో శనివారం కలకలం రేగింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న ఓఎన్జీసీ, అగ్నిమాపక సిబ్బంది ఎగిసి పడుతున్న మంటలను ఆర్పేందుకు కృషి చేశారు. ఇందుకు సంబంధించి స్థానికులు తెలిపిన సమాచారం ప్రకారం.. రాజోలు మండలం శివకోటిలోని ఓ రైతు ఆక్వా చెరువు కోసం తన పొలంలో బోరుబావిని తవ్వించారు. దాదాపు 350 మీటర్లున్న ఆ బోరుబావి లోంచి శనివారం ఉదయం నుంచి మంటలు, గ్యాస్ ఎగిసిపడటం ప్రారంభం అయ్యాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న ఓఎన్జీసీ, అగ్నిమాపక, రెవెన్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. రైతు పొలం నుంచే ఓఎన్జీసీ పైపులైన్ వెళ్తుండటంతో బోరుబావి తవ్వే క్రమంలో గ్యాస్ పైప్‌లైన్ లీకైందని స్థానికులు ఆందోళన చెందారు. అందువల్లే ఈ మంటలు ఎగిసి పడుతున్నాయని వాదన వ్యక్తం చేశారు.

ఇదిలా ఉంటే 20 సంవత్సరాల క్రితం గ్యాస్ నిక్షేపాలు వెలికితీసే క్రమంలో సిస్మిక్ సర్వేల్లో భాగంగా ఇదే ప్రాంతంలో బోరు వేశారని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం అదే ప్రదేశంలో మరింత లోతుకు బోర్ వేయటంతో గ్యాస్ బయటకు వచ్చి, మంటలు వస్తున్నాయని వారు వెల్లడించారు. భూపొరల నుంచే గ్యాస్ మంటలు వ్యాపించినట్లు వారు అంచనా వేశారు. ఈ పరిస్థితుల్లో మద్యాహ్నానికి మంటలు అదుపులోకి వచ్చాయి. అధికారులు, స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. అయితే ఈ మంటలు పంటకు దగ్గరగా వెళ్తున్న పైప్‌లైన్ నుంచి వెలువడుతున్నాయా? లేక భూమి పొరల నుంచే వస్తున్నాయా! అన్న విషయం అంతు చిక్కడం లేదని వారు వెల్లడించారు. పైప్‌లైన్ నుంచి వచ్చే మంటలు అయితే అదుపు చేయగలమని.. భూమి పొరల్లోని నిక్షేపాల నుంచి



బోరుబావి నుంచి గ్యాస్ మంటలు ఎగిసి పడుతున్న దృశ్యం

గ్యాస్ లీకైతే మాత్రం మంటలు ఆర్పివేయటం కష్టమవుతుందని అధికారులు తేల్చి చెప్పారు. ఈ మంటలను అదుపు చేసేందుకు ప్రత్యేక నిపుణులు నరసాపురం నుంచి రానున్నట్లు సమాచారం. సంఘటన స్థలంకు చేరుకున్న రాజోలు తహసీల్దార్ బి.మురళీ ముక్తేశ్వరరావు, సిఐ శేఖర్‌బాబు గ్యాస్ లీకేజీను పరిశీలించి ప్రజలు భయాందోళన చెందవద్దని సూచించారు.



## ప్రజలను వేధిస్తున్న వలంటీర్లపైనే మా విమర్శ

### మాజీ మంత్రి ఆనంద్ బాబు

**అమరావతి, జూలై 15, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ నేతల అండతో ప్రజలను వేధించి, హింసించి దారుణాలకు పాల్పడుతున్న వలంటీర్లను తప్పుపడుతున్నామని, వ్యవస్థకు చెడ్డపేరు వచ్చేలా హద్దులుమీరి ప్రవర్తించే వలంటీర్లు, వారికి అండగా నిలుస్తున్న వైఎస్సార్సీ నేతలు, మంత్రులపై సిఎం జగన్ ఎందుకు చర్యలు తీసుకోరని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి నక్కా ఆనంద్‌బాబు అన్నారు. శనివారం ఇక్కడి టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. వాలంటీర్ల వ్యవస్థ పని తీరు, దానిలో లోటు పాట్లపై మాట్లాడే వారిపై

≫2



సిమ్లాలోని ధరమ్‌పూర్ సమీపంలో భారీ వర్షాలకు దెబ్బతిన్న జాతీయ రహదారి

# ముంపులోనే ఢిల్లీ

≫చేయడం కాస్త ఆందోళన కలిగిస్తోంది. రానున్న 3,4 రోజులు ఢిల్లీ వ్యాప్తంగా మోసర్తు వర్షాలు ఉంటాయని అంచనావేసింది. ఇక ప్రస్తుత పరిస్థితులు బిజెపి, ఆమ్ ఆద్మీ పార్టీల మధ్య రాజకీయ విమర్శలకు దారితీశాయి. వరద వచ్చినప్పుడు ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, హర్యానా వైపు సమానస్థాయిలో హత్నికుండ్ నుంచి నీటిని విడుదల చేయాలి. కానీ జులై 9 నుంచి 13న ఢిల్లీ వైపు మాత్రమే నీటిని విడుదల చేశారు. సమానస్థాయిలో నీటిని విడుదల చేసి ఉంటే యమున సమీప ప్రాంతాలు సురక్షితంగా ఉండేవి. దేశంలోని అయిదు రాష్ట్రాలు ఈ వర్షాకాలంలో ప్రభావితమయ్యాయి. హిమాచల్ ప్రదేశ్, హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ ఈ జాబితాలో ఉన్నాయి. కానీ ఢిల్లీలో వర్షాలు లేవు. అయినా సరే ఎందుకు యమునలో నీటిమట్టం పెరిగి, నగరంలోని ప్రాంతాలను ముంచెత్తింది. ఇదంతా ఉద్దేశపూర్వకంగా జరుగుతోంది అని ఆప్ తీవ్ర విమర్శలు గుప్పించింది. దీనిపై డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ ట్విటర్ వేదికగా స్పందించింది. కేంద్ర జల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం లక్ష క్యూసెక్కులకు పైగా నీటిని పశ్చిమ యమున, తూర్పు యమున కాలువల్లోకి మాత్రమే వదల్లేమని తెలిపింది. అలా వదిలితే బ్యారేజ్ నిర్మాణం దెబ్బతినే అవకాశముందని వెల్లడించింది. ఆ కాలువల్లోకి నీటిని విడుదల చేయకపోవడం వల్లే ఢిల్లీలో వరదలు సంభవించాయని విమర్శలు చేస్తున్నారు. ఇక్కడ మార్గదర్శకాల ప్రకారమే అంతా జరిగింది. తమ అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి ఢిల్లీ ప్రభుత్వం అనవసర రాద్ధాంతం చేస్తోంది అని ట్విటర్ వేదికగా విమర్శలను తోసిపుచ్చింది.

# 'సురక్ష'కు అపూర్వ ఆదరణ

≫ ముటేషన్ ఫర్ కరక్షన్స్, వివాహ ధృవీకరణపత్రాలు,ఫ్యామిలీ మెంబరు సర్టిఫికెట్లు, ఆధార్ కార్డ్‌లో మొబైల్ నంబర్ అప్‌డేట్, కౌలు గుర్తింపు కార్డులు(సిసిఆర్‌సి), కొత్త రేషన్ కార్డు/ రేషన్ కార్డు విభజన, ప్రభుత్వపరంగా సంబంధించి కుటుంబ వివరాల్లోకి కొంత మంది సభ్యుల పేర్లు తొలగింపు సేవలు అందిస్తారు. సచివాలయాల స్థాయిలోనే సమస్యలను పరిష్కరించి, ప్రతి పౌరుడి ముఖంలో చిరునవ్వు చూడడమే ప్రభుత్వ లక్ష్యమని సిఎం జగన్ పునరుద్ఘాటించారు..ఈ క్యాంపుల ద్వారా ప్రతి పౌరుడి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రతి కుటుంబం పరిధిలో పథకాలు, పత్రాల సమస్యలను పరిష్కరించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశంగా ఉందన్నారు. వాలంటీర్లు, గృహసారథులు ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న సురక్షా గురించి అవగాహన కల్పిస్తారన్నారు.సచివాలయాల వద్ద క్యాంపుల నిర్వహణకు గ్రామ సచివాలయానికి రూ.15వేల చొప్పున పట్టణ ప్రాంతాల్లో క్యాంపులు జరిగేవార్డు చచివాలయానికి రూ.25వేల చొప్పున కలెక్టర్లు విడుదల చేసారు.ఈ నిధులను గ్రామ, వార్డు సచివాలయాల శాఖ సచివాలయాల బ్యాంకు ఖాతాల్లో జమచేసిందన్నారు.అర్హులైన ప్రతి లబ్దిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనే సదుద్దేశంతోనే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మనం అమలులోకి తీసుకుని వచ్చిన విషయాన్ని క్షేత్రస్థాయి నుంచి అన్ని స్థాయిల ఉద్యోగులు దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్కడా లంచాలకు తావు లేకుండా పారదర్శకంగా సేవలు అందాలన్నారు. ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వ సేవలుకు అర్హులందరికి ఉండాలన్నారు. వివిధ కారణాలతో మిగిలిన లబ్దిదారులకు మంచి చేయడమూ జగనన్న సురక్ష తీసుకొచ్చామన్నారు.అర్హత ఉండి కుడా, చిన్నచిన్న కారణాల వల్ల మిగిలిపోయిన వాళ్ళకు లబ్ధి చేకూరుస్తామన్నారు.జగనన్న సురక్ష ద్వారా అది జరగాల్సి వుందన్నారు.పేదవాడికి మంచి జరగాలన్నదే ప్రభుత్వ సంకల్పమన్నారు. పేదలపట్ల ప్రేమ చూపిస్తున్న ఏకైక ప్రభుత్వం మనదేనన్నారు. లంచాలకు తావులేకుండా 600 రకాల పౌర సేవలు అందిస్తున్నామన్నారు.అవినీతి రహిత పాలనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు సిఎం జగన్ స్పష్టంచేసారు. గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా సంక్షేమ కార్యక్రమాలను నేరుగా లబ్దిదారులకు ఇంటికి చేరుస్తున్నామన్నారు. ప్రతి సచివాలయంలో ఒక రోజు క్యాంపు నిర్వహిస్తారు. 100శాతం అర్హులను ప్రభుత్వ పథకాల్లో చేర్చడం, పత్రాల సమస్యలకు సత్వర పరిష్కారం చూపడమూ ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు.ఇందులో భాగంగా 5.3 కోట్ల మంది పౌరులకు చేరువగా వెళ్లి సమస్యలు పరిష్కరిస్తారు.ఈ కార్యక్రమంలో 1.5లక్షల మందికి పైగా సచివాలయ ఉద్యోగులు, మూడు వేలకుపైగా మండల అధికారులు,26 మంది ప్రత్యేక అధికారులు పాల్గొంటారు. వారంతా ఇంటింటిని సందర్శించనున్నారు.2.6లక్షలకుపైగా వాలంటీర్లు,7.5 లక్షలకు పైగా గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు,1.6 కోట్లు కుటుంబాలను కలువనున్నారు.మొత్తం 10 రౌండ్లుగా శిబిరాలు ఏర్పాటు చేస్తారు. ప్రతి రోజు 1360 క్యాంపులు ఏర్పాటు చేస్తారు.75లక్షల మంది ప్రజలు సమస్యలు పరిష్కరించనున్నారు. క్యాంపులు జరుగుతున్నప్పుడు ఎంఎల్ఏలు వాటిని సందర్శిస్తారన్నారు.అన్ని క్యాంపుల్లో కుడా జరిగే సేవలపై జిల్లా కలెక్టర్లు రోజువారి సమీక్షలు చేస్తారన్నారు. వారానికి ఒక రోజు సీఎంవో,చీఫ్ సెక్రటరీల మానిటరింగ్ చేస్తారు. సచివాలయాల్లో క్యాంపులో నిర్వహించేటప్పుడు సదుపాయల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్యాంపులు జరుగుతున్నప్పుడు కచ్చితంగా ఎమ్మెల్యేలు సందర్శించాలన్నారు.జగనన్నకు చెబుదాం ద్వారా వచ్చిన సమస్యలను ఇదే కార్యక్రమంలో మిళితం చేసి పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు.ప్రజలు పూర్తిగా సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజలకు అన్ని పథకాలు అందుతున్నది లేని జగనన్న సురక్ష ద్వారా వెల్లడవుతుందన్నారు.ఆ వెంటనే వారికి సంబంధిత లబ్ది అందుతుందన్నారు.



'సావన్ శివరాత్రి' సందర్భంగా పవిత్ర గంగాజలాల సేకరణకోసం శనివారం హరిద్వార్‌కు వేల సంఖ్యలో వచ్చిన శివభక్తులు

# వేధిస్తున్న వలంటీర్లపైనే మా విమర్శ

≫ సిఎం, ఆయన మీడియా విషప్రచారానికి తెరలేపారని అన్నారు.. ఏ వ్యవస్థకు టిడిపి ఏనాడూ వ్యతిరేకం కాదని అన్నారు. ప్రజలకు నిస్వార్థంగా సేవలు చేసేలా వ్యవస్థలు సక్రమంగా చట్టబద్ధంఠ పనిచేయాలన్నదే టిడిపి అభిమతమని అన్నారు.. వాలంటీర్లుగా చేస్తున్నవారిలో దళితులు, బడుగు బలహీనవర్గాల యువతీ, యువకులే అధికంగా ఉన్నారని చెప్పారు. వారిని తనస్వార్థానికి వినియోగిస్తున్న సిఎం వారు సేకరించిన సమాచారాన్ని తన కుయుక్తులు, కుట్రలకు వాడుకుంటున్నారని దుయ్యబట్టారు. కొంతమంది వాలంటీర్లను జగన్, అతని ప్రభుత్వం బానిసలుగా మార్చుకుని మొత్తం వ్యవస్థనే భ్రష్టుపట్టించే పనిలో నిమగ్నమయ్యారని అన్నారు. దాన్నే మేం తప్పుపడుతున్నామని ఆనంద్‌బాబు తెలిపారు. వలంటీర్ వ్యవస్థను రద్దుచేస్తామని మేముగానీ, మా పార్టీగానీ ఎక్కడా చెప్పలేదని, వలంటీర్, సచివాలయ వ్యవస్థను కొనసాగిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కూడ యువగళం పాదయాత్ర ప్రారంభంలో చెప్పారన్నారు. సాక్షాస్తూ వైకాపా ఎంపి విజయసాయిరెడ్డి వాలంటీర్లలో 95శాతం మంది వైకాపా కార్యకర్తలే అని 2021 ఆగస్టు 26న బహిరంగంగానే చెప్పారన్నారు. వాలంటీర్లు అందరూ మనవాళ్లే, మనమే వారిని నియమించాని, మనం చెప్పిందే చేయాలని 2022 జూలై22న మంత్రి అంబటి రాంబాబు మాట్లాడారని ఆనంద్‌బాబు గుర్తుచేశారు.. వాలంటీర్లతో వైఎస్సార్సీ సభలకు ప్రజలను తరలించటం, సభలకు రాకపోతే పథకాలు నిలిపివేస్తామని వలాంటీర్లు బెదిరింపులకు దిగటం వంటి పనులు ఎంత మాత్రం సరైనవి కాదన్నదే మా అభిప్రాయం అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొందరు వాలంటీర్లు అసాంఘిక శక్తులుగా మారిపోయి, ప్రజల్ని భయపెట్టి తాము ఏది అనుకుంటే అది జరగాలంటున్నారని, స్థానిక వైకాపా ఎమ్మెల్యేలు, క్రిందిస్థాయి నేతల అండతో చెలరేగిపోతున్నారని విమర్శించారు.

మహిళల్ని వేధించటం, ఇళ్లలోకి చొరబడి వారిని హింసించటం, సామాజిక పింఛన్లు ఇవ్వకుండా, తమ అవసరాలకు వాడుకోవటం, రైతులకు తెలియకుండా వారి భూములను ఇతరుల పేర్లతో మార్చివేయటం.. వాటిపై రుణాలుతీసు కోవటం లాంటి ఘటనలు అనేకం ప్రసార మాధ్యమాల్లో చూశామన్నారు.. ఇలాంటి చర్యలకు పాల్పడే వారివల్ల మొత్తం వాలంటీర్ల వ్యవస్థే తలదించుకునే పరిస్థితి వచ్చిందన్నారు. తెదేపా ప్రభుత్వం వచ్చిన వెంటనే అస్తవ్యస్థమైన వాలంటీర్ల వ్యవస్థను సరైన దారిలో పెట్టి, ప్రజలకు జవాబు దారీగా మార్చి, సక్రమంగా ప్రజలకు సేవలు అందించేలా దాన్ని తీర్చిదిద్దుతుందని అన్నారు.

# ప్రభుత్వం విఫలం

≫పార్టీ నేతలే ఉన్నారన్నారు.గత నాలుగేళ్లలో యువత మత్తులో దాడి చేసిన ఘటనలు అనేక ఉన్నాయన్నారు. హత్యలకు పాల్పడిన సందర్భాలు వెలుగు చూసాయన్నారు. ఏ ఘటనపైన ఫిర్యాదు చేసినా పోలీసు స్పందించడం లేదన్నారు. ప్రభుత్వం పరిపాలనా విధానాల కారణంగా గంజాయి,మత్తు పదార్ధాలు రవాణా,విక్రయం జరుగుతుందన్నారు.ఈ విషయంలో పోలీసు వ్యవస్థ కీలకాదేశాలు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో గంజాయి విద్యార్దులపైన ఈ మహమ్మారి తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోందన్నారు.రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి సరిగ్గా లేదన్నారు.ప్రశ్నిస్తే తప్పన్నట్లు పోలీసులు వ్యవహరిస్తునారన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్నారని తెలిపారు,లోకేష్‌తో పాటు గవర్నర్ వద్దకు వెళ్లిన వారిలో టిడిపి నేతలు షరీఫ్, మాజీ మంత్రులు నక్కా ఆనంద్‌బాబు,కొల్లు రవీంద్ర ఉన్నారు.డ్రగ్స్‌పై గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన అనంతరం లోకేష్ యువగళం పాదయాత్రకు బయలుదేరి వెళ్లారు.

# స్వచ్ఛ్ సర్వేక్షణ్‌లో మళ్లీ తెలంగాణ టాప్

**హైదరాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** స్వచ్ఛ్ సర్వేక్షణ నెలవారి నివేదికలలో తెలంగాణ మరోసారి తన సత్తా చాటింది. గ్రామీణ భారతంలో తనకు ఎదురు లేదని తేల్చింది. కేంద్ర ప్రభుత్వ ప్రకటించిన నాలుగింటిలో రెండు కేటగిరిలలో తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలిచింది. అచీవర్స్‌లో రెండు, హై అచీవర్స్‌లో రెండు స్థానాలు కలిపి మొత్తం నాలుగు స్థానాలకు తెలంగాణాకు దక్కాయి. హై అచీవర్స్ కేటగిరిలో హనుమకొండ, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలు, అచీవర్స్ కేటగిరిలలో జనగాం, కామారెడ్డిలు నిలిచాయి. నాలుగు స్థానాల్లో ఈ సారి రెండు ఉమ్మడి వరంగల్ జిల్లాకు దక్కాయి. ఈమేరకు జూన్ -2023 నివేదికను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. సిఎం కెసిఆర్ మానకపుత్రిక పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి వల్లే ఈ ఫలితాలు వస్తున్నాయని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. స్వచ్ఛ్ సర్వేక్షణ్‌లో సల్ఫలితాలు సాధించిన జిల్లాలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, ఉద్యోగులు, సిబ్బంది, ప్రజలకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అభినందనలు తెలిపారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:15/07/23

DAY - SINGAM SERIES Dr No:195
1st Prize Rs.100000/- 178439
2nd Prize Rs.7000/- 73306
3rd Prize Rs.3500/-
00327 02617 11783 25754 60387
64200 66621 69332 87998 97014
4th Prize Rs.200/-
2080 2963 4889 5582 6627 6660 8799
9022 9377 9625
5th Prize Rs.100/-
0650 1491 4685 5133 7337 7563 8434
9176 9335 9992
6th Prize Rs.50/-
0095 1231 2558 4287 5978 7122 9112
0180 1234 2563 4296 6041 7348 9162
0257 1274 2614 4320 6054 7424 9194
0264 1285 2868 4396 6055 7713 9199
0385 1296 2977 4473 6158 7744 9267
0471 1425 3042 4545 6214 8004 9303
0519 1573 3054 4575 6245 8149 9409
0521 1576 3055 4917 6409 8251 9450
0529 1716 3148 5171 6435 8258 9881
0538 1745 3188 5204 6574 8484 9939
0580 1889 3297 5281 6608 8659
0600 2046 3337 5334 6832 8763
0889 2149 3354 5389 7016 8831
1103 2468 3488 5490 7039 8972
1201 2492 3746 5681 7068 9069

DAY - KUIL SERIES Dr No:195
1st Prize Rs.100000/- 434523
2nd Prize Rs.7000/- 37228
3rd Prize Rs.3500/-
10795 13914 15504 36682 44321
46198 59607 66051 94749 98879
4th Prize Rs.200/-
0702 1082 2010 2299 2443 3351 4430
6062 6302 9438
5th Prize Rs.100/-
0949 2684 2955 4166 4218 5443 6055
6287 7406 9453
6th Prize Rs.50/-
0151 2862 4288 5199 6799 7773 8981
0230 3075 4366 5236 6883 7786 9043
0865 3088 4461 5359 6920 7861 9061
0882 3244 4475 5625 6936 8002 9235
0975 3348 4492 5675 6944 8050 9326
1556 3465 4506 5923 7000 8098 9360
2003 3476 4577 6015 7055 8205 9548
2009 3560 4590 6276 7234 8267 9801
2031 3711 4628 6310 7315 8565 9827
2052 3762 4719 6351 7439 8630 9952
2082 3814 4769 6455 7440 8740
2098 3876 4823 6459 7601 8767
2520 4121 4837 6590 7674 8779
2559 4202 4859 6599 7686 8780
2707 4227 4939 6744 7722 8957

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:15/07/23

DAY - ROSA SERIES Dr No:195
1st Prize Rs.100000/- 556784
2nd Prize Rs.7000/- 68342
3rd Prize Rs.3500/-
41060 44176 52513 57509 67890
72502 73626 82167 84227 97565
4th Prize Rs.200/-
1101 2579 2999 4702 5273 5492 6048
6315 6498 8330
5th Prize Rs.100/-
1072 2752 3003 3211 3775 3885 4716
7577 8355 9435
6th Prize Rs.50/-
0056 1310 3358 4870 5694 7818 8953
0071 1398 3397 4880 5708 7839 9112
0145 1492 3500 4937 5714 7845 9199
0157 1541 3562 5123 5807 7893 9218
0163 1793 3815 5177 6128 8024 9408
0247 1876 3850 5178 6266 8268 9451
0433 2022 3933 5201 6287 8318 9734
0437 2075 3964 5210 6496 8338 9776
0500 2442 3977 5227 6504 8362 9853
0960 2547 4074 5330 6707 8383 9864
1079 2735 4317 5361 6836 8399
1086 2868 4454 5435 7131 8414
1112 2883 4461 5446 7255 8555
1198 3097 4654 5591 7277 8642
1283 3185 4733 5667 7286 8945

DAY - DEAR SERIES Dr No:195
1st Prize Rs.100000/- 926158
2nd Prize Rs.7000/- 17750
3rd Prize Rs.3500/-
00518 16421 18539 30969 47682
49141 54483 64649 71383 93709
4th Prize Rs.200/-
0371 1894 2507 2634 2655 3978 5338
5646 6393 9355
5th Prize Rs.100/-
1854 4038 4729 5907 6012 6801 7288
8532 9041 9706
6th Prize Rs.50/-
0014 1819 3561 4868 5871 7178 8564
0080 1828 3567 4964 5903 7240 8749
0089 1829 3626 5209 5950 7252 8834
0152 1907 3754 5212 6024 7296 8840
0408 2048 3761 5242 6169 7594 8892
0564 2059 3767 5343 6182 7608 9334
0694 2205 3870 5586 6230 7610 9415
0745 2562 3956 5616 6271 7730 9721
0962 2635 4238 5689 6293 7879 9887
0974 2879 4356 5691 6396 7892 9929
1151 3022 4374 5703 6661 7966
1226 3097 4534 5711 6761 8148
1407 3158 4795 5810 6804 8380
1491 3230 4800 5837 6979 8405
1788 3332 4804 5867 7157 8411

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:15/07/23

DAY - THANGAM SERIES Dr No:195
1st Prize Rs.100000/- 423142
2nd Prize Rs.7000/- 28238
3rd Prize Rs.3500/-
02967 08976 14384 17662 22689
32966 37348 39685 63450 90593
4th Prize Rs.200/-
0014 0462 0985 3383 6055 6068 6162
9444 9570 9846
5th Prize Rs.100/-
0598 0895 1064 1201 2860 5389 6051
7783 8533 9740
6th Prize Rs.50/-
0117 1406 3372 5046 6351 7363 8788
0158 1413 3687 5161 6461 7395 8822
0159 1641 3700 5298 6503 7499 8892
0392 1723 3780 5309 6709 7630 8988
0421 2150 3861 5399 6831 7739 9135
0456 2309 4022 5648 6983 7762 9268
0483 2355 4209 5844 7027 7767 9487
0519 2885 4210 5885 7071 7770 9857
0541 2902 4270 6062 7092 7812 9903
0552 2976 4548 6079 7116 8101 9939
0657 3060 4707 6100 7212 8277
1091 3169 4787 6118 7308 8299
1204 3225 4856 6145 7341 8308
1316 3238 5025 6182 7342 8540
1333 3255 5028 6303 7360 8628

DAY - VAIRAM SERIES Dr No:54
1st Prize Rs.50000/- 459971
2nd Prize Rs.7000/- 43527
3rd Prize Rs.3500/-
01101 17243 39538 47976 63069
69843 75947 76159 95295 98740
4th Prize Rs.200/-
0584 1112 2421 3992 4838 5468 6655
6664 6934 9054
5th Prize Rs.100/-
1113 1659 2079 2845 5048 5300 5601
5825 6244 9107
6th Prize Rs.50/-
0164 1514 2902 4434 5883 7398 8450
0322 1839 2981 4889 6024 7519 8610
0357 2050 3035 4895 6088 7582 8691
0514 2100 3171 4974 6161 7589 8749
0604 2123 3351 4983 6307 7631 9081
0761 2191 3359 5021 6331 7787 9260
0771 2348 3447 5094 6347 7853 9261
0779 2352 3465 5125 6425 7896 9413
0782 2401 3490 5183 6636 7986 9869
1073 2409 3587 5213 6720 8049 9950
1118 2526 3649 5442 6747 8065
1175 2621 3830 5489 6874 8148
1206 2642 3852 5559 7185 8173
1371 2677 4197 5598 7307 8196
1403 2837 4239 5678 7384 8291

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:15/07/23

DAY - NALLANERAM SERIES Dr No:195
1st Prize Rs.50000/- 354827
2nd Prize Rs.7000/- 20907
3rd Prize Rs.3500/-
27059 29319 35833 36672 42835
45426 54394 60921 63742 87131
4th Prize Rs.200/-
0893 1191 2846 3803 4985 5403 6262
7762 8301 8607
5th Prize Rs.100/-
0520 0866 0962 2185 2963 5734 5896
6035 6642 8056
6th Prize Rs.50/-
0143 1781 3168 4003 5388 7242 8924
0184 1824 3232 4051 5447 7401 8969
0234 1861 3293 4109 5638 7577 9080
0328 1890 3338 4237 5785 7805 9182
0348 1950 3350 4298 5864 7819 9297
0443 1964 3398 4318 5962 7837 9371
0727 2318 3639 4607 6031 7877 9474
0979 2368 3687 4671 6122 8444 9533
0998 2543 3839 4760 6152 8469 9742
1195 2594 3869 4764 6447 8539 9815
1302 2727 3907 4992 6480 8551
1531 2853 3936 5187 6602 8617
1535 3057 3952 5287 6830 8645
1643 3105 3994 5288 6883 8870
1726 3106 3999 5291 6963 8918

DAY - MANI SERIES Dr No:54
1st Prize Rs.50000/- 783949
2nd Prize Rs.7000/- 68681
3rd Prize Rs.3500/-
05375 09539 14061 28402 33311
61732 63168 73133 76086 90718
4th Prize Rs.200/-
0028 1110 1446 3238 4152 5352 6249
7017 7435 7745
5th Prize Rs.100/-
0296 1326 2422 3089 3499 3595 4922
7632 7931 9339
6th Prize Rs.50/-
0233 1610 2750 4341 6295 7656 8550
0291 1651 2794 4442 6330 7692 8561
0439 1767 2842 4584 6380 7742 8697
0510 1784 2882 4813 6448 7829 8699
0568 1986 2894 5385 6630 7933 8753
0675 2070 2936 5399 6673 7941 8841
0690 2076 3066 5451 6714 8033 8940
1010 2119 3228 5522 6819 8054 9224
1230 2122 3253 5868 7000 8094 9313
1304 2231 3676 5909 7094 8107 9940
1345 2280 3716 5965 7106 8138
1382 2281 3959 6102 7193 8162
1465 2446 4222 6113 7354 8243
1557 2620 4240 6197 7455 8367
1584 2628 4284 6287 7563 8438

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:15/07/23


DAY - KUMARAN SERIES Dr No:195
1st Prize Rs.50000/- 125812
2nd Prize Rs.7000/- 69739
3rd Prize Rs.3500/-
34902 49886 51126 53607 66813
73020 77559 79368 80900 91991
4th Prize Rs.200/-
1372 1592 2152 3143 5385 5637 6281
7280 7617 7878
5th Prize Rs.100/-
0202 1060 2034 2494 2753 2810 5218
6657 6969 9353
6th Prize Rs.50/-
0008 1143 2818 4528 6237 7885 8803
0022 1313 3148 4604 6317 7960 8890
0066 1414 3253 4645 6410 8019 8964
0236 1585 3341 4906 6432 8043 9038
0440 1591 3430 4936 6496 8112 9127
0464 1614 3466 4938 6499 8179 9476
0520 1639 3568 4948 6612 8191 9537
0541 1659 3885 5041 7378 8230 9588
0561 1775 3941 5075 7506 8305 9661
0624 1849 4086 5182 7558 8338 9893
0826 1915 4160 5207 7593 8365
0877 2158 4161 5285 7668 8386
1013 2380 4180 5383 7712 8415
1070 2642 4480 5622 7817 8423
1083 2797 4518 5715 7880 8696

DAY - VISHNU SERIES Dr No:195
1st Prize Rs.50000/- 836632
2nd Prize Rs.7000/- 84551
3rd Prize Rs.3500/-
32456 36797 40023 50323 52481
53795 55578 66271 87162 87210
4th Prize Rs.200/-
2913 3169 3946 5368 5859 6851 7888
7922 9142 9535
5th Prize Rs.100/-
0952 1254 2740 2858 5458 6191 6688
6872 7518 8522
6th Prize Rs.50/-
0183 1430 2985 4511 5712 7063 8891
0277 1507 2989 4764 5813 7094 8911
0339 1593 3078 4821 5874 7527 9201
0388 1668 3231 4893 5886 7579 9231
0422 1750 3244 4921 6108 7646 9249
0557 1920 3504 4964 6167 7663 9348
0694 2014 3734 5126 6262 7714 9564
0786 2233 3770 5169 6324 7917 9592
0881 2286 3824 5177 6479 8036 9665
0945 2379 3861 5297 6522 8231 9806
1077 2518 3927 5402 6535 8606
1091 2623 3938 5434 6638 8622
1107 2824 4049 5479 6679 8630
1186 2828 4219 5618 6865 8676
1370 2895 4259 5619 6985 8784

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:15/07/23

SWARNALAXMI SERIES Dr No:195
1st Prize Rs.50000/- 436939
2nd Prize Rs.7000/- 71614
3rd Prize Rs.3500/-
14716 25225 25937 36347 47228
58308 69609 71323 82434 93503
4th Prize Rs.200/-
2039 2866 3033 4099 5900 8086 8192
8414 8631 9654
5th Prize Rs.100/-
0359 1542 2463 2692 2823 3889 4036
7486 8821 8835
6th Prize Rs.50/-
0057 1522 3584 5199 6183 7382 8684
0117 1528 3950 5239 6206 7429 8845
0273 1623 4194 5253 6277 7465 8883
0337 1663 4247 5263 6380 7504 8931
0491 1988 4292 5444 6402 7506 8939
0607 2044 4305 5455 6415 7590 8958
0775 2103 4452 5480 6494 7965 9281
0912 2357 4546 5508 6535 8152 9374
0960 2555 4577 5524 6700 8188 9409
1050 2804 4612 5526 6846 8189 9419
1085 3015 4660 5545 7053 8245
1132 3061 4839 5694 7054 8362
1273 3182 4901 5760 7107 8530
1340 3348 5066 5780 7130 8570
1357 3388 5104 6006 7157 8601

DAY - LION SERIES Dr No:54
1st Prize Rs.50000/- 681973
2nd Prize Rs.7000/- 35991
3rd Prize Rs.3500/-
13337 24383 35494 46472 46953
57157 68613 79458 81430 92589
4th Prize Rs.200/-
1494 1582 2312 3190 3397 3591 4672
6329 7537 9596
5th Prize Rs.100/-
0927 2019 5064 6100 6558 6811 7943
8216 8364 9500
6th Prize Rs.50/-
0200 1931 2731 4124 5640 7048 8939
0590 1933 2944 4251 5711 7205 9058
0594 1947 3172 4325 5721 7612 9074
0716 2017 3173 4603 5798 7638 9238
0817 2112 3202 4630 5996 7721 9283
0860 2199 3483 4676 6001 7894 9315
0954 2267 3539 4769 6054 7945 9348
1211 2278 3598 4864 6116 8080 9364
1346 2342 3611 4894 6119 8378 9533
1437 2445 3711 4971 6142 8560 9593
1451 2472 3723 4986 6440 8562
1535 2535 3771 5146 6555 8576
1667 2643 3935 5238 6698 8578
1708 2661 3961 5497 6850 8588
1913 2711 4063 5557 6894 8896




# చంద్రయాన్ -3 రైజింగ్ ఆపరేషన్ సక్సెస్

**తడ (శ్రీహరికోట), జులై 15, ప్రభాతవార్త:** శ్రీహరికోట నుండి శుక్రవారం ప్రయోగించిన చంద్రయాన్ 3 ఉపగ్రహం క్షేమంగా ఉన్నట్ల ఇస్రో శనివారం రాత్రి ప్రకటించింది. మొదటి ఆర్బిట్ రైజింగ్ ఆపరేషన్ విజయవంతంగా పూర్తిచేశామని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. బెంగళూరులోని ఇస్రో విభాగం ఇస్ట్రాక్ కేంద్రం నుంచి ఈ కక్ష్య పెంపు కార్యక్రమం చేపట్టారు. ప్రస్తుతం చంద్రయాన్-3 భూమికి దగ్గర దూరం 173 కిలోమీటర్లు, భూమికి ఎక్కువ దూరం 41,762 కిలోమీటర్లు అంతరిక్ష కక్ష్యలో పరిభ్రమిస్తున్నట్లు ఇస్రో ప్రకటించింది.

# 'సుప్రీం'కు రాహుల్

≫దంతో ఇపుడు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గుజరాత్ హైకోర్టు తీర్పుకారణంగా వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేసే అర్హతను కోల్పోయే ప్రమాదం ఉంది. అంతేకాకుండా ఆరేళ్లపాటు ఆయన ఎన్నికలకుదూరంగా ఉండాల్సి ఉంటుంది. ఆయన అప్పీలును విచారించిన హైకోర్టు రాహుల్‌పై ఇచ్చిన తీర్పురాహుల్‌కు విధించిన శిక్ష సహేతుకమేనని సరైనదేనని సమర్థించింది. పార్టీ నాయకుడు సీనియర్ న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వి మాట్లాడుతూ భావప్రకటనా స్వేచ్ఛను హరించడమేనని పేర్కొన్నారు. అధికారంలోని బిజెపి కార్యకర్తలు ఈ పిటిషన్‌ను కుట్రపూరితంగా దాఖలుచేసారని, పైగా పరువునష్టం చట్టాలు దుర్వినియోగం అయ్యాయని అన్నారు. పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే మాట్లాడుతూ రాహుల్ వాస్తవాలకోసమే పోరాటంచేస్తున్నారని, ఆయన పోరాటం కొనసాగుతుందన్నారు. కోర్టు తీర్పు వెలువడిన వెంటనే ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న వాయనాడు ఎంపి పదవిపై అనర్హత వేటువేసారు.

# కీలక ఒప్పందాలు

≫ తులమధ్య కీలక చర్చలుజరిగాయి. ఇంధనం, ఆహారభద్రత, రక్షణరంగాల్లో ఇరుదేశాల మధ్య పరస్పర సహకారం కొనసాగించేందుకు చర్చలుజరిపారు. అలాగే సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం కింద రెండుదేశాలమధ్య కొవిడ్ కాలంలో జరిగిన ఒప్పందాలు మరింతగా ముందుకు కొనసాగించేందుకు ఆమోదం లభించింది. వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధనం, ఆహారభద్రత, సైన్స్ టెక్నాలజీ, విద్య, ఫిన్‌టెక్, రక్షణరంగం, భద్రత, ఇరుదేశాలప్రజలమధ్య పరస్పర మైత్రీ బంధం వంటి వాటిపైనే చర్చలుజరిగాయి. అలాగే యుఎఇ సెంట్రల్ బ్యాంకు, భారతీయ రిజర్వుబ్యాంకులు రెండూ కూడా సమిష్టిగా ఇరుదేశాల కరెన్సీలను స్థానిక కరెన్సీలుగా అమలుచేసేందుకు అవగాహనకు వచ్చాయి. వచ్చే సెప్టెంబరులో ఢిల్లీలో జరిగే జి20 సదస్సుకు యుఎఇ అధ్యక్షుడికి ఆహ్వానం పలికారు. రెండుదేశాలమధ్య ద్వైపాక్షిక వాణిజ్యం గతఏడాది 85 బిలియన్ డాలర్లుగాఉందని, భారత్‌కు యుఎఇ మూడోఅతిపెద్ద వాణిజ్యభాగస్వామి కాగా, ఎమిరేట్స్‌కు భారత్ రెండో అతిపెద్ద వాణిజ్యభాగస్వామి అని రెండుదేశాలుప్రకటించాయి. కాప్28 సదస్సుకు యుఎఇ అధ్యక్షత వహించగా ఇపుడు జి20 సదస్సుకు భారత్ అధ్యక్షత వహిస్తున్నదని, వాయిస్ ఆఫ్ గ్లోబల్ సౌత్ సదస్సు వాణిని వినిపించేందుకు భారత్‌చేస్తున్న కృషిని యుఎఇ అధ్యక్షుడు అభినందించారు. విదేశీ లావాదేవీలపరిదిలో యుఎఇ దిర్హమ్, భారతీయ కరెన్సీ రూపీని స్థానిక కరెన్సీగా చెలామణి చేసేందుకు రెండు సెంట్రల్ బ్యాంకులు ఒప్పందానికి వచ్చాయి. సెంట్రల్ బ్యాంకుల గవర్నర్లు యుపిఐ చెల్లింపుల వ్యవస్థను ఇంటర్‌లింకింగ్‌చేసేందుకు సైతం అవగాహనకు వచ్చారు. అబూదాబిలో ఐఐటి ఢిల్లీ క్యాంపస్ ఏర్పాటుకు ఒప్పందం జరిగింది. గుజరాత్ గిఫ్ట్‌సిటీలో అబూదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ కేంద్రం ఏర్పాటుకు ముందుకువచ్చింది. రెండుదేశాలు సమిష్టిగా సముద్రజలాల భద్రతను కొనసాగిస్తాయని, అలాగే ఉగ్రవాదంపై ఉమ్మడిపోరుకు సిద్ధమేనని దేశీయంగాను, అంతర్జాతీయంగా కూడా ఉగ్రవాదంపై రాజీలేని పోరాటానికి ఎమిరేట్స్,భారత్‌లు సిద్ధమేనని మోడీ, ఎమిరేట్స్ అధ్యక్షుడు జాయేద్ అల్ నహ్యాన్‌లు ప్రకటించారు. అధ్యక్షభవనం ఖ్వాసిర్ ఆల్ వతన్‌లో యుఎఇ అధ్యక్షుడు స్వాగతం పలికి ప్రధాని గౌరవార్థం విందు ఇచ్చారు. స్థానికంగా సేంద్రీయ పద్ధతిలో పండించిన కూరగాయాలతో తయారుచేసిన విందును ప్రధానికి వడ్డించారు. గోధుమలు, ఖర్జూర సలాడ్‌లతోపాటు మసాలా సాస్, కాల్చిన కూరగాయలను స్టార్టర్‌లుగా అందించారు. విందుకువిచ్చేసిన ప్రముఖులకు కాలీఫ్లవర్, క్యారెట్ తందూరి, నల్లపప్పు, హారీస్‌లను ప్రధానంగా వడ్డించారు. వీటితోపాటు స్థానికంగా పండించిన పండ్లు కూడా విందులోభాగం అయ్యాయి. ఈ వంటకాల్లో వాడిన నూనె కూడా కూరగాయలతో తయారుచేసిందే. ఈ విందులో పాలు,గుడ్డుతో చేసిన పదార్థాలు లేవని అబూదాబి అధ్యక్ష కార్యాలయం ప్రకటించింది.

# కాపాడుకుందాం..

≫ లక్ష్యాల ప్రాధాన్యతతో భారత ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను చూసేందుకు మీరంతా భారత్‌కు రావాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో ఐక్య రాజ్య సమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షులు సాబా కోరోశీతోపాటు వివిధదేశాల పర్యటక మంత్రులు, ప్రపంచ పర్యాటకరంగప్రముఖులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

16-7-2023 ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తె పునర్వసు
చతుర్దశి రా.08-59; ఆరుద్ర రా.02-21
వర్జ్యం ఉ.09-42 ల 11-24
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు స్థాన చలనం. ఆరోగ్య సమస్యలుంటాయి.

**వృషభం:** చోర భయం పొంచి వుంది కనుక అప్రమత్తంగా ఉండటం మంచిది.

**మిథునం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆర్థికాభివృద్ధి బాగుంటుంది.

**కర్కాటకం:** ఉద్యోగులకు పనివత్తిడి అధికం.రుణాలు తీర్చడంలో ఇబ్బందులు.

**సింహం:** ఆదాయానికి తగిన ఖర్చులు. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**కన్య:** ఉద్యోగులకు పై అధికారుల వత్తిడి ఉంటుంది. అదనపు ఆదాయం లభిస్తుంది.

**తుల:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఉద్యోగులకు స్థాన చలన సూచనలున్నాయి.

**వృశ్చికం:** గృహ లాభం. ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది.

**ధనుస్సు:** కుటుంబంలో మనస్పర్థలు. వృథా ఖర్చులుంటాయి. శుభ వార్తలు వింటారు.

**మకరం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. కుటుంబంలో ఐకమత్యం లభిస్తుంది.

**కుంభం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. వాహన యోగం. పనులు పూర్తవుతాయి.

**మీనం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది వ్యాపారులకు సమస్యలు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# నిర్ణీత వ్యవధిలో తిరుపతి రైల్వే స్టేషన్ ఆధునీకరణ

## చురుకుగా జరుగుతున్న అభివృద్ధి పనులు: జనరల్ మేనేజర్ ఎకె జైన్



తిరుపతి రైల్వే స్టేషన్‌లో చురుకుగా జరుగుతున్న అభివృద్ధి పనులు

**గుంతకల్లు రైల్వే, జులై 15 ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుపతి రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తి చేసేందుకు సమన్వయంతో అహర్నిశలు కృషి చేస్తున్నామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ వెల్లడించారు. రైల్వే మంత్రిత్వ శాఖ రూపొందించిన రైల్వే స్టేషన్‌లో ప్రధాన నవీకరణ, ఆధునీకరణ ప్రాజెక్టులలో గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని తిరుపతి రైల్వే స్టేషన్‌కు కూడా స్థానం దక్కడం శుభపరిణామం. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుపతి తిరుమలలోని శ్రీవేంకటేశ్వర స్వాముల వారిని దర్శించుకునేందుకు సందర్శించే యాత్రికులకై రైల్వే స్టేషన్‌లో పనుల నిర్వహణలో మరింత అప్రమత్తంగా, జాగ్రత్తలు తీసుకుంటూ పనులు పూర్తి చయాలని, బాలాజీ మహారాజు వారిని సందర్శించేందుకు విచ్చేసే యాత్రికులు, ప్రయాణికులను ఆకర్షించేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో సౌందర్యపరంగా ఇంటీరియర్‌లతో రూపొందించిన ముఖద్వారం చూపరులను విశేషంగా ఆకట్టుకునేలా విశేషంగా మౌలిక సదుపాయాలను కల్పించాలని ఆయన ఆదే శించారు.

**ప్రాజెక్టు తాజా పరిస్థితి :**

2022, మే మాసంలో ప్రారంభించిన ఈ పనులు 2025, ఫిబ్రవరి నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో పనులు చేస్తున్నామన్నారు. అప్పటికే స్టేషన్ భవనానికి దక్షిణం వైపు కొత్త స్టేషన్ భవనం రానుండగా, దీని కోసం బేస్ మెంట్ ఫ్లోర్‌ను వందశాతం బేస్‌మెంట్ ఫ్లోర్ రూఫ్ స్లాబ్ కాస్టింగ్ 4, 5, 6 ప్లాట్ ఫారంలపై ఉన్న ఎయిర్ కన్కోర్స్ ఫౌండేషన్‌ల కాస్టింగ్ పని పూర్తి కాగా, మొదటి అంతస్తు స్థాయి రెండు వందల నిలువు వరుసల వరకు, రెండో అంతస్తు స్థాయి మరో వంద నిలువు వరుసల వరకు పెంచారు. వాహనాల నిలుపుదలకై గ్రౌండ్ ఫ్లోర్‌లో రాకపోకలకై ప్రత్యేక ప్రాంగణం, బుకింగ్ కౌంటర్, వెయిటింగ్ లాంజ్‌లు నిర్మిస్తుండగా, మొదటి, రెండో అంతస్తుల్లో కామన్ వెయిటింగ్ హాళ్లు, మహిళా ప్రయాణికులకై వేచియుండు ప్రాంతాలు, టాయిలెట్లు, క్లాక్ రూములు, ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేస్తున్నారు. 29లక్షల లీటర్ల సామర్థ్యంతో భూ గర్భ ట్యాంకు పునాదులు పనులుకూడా పూర్తికాగా, నీటిని అవసరాలకై వినియోగించుకునేందుకు వాటర్ రీ సైక్లింగ్, మురుగు నీటి శుద్ధి చేసే ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. వీటితో బోగీల బాహ్య క్లీనింగ్, గార్డెనింగ్ మొదలైన వాటికి ఉపయోగిస్తారు. ప్రస్తుతం 24 లక్షలతో మురుగు నీటి శుద్ధి ప్లాంట్ నిర్మాణానికి పునాదుల తవ్వకంపని కాంక్రీటు నిర్మాణాలు 70 శాతం మేర పూర్తికాగా, నీటిని అవసరాలకై వినియోగించుకునేందుకు వాటర్ రీ సైక్లింగ్, మురుగునీటి శుద్ధి ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. వీటితో బోగీల బాహ్య క్లీనింగ్, గార్డెనింగ్ మొదలైన వాటికి ఉపయోగిస్తారు. ప్రస్తుతం 24 లక్షలతో మురుగు నీటి శుద్ధి ప్లాంట్ నిర్మాణానికి పునాదుల తవ్వకంపని కాంక్రీటు నిర్మాణాలు 70 శాతం మేర పూర్తికాగా, ప్లాట్‌ఫారమ్ 4, 5, 6లలో 90 శాతం ఎయిర్ కన్కోర్స్ ఫౌండేషన్ కాస్టింగ్ పనులు పూర్తయ్యాయి. వీటికి సంబంధించి ప్లాట్ ఫారం 01లో చేపట్టిన పనులు వేగంగా జరుగుతున్నాయి. బేస్మెంట్‌ఫ్లోర్ యొక్క నిలువు వరుసలు, ట్యాంక్ ఎయిర్ కోర్సులలో సుమారు 14,100 క్యూబిక్ మీటర్ల కాంక్రీటును వినియోగించగా, ఇప్పటి వరకు 2,800ల మెట్రిక్ టన్నుల రిన్ ఫోర్సేంటు స్టీల్‌ను పునాదులు, రిటైనింగ్ గోడలు, బేస్ మెంట్ రూఫ్‌స్లాబ్, భూగర్భ ట్యాంక్ మురుగు నీటి ప్లాంట్, ఎయిర్ కన్కోర్స్ ఫౌండేషన్‌లలో వినియోగించారు.



## పూర్ణాహుతితో కోదండరాముని పవిత్రోత్సవాలు ముగింపు

**తిరుమల, జులై 15 ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతిలో ఉన్న కోదండరామ స్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు శనివారం పూర్ణాహుతితో ముగిశాయి. అంతకుముందు యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సీతాలక్ష్మణసమేత కోదండరామస్వామి ఉత్సవమూర్తులకు పాలు,పెరుగు,తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో విశేషంగా స్నపనతిరుమంజనం అభిషేకించారు. సాయంత్రం సీతారామ లక్ష్మణులు బంగారు తిరుచ్చిపై ఆలయమాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి యాగశాలలోవైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతి, ఉత్సవమూర్తులను, ప్రధాన కుంభాన్ని విమాన ప్రదక్షిణంగా సన్నిధికి చేర్చడం,కుంభా ఆవాహన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ఎఇఒ పార్థసారధి, వైఖానస ఆగమ సలహాదారుడు మోహనరంగాచార్యులు, కంకణభట్టార్ ఆనంద కుమార దీక్షితులు, సూపరింటెండెంట్ రమేష్, ఆలయ ఇన్‌స్పెక్టర్లు చలపతి, సురేష్ పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత

### టిటిడి విశ్రాంత ఉద్యోగుల నూతనకార్యవర్గం ఎన్నిక



**తిరుమల, జులై 15 ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం శనివారం ఎన్నికైంది.సంఘం అధ్యక్షుడు ప్రభాకరరెడ్డితోపాటు ఎన్నుకోబడిన నూతన కార్యవర్గం నాయకులు ప్రమాణాస్వీకారం చేశారు. టిటిడి జనరల్ ఉద్యోగ సంక్షేమ సంఘం అధ్యక్షులు (నోకేస్ట్ నోకేడర్) మునివెంకటరెడ్డి, సెక్రటరీ ఆఫ్ జనరల్ రామకృష్ణ, టిటిడి ఉద్యోగుల బ్యాంకు యూనియన్ అధ్యక్షుడు చీర్లకిరణ్, ఉపాధ్యక్షురాలు హేమలత, కోశాధికారి ఎల్ఎన్‌వి రవికుమార్, సంఘనాయకులు, సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి జనరల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్‌ప్రెసిడెంట్ హేమకుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎస్ రాయుడు, యువరాజ్, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎపిలో ఇల్లులేని పవన్ మంత్రులను తూలనాడడమా?

### ఘాటుగా ప్రశ్నించిన మంత్రి రోజా



**పగిడ్యాల, జులై 15, ప్రభాతవార్త:** ఎపిలో ఇల్లుకూడా లేని జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ ఎంఎల్ఎలను, మంత్రులను సిఎంను సహితం ఎవడనీ మాట్లాడుతున్నాడనీ ఏమైనా సంస్కారంవుందా అనీ పర్యటక, సాంస్కృతిక, యువజనాభివృద్ధిశాఖ మంత్రి ఆర్‌కె రోజా అన్నారు. నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం ముచ్చుమర్రిలో ఎపి శాప్ చైర్మెన్ బైరెడ్డి స్వగృహంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి రోజా మాట్లాడుతూ ఏపిలో ఇల్లుకూడా లేనివాడు ఏమి మాట్లాడుతున్నాడనీ, 175 నియోజకవర్గాలో జనసేనకు అభ్యర్థులుకూడా లేరనీ, 2024రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీ అభ్యర్థులు 175 నియోజవార్గలో విజయకేతనం ఎగురవేయడం తథ్యమన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడాభివృద్ధికోసం నిధులను కేటాయించడంతో పాటు ఇండోర్ స్టేడియంలను ఏర్పాటు చేశామనీ, అందుకు నిదర్శనం నందికొట్కూరు, పగిడ్యాలలో రెండు ఇండోర్‌స్టేడియంలు రూ. 2.38కోట్లతో నిర్మాణంచేసి ప్రారంభించడం జరిగిందన్నారు. అంతేకాకుండా మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించి వారి సిఎం ప్రైజ్‌మనీ ఇవ్వడం జరిగిం దన్నారు. రాష్ట్రస్థాయిలో క్రీడాపోటీలు నిర్వహించి సిఎం కప్ ప్రైజ్‌మని తిరుపతిలో క్రీడాకారులకు అందజేయడం జరిగిందన్నారు. క్రీడాకారులలో క్రీడా స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా క్రీడా సంబరాలు నిర్వహించామన్నారు.

బైరెడ్డి సిద్ధార్థరెడ్డి యువకుడు ఏదైనా మంచి పనులు చేయాలనీ తపనకల్గిన యువకుడనీ కితాబు ఇచ్చారు. తనకు క్రీడలంటే ఎంతో ఇష్టమనీ, ఉభయుల సమన్వయంతో శక్తివంచనలేకుండా క్రీడాభివృద్ధికోసం కృషిచేస్తున్నామనీ మంత్రి రోజా అన్నారు. శాప్ చైర్మెన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రోత్సహంతో స్థానిక సంస్థలు, జెడ్పీటిసి, సర్పంచ్ ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించడం జరిగిందన్నారు. వందలాదిమందికి ఇళ్లపట్టాలు, ఇండోర్ స్టేడియం నిర్మాణానికి, అదేవిధంగా నియోజకవర్గంలోఅభివృద్ధి కోసం నిదులు మంజూరు చేసినందుకు సిఎంకు మంత్రి రోజాకు ధన్యవాదాలన్నారు.

ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీ నాయకులు డాక్టర్ బైరెడ్డి మల్లికార్జున రెడ్డి, జెడ్పీటీసి పుల్యాల దివ్య, మాజీ జెడ్పీటీసి పుల్యాల నాగిరెడ్డి, బంగా జెడ్పీటిసి జగదీశ్వరరెడ్డి, ఎంపిపి మండ్ల మల్లేశ్వరి, మండల ఉపాధ్యక్షురాలు పల్లె అరుణమ్మ, సర్పంచ్ పెరుమాల శేషన్న, మాజీ మార్కెట్ యార్డు చైర్మెన్ రామకృష్ణారెడ్డి,కాటంరామేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ మద్దిలేటి, నియోజకవర్గంలోని వైఎస్సార్సీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, ముఖ్యంగా పెద్ద ఎత్తున మహిళలు పాల్గొనడం విశేషం.



## సిఐ తీరుపై మానవహక్కుల కమిషన్ సీరియస్

**శ్రీకాళహస్తి, జులై 15 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి అర్బన్ సిఐ అంజూ యాదవ్ వ్యవహారం, వ్యవహరించిన తీరు ప్రభుత్వాన్ని, పాలకులను ఇరకాటంలో పెట్టింది. ముందునుంచి కొన్ని వివాదాస్పద అంశాల్లో సిఐ అంజూ యాదవ్ కీలకంగా మారుతున్నారు. ముఖ్యంగా ఆమె 'చేయి చేసుకోవటం' ఇది మొదటి సారి కాదు. గతంలో ఓ హోటల్ వద్ద మహిళా యజమానిపై చేయి చేసుకోవటం ఆమె కాళ్లా వేళ్లా పడుతున్నా లాక్కుని రావటం సంచలనం సృష్టించగా బుధవారం ప్రశాంతంగా జనసేన నాయకులు ఆందోళనకు దిగగా వారిని అడ్డుకోవటం పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లటం జరిగింది. అయితే పోలీసు స్టేషన్ ఆవరణలోకి పార్టీ నాయకులు ప్రవేశించి మౌనంగా నిల్చుని ఉండగా స్టేషన్‌నుంచి సిఐ పరుగెత్తుకుంటూ వచ్చి కొట్టే సాయి అనే యువకుని చెంపలపై రెండు చేతులతో కొట్టడం చూపరులను కలచి వేసింది. ఓ పోలీస్ అధికారి ఇలా చేయటం సమంజసమా? అని నిర్ఘాంతపోయారు. అయితే ఈ సంఘటనపై పార్టీ నాయకులు పవన్ కల్యాణ్ స్పందించారు. తానే శ్రీకాళహస్తి వచ్చి పోలీసులతో తేల్చుకుంటానని ప్రకటించారు. అంతేకాక సోమవారం ఆయన తిరుపతి వచ్చి ఎస్‌పితో చర్చించుటకు ఖరారుచేసారు.

**స్పందించిన మానవ హక్కుల కమిషన్:**

శ్రీకాళహస్తిలో ప్రశాంతంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన చేస్తున్న జనసేన పార్టీ నాయకులపై సిఐ అంజూయాదవ్ వ్యవహరించిన తీరు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. పోలీసు వ్యవస్థనే విమర్శల పాల్జేసింది.ఈ నేపథ్యంలో గతంలో కూడా వివాదాస్పదమైన సిఐ అంజూ యాదవ్‌కు సంబంధించి మానవ హక్కుల కమిషన్ సూమోటోగా తీసుకుంది. ఈ అంశంపై సిఐ నుంచి డివైయస్‌పి, ఎస్‌పి, రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులకు నోటీసులు జారి చేస్తూ సంజాయిషి ఇవ్వాలని ఆదేశించారు. మరి వివాదాస్పద పోలీసు అధికారి తీరుపై ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

## రేపు 'ఆణివార ఆస్థానం'

### నేడు విఐపి బ్రేక్‌సిఫార్సులేఖలు తీసుకోరు

**తిరుమల, జులై 15, ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల ఆలయంలో సోమవారం 'సాలకట్ల ఆణివార ఆస్థానం' నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగే కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలు రద్దుచేశారు. ఇదే సమయంలో విఐపి బ్రేక్ దర్శనాలను రద్దుచేసిన టిటిడి ఆదివారం ఎటువంటి సిఫార్సులేఖలు స్వీకరించబోమని తెలిపింది. భక్తులు ఈ విషయాన్ని గమనించి టిటిడికి సహకరించాలని కోరారు.

## పర్యవేక్షణ లోపం: భక్తులే హారతిచ్చే పరిస్థితి!

### వివాదస్పదమైన సాయిధరమ్‌తేజ్ హారతి



చెంగల్వరాయస్వామి ఆలయం వద్ద హారతులిస్తున్న సాయిధరమ్‌తేజ

**శ్రీకాళహస్తి, జులై 15 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలనలో అడుగడుగునా నిర్లక్ష్యం, బాధ్యతా రాహిత్యం కళ్లకు కట్టినట్లు కనబడుతుంది. ఆలయంలో పర్యవేక్షణ లోపం సంప్రదాయాలు, ఆచారాలకు విఘాతంగా మారింది. ఓ భక్తుడు ఆలయంలో చెంగల్వరాయస్వామికి హారతి ఇచ్చాడంటే ఇక్కడ పని చేస్తున్న పూజారి ఏమైనట్లు అనేది చర్చనీయాంశంగా మారింది. ఆలయాధికారులు 'రాహుకేతుదోష నివారణ పూజల్లో ఆదాయాలనులెక్కించుకుంటున్నారు'తప్ప ఆలయంలో సంప్రదాయాలు ఆచారాలు సంస్కృతి ఏమౌతుందనే అంశం పట్టించుకోవటం లేదు.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి వారి గర్భాలయంలో స్వామి మూలవిరాట్టుకు అభిషేకాలను తాకి చేయరు. అంతేకాక ఇక్కడ కేవలం భరద్వాజ గోత్రీ కులే అభిషేకాలు నిర్వహిస్తారు. అభిషేకాలు దీక్షా గురుకుల్స్ ఉంటారు.వారే అభిషేకాలు జరుపుతారు. ఇక ఆలయంలోని ప్రతి పరివార దేవత వద్ద ఒక్కొక్క పూజారి ఉంటారు. వారే హారతులిస్తారు. అయితే శుక్రవారం సాయి ధరమ్‌తేజ శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చారు. ఆయన ఆకాశ వినాయకుని ఆలయం వద్దనుంచి చెంగల్వరాయ స్వామి ఆలయం వద్దకు వచ్చారు. అక్కడ స్వామి ఆలయం గడప వద్ద హారతి పళ్లెం ఉంది. దాంతో సినీనటుడు అత్యుత్సాహంతో హారతి పళ్లెంతో స్వామికి హారతి ఇచ్చారు. ఈ సమయంలో ధర్మకర్తల మండలి చైర్మెన్ కూడా ఉన్నారు.

## రామాయణ పారాయణంతో ధర్మం పెంపొందుతుంది

### పూర్ణాహుతితో ముగిసిన షోడశదినసుందరకాండ



**తిరుమల, జులై 15 ప్రభాతవార్తప్రతినిధి:** వాల్మీకి మహర్షి రచించిన రామాయణ మహాకాండను పారాయణం చేయడం వల్ల ధర్మం పెంపొందుతుందని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం వసంత మండపంలో జరిగిన షోడశదినసుందరకాండ పారాయణం ముగింపు సందర్భంగా పూర్ణాహుతితో రామాయణ పారాయణ యజ్ఞం ముగిసింది. అనంతరం ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రిందట ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి నుంచి ప్రపంచంలోని సర్వమానవాళిని, జీవరాశులను కాపాడాలని, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వేడుకుంటూ తిరుమలక్షేత్రంలో సుందరాకాండ, బాలాకాండ, అయోధ్యకాండ, యుద్ధకాండ, అరణ్యకాండ, కిష్కిందకాండ వంటి పారాయణ యజ్ఞాలను కోవిడ్ సమయంలో ప్రారంభించామని తెలిపారు. వాల్మీకి మహర్షి రచించిన ప్రతి శ్లోకాన్ని క్షుణ్ణంగా పద్యతాత్పర్యాలతో నాదానీరజనం వేదికగా పండితులతో కలసి వివరిస్తున్నామని, భక్తులందరూపారాయణ రికార్డింగ్స్‌ని, శ్లోకాలను వాటి తాత్పర్యాలను, పూజా విధానాన్ని ఎస్వీబీసీ వెబ్‌సైట్స్‌నుంచి డౌన్‌లోడ్ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు వివరించారు. అనంతరం ఇఒ ధర్మారెడ్డి దంపతులుతో వేదపండితులు పూర్ణాహుతి వేదోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖ కుమార్, వేదవిద్యాపీఠం ప్రిన్సిపాల్ కెఎస్ఎస్ అవధాని, విజిఒ బాలిరెడ్డి, వేద పరిశోధక విద్యార్థులు,భక్తులు పాల్గొన్నారు.

## సినీ ఫక్కిలో ఉపాధ్యాయుడి హత్య

### నిందితుడి కోసం గాలిస్తున్న పోలీసులు

**విజయనగరం, జులై 15 ప్రభాతవార్త :** రాజాం మండల పరిధిలోని ఒమ్మి,కొత్తపేట జంక్షన్ వద్ద శనివారం ఉదయం ద్విచక్ర వాహనంపై రాజాం వస్తున్న తెర్లాం మండలం ఉద్దవోలు గ్రామానికి చెందిన వేగిరెడ్డి కృష్ణమూర్తి అనే వ్యక్తిని బొలెరో వాహనంతో ఢీ కొట్టాడు. అదే వాహనంతో ఈడ్చుకుని వెళ్లి కొన ఊపరితో కొట్టుమిట్టాడుతున్న కృష్ణమూర్తిని బొలెరో వాహన చోదకుడు కొట్టి హత్య చేసి పారిపోయాడంటూ ఆటో డ్రైవర్ రాము చూసి చెబుతున్నాడు. ఈయన గతంలో సర్పంచ్ పదవి చేపట్టి, ప్రస్తుతం ఉపాధ్యాయుడిగా కొనసాగుతున్నాడు. గ్రామంలో మంచికి మారుపేరుగా నిలిచాడని గ్రామస్తులు తెలిపారు. ఈయన ప్రస్తుతం రాజాం పట్టణ కేంద్రం గాంధీ నగర్‌లో నివాసం ఉంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకుని హత్య చేసిన బొలెరో వాహన డ్రైవర్‌ను పట్టుకుని అరెస్టు చేయాలంటూ రహదారులపై బైఠాయించారు. దీంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ఈ విషయం తెలుసు కున్న పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో ఈ విషయం సద్దుమణిగింది.

## వరదలపై ముందస్తు చర్యలు తీసుకుంటాం

### గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుంటాం

### ప్రజా ప్రతినిధుల ద్వారా తెరపైకి అనేక సమస్యలు

### ఎయస్ఆర్ జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్



వరద సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జెసి జె శ్రీనివాస్

**చింతూరు జులై15 ప్రభాతవార్త:** గోదావరి-శబరి నదులకు వరదలు సంభవిస్తె ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటామని జిల్లా జాయింట్ కలెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు.చింతూరు ఐటిడిఎలో శనివారం నిర్వహించిన వరద సమీక్షా సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరైనారు.నాలుగు మండలాల నుంచి వరద సమీక్షా సమావేశానికి హాజరైన ప్రజా ప్రతినిధులు గత ఏడాది తమ తమ ప్రాంతాల్లో వరదల సమయంలో జరిగిన నష్టం,ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు,సర్వం వరద మయం కావటంతో కనీసం త్రాగటానికి కూడా మంచినీళ్లు తొరకని పరిస్థితి గురించి, అటువంటి పరిస్థితులు మళ్లి వరదల్లో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అనేక చోట్ల పడవలు అందుబాటులో లేకపోవటం,ఒక వేళ అందుబాటులో ఉన్న డిజీల్ లేకపోవటం వంటి అనేక సమస్యలు ప్రజలను పట్టి పీడించాయని, చదవలవాడ పంచాయితీలో సకాలంలో వైద్యం అందక ఒక గర్భిణి ప్రాణాలు కోల్పోయిన ఘటనను చింతూరు జెడ్‌పిటిసి గుర్తు చేశారు.1986 తరువాత ఈ స్థాయిలో వరదలు రావటం గతఏడాది జరగటంతో అనేక గ్రామాలు నీటమునిగిపోయి, ఫ్లడ్ స్టాక్ పాయింట్లు నీటమునగటం, బఫర్ స్టాక్స్ మునిగిపోవటం వంటి ఘటనలు జరిగి ప్రజలు గుక్కెడు నీళ్లకోసం,పిరికెడు మెతుకుల కోసం అనేక మంది అవస్థలు పడ్డారని,వరద నీళ్లను తప్పని పరిస్థితుల్లో త్రాగి వ్యాధులబారిన పడ్డారని,మలేరియా వంటి వ్యాధులు సంభవిస్తె ఒక దశలో పారాసెటెమాల్ మాత్ర కూడా కొన్నిచోట్ల దొరకలేదని,అటువంటి పరిస్థితులు నేర్పిన అనుభవాలను దృష్టిలో పెట్టుకోని వరద ముప్పులేని ప్రాంతాల్లో బఫర్ స్టాక్స్ పెట్టుకోవటం,రహదారి సౌకర్యం కోల్పోయే ప్రాంతాల్లో ఉన్న పిహెచ్‌సిల్లో మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవటం, వరదల సమయంలలో పాముకాటుకు గురయ్యే అవకాశాలు ఉండడటంతో ఆ మందులు కూడా ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచుకోవాలని, ఆయా ప్రాంతాల్లో పరిస్దితులను బట్టి కంట్రిబోట్స్,లాంచీలు అందుబాటులో ఉండేలా చూడాలని ప్రజా ప్రతినిధులు తమకు ఎదురైన అనుభవాలను వరద సమీక్షా సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకోని వెళ్ళారు.

దాంతో స్పందించిన అధికారులు తమకు అందిన సమాచారాన్ని భేరిజు వేసుకోని సమస్యలను ఉన్నతాధికారులకు ,ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి ముందస్తు చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. ముంపు ప్రాంతాల్లో నివశించేవారికి రెండు నెలల అడ్వాన్స్ రేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు తెలిపారు.నాలుగు మండలాల పరిధిలోని మండల స్ధాయి అధికారులు మండల స్ధాయిలో వరద సమీక్షా సమావేశాన్ని ఏర్పాటుచేసుకోని వరదలు సంభవిస్తె ఎగువ ప్రాంతాలకు ప్రజలను తరలించి వారికి సౌకర్యాలు ఏర్పాటు చేయటం, వరదల సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుకోని ప్రజలను అప్రమత్తం చేయటం,కమిటిలు ఏర్పాటు వంటివి ఏర్పాటు చేసుకోని ప్రజలకు ఇబ్బంది కలగకుండా, ప్రాణా,ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకునేలా అధికారులకు సూచనలు జారిచేశామని, మండల స్ధాయిలోని రేషన్ డీలర్లు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడి, బోటు యజమాన్లు, ట్రాక్టర్ యజమానులతో సమావేశం ఏర్పాటుచేసుకోని ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించినట్టు ఆయన తెలిపారు.

ఈ సమావేశంలో ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరె,ఎయస్‌పి రోహిత్, డియఫ్‌వో పుష్ప సౌజన్యలతో పాటు నాలుగు మండలాల తాశీల్దార్లుల, యంపిడివోలు,జిసిసి అధికారులు, ఐసిడియస్, పంచాయితీ కార్యదర్శులు, వైద్యఆరోగ్యశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరైనారు.

### ప్రభుత్వ వైద్యశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల

## భర్తీకి నోటిఫికేషన్ జారీ

**విజయవాడ,జులై15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని కీలక ప్రభుత్వ వైద్యశాలల్లో 41 స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ 590 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి ఎపి మెడికల్ సర్వీసెస్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్ర వైద్యశాఖలోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన (డిఎంఇ) పరిధిలోకి ఈ పోస్టులు వస్తాయి. ఈ నెల 17 నుంచి వెబ్‌సైట్ ఆన్‌లైన్ అప్లికేషన్‌లు అందుబాటులో ఉంచుతారు.ఈ నెల 26 దరఖాస్తుకు చివరి గడువు,.ఇక ఓసీ అభ్యర్థులు రూ.1000, ఎస్సీ,ఎస్టీ,బిసి, ఇడబ్ల్యుఎస్, దివ్యాంగుల అభ్యర్థులు రూ.500లు చొప్పున దరఖాస్తు రుసుం చెల్లించాల్సి ఉంటుంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఐదు కొత్త వైద్య కళాశాలలను ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో పాటు కొత్తగా ఏర్పాటు చేసిన కడప మానసిక ఆరోగ్యవైద్యశాల, పలాస కిడ్నీ రీసెర్చ్ సెంటర్, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో వైద్య పోస్టుల భర్తీకి అనుమతులు వచ్చాయి.ఈ పోస్టులు భర్తీలో భాగంగా తాజా నోటిఫికేషన్ విడుదల చేసారు. ప్రభుత్వాస్పత్రుల్లో ఒక్క పోస్టు కూడా ఖాళీగా ఉండకుండా చర్యలు తీసుకోవాలన్న సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా ఇప్పటికే వైద్య ఆరోగ్య శాఖ 50వేలకుపైగా పోస్టులను భర్తీ చేసింది. అంతేకాకుండా ఇప్పటికి ఆయా ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఖాళీలుగా ఉన్న పోస్టులను గుర్తించి వెంటవెంటనే భర్తీచేసే దిశలో వైద్యఆరోగ్యశాఖ చర్యలు తీసుకుంటుంది. ల్యాబ్‌లు, రేడియాలజీ విభాగాల్లో సాంకేతిక సిబ్బంది విషయంలో ఖాళీలను వెనువెంటనే భర్తీ చేయాలని నిర్ణయించింది.

భూమి నుంచి అంత రిక్షంలోకి కేవలం 16 నిమిషాల వ్యవధిలోనే వెళ్లిన ఉపగ్రహం భూభ్రమణం 24 రోజులు చేయాల్సి ఉంది. ఆ తర్వాత చంద్రకక్ష్యలో 17రోజులు పరిభ్రమించాల్సి ఉంది. అనంతరం అసలు సిసలైన జాబిలి దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ జరగాల్సి ఉంది. ఇదంతా 41 రోజుల పరిశోధనలతో ముగి స్తారు. ఇస్రో శాస్త్రవేత్తలు ఇప్పటి నుంచే ఉపగ్రహాన్ని తమ ఆధీనంలోకి తెచ్చుకొని భూకేంద్రాల నుంచి దాని గమనాన్ని నిర్దేశిస్తున్నారు. ఇంత దూరం ఎంతో భారమైనప్పటికీ దీన్ని 'భలేమంచి చౌకబేరంగా' కొందరు శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఇతర దేశాలు ఇంకా తక్కువ కాలంలోనే తమ ఉపగ్రహాలను చంద్రునిపైకి పంపుతున్నాయని కొందరు లెక్కలు తేలుస్తున్నప్పటికీభారత్‌కు ఉన్న వనరులను బట్టి గ్రహాలపై పరిశోధనల్లో ఇప్పుడిప్పుడే వడివడిగా అడుగులు వేస్తున్న మన ఇస్రోఈ మార్గాన్నే దగ్గరదారిగాభావించకతప్పదు. చంద్రయాన్-3 ఉపగ్రహంలోని ల్యాండర్, రోవర్‌అనే శక్తివంతమైన పరికరాలు ఆగస్టు 23లేదా 24తేదీలలో చంద్రుని దక్షిణధ్రువంపై క్షేమంగా దిగి 14రోజుల పాటు పరిశోధనలు జరపాల్సి ఉంది. వాస్తవానికి అది జరిగినప్పుడే మన ప్రయోగంలో పూర్తివిజయం సాధించినట్లు లెక్క వేయాల్సి ఉంది. అయితే ఎల్‌విఎం3-ఎం4 రాకెట్ చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోని నిర్ణీత కక్ష్యకు చేర్చిన క్షణాల్లోనే దేశ ప్రజలు సంబరాలు చేసుకున్నారు. ఇస్రో శాస్త్రవేత్తల్లో ఉత్సాహం ఇనుమడించింది. ఈసారి గతంలోలాగా కాకుండా జాబిలిపై సాఫ్ట్ ల్యాండింగ్ జరిగి తీరుతుందని దేశ ప్రజల్లో గట్టి నమ్మకం ఏర్పడింది.



# ప్రయోగం ముగిసింది.. ప్రయాణం మిగిలింది

**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి**

చంద్రయాన్-3 ఉపగ్రహ ప్రయోగం దిగ్విజయంగా ముగిసింది. ఇక దాని ప్రయాణం మిగిలి ఉంది. సుమారు మూడు లక్షల 84 వేల కిలోమీటర్ల దూరం చంద్రయానం జరగాల్సి ఉంది. 41 రోజుల తర్వాత జాబిలిపై పరిశోధనలకు సాఫ్ట్ ల్యాండింగ్ జరిగితే అంతర్జాతీయంగా మన ఇస్రోకు పెద్దపేరు వస్తుంది. గత వారంరోజులుగా భారత దేశంలోని అన్ని భాషల పత్రికలు, మీడియా, సోషల్ మీడియా అనే తేడాలేకుండా చంద్రయాన్-3 మీద ఎన్నో ఆసక్తికర కథనాలు ప్రచురించడం, చూపించడం, వినిపించడం జరిగింది. మన బాహుబలి రాకెట్ శుక్రవారం చంద్రయాన్-3ని కేవలం 16 నిమిషాల 6 సెకన్ల వ్యవధిలో వడివడిగా అంతరిక్షానికి మోసుకెళ్లింది. భూమికి 170 కిలోమీటర్ల తక్కువ దూరం, 36,500 కిలోమీటర్ల ఎక్కువ దూరంలో నిర్దేశిత దీర్ఘ వృత్తాకార కక్ష్యలో ప్రవేశపెట్టింది. శ్రీహరికోట నుంచి ఉపగ్రహాలను మోసుకెళ్లిన రాకెట్లలో ఇది 89వది. ఎల్‌విఎం3-ఎం4 పేరుతో ఈ బలశాలి అయిన రాకెట్‌ను ఇస్రోశాస్త్రవేత్తలు రూపొందించారు. అంతకుముందు జిఎస్‌ఎల్‌వి మార్క్3 పేరుతో ఇదే తరహా రాకెట్లను మూడింటిని నిర్మించి ఉన్నారు. అయితే జిఎస్‌ఎల్‌వి మార్క్2 పేరుతో కూడా నాలుగు దశలతో నిర్మించే ఇంకో తరహా రాకెట్ ఉన్న కారణంగా ఇస్రో జిఎస్‌ఎల్‌వి మార్క్3 పేరును ఎల్‌విఎం3-ఎం4గా మార్చింది. కొత్త సిరీస్‌లో నాలుగు బాహుబలి రాకెట్లు రూపొందించారు. ఇవన్నీ విజయవంతం అయ్యాయి. నాలుగు వేల టన్నుల బరువైన ఉపగ్రహాలను అంతరిక్షంలోకి అలవోకగా తీసుకెళ్లే సామర్థ్యం ఈ బాహుబలి రాకెట్లకుఉంది. చంద్రయాన్-3 ఉపగ్రహం కూడా దాదాపు అంతే బరువు కలిగి ఉంది. ఒక్క ఏడాది కాలంలోనే ఈ తరహా అతి బరువైన రాకెట్లను మూడింటిని విజయవంతంగా ప్రయోగించి ఇస్రో హ్యాట్రిక్ కొట్టింది. 642 టన్నుల బరువు కలిగిన ఈ రాకెట్లు పదేపదే నిర్మించడం అంత ఆషామాషీ కాదు. ఇందుకు 400 టన్నుల ఘన ఇంధనం, 110 టన్నుల ద్రవ ఇంధనం, 25 టన్నుల క్రయోజనిక్ ఇంధనం సమకూర్చుకోవాల్సి ఉంది. ఇందులో అతిశీతల క్రయోజనిక ఇంధనాన్ని అతిభద్రంగా శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రానికి తీసుకొచ్చి భద్రపరచాల్సి ఉంది. పైగా శాటిలైట్లలో అదనపు ఇంధనం తప్పనిసరి. చంద్రయాన్-3 ఉపగ్రహంలో అయితే దాని ప్రయాణం సుదీర్ఘకాలం జరగాల్సిన కారణంగా ఎక్కువ ఇంధనం ఏర్పాటు చేయక తప్పలేదు. భూమి నుంచి అంత రిక్షంలోకి కేవలం 16 నిమిషాల వ్యవధిలోనే వెళ్లిన ఉపగ్రహం భూభ్రమణం 24 రోజులు చేయాల్సి ఉంది. ఆ తర్వాత



చంద్ర కక్ష్యలో 17రోజులు పరిభ్రమించాల్సి ఉంది. అనంతరం అసలు సిసలైన జాబిలి దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ జరగాల్సి ఉంది. ఇదంతా 41 రోజుల పరిశోధనలతో ముగిస్తారు. ఇస్రో శాస్త్రవేత్తలు ఇప్పటి నుంచే ఉపగ్రహాన్ని తమ ఆధీనంలోకి తెచ్చుకొని భూకేంద్రాల నుంచి దాని గమనాన్ని నిర్దేశిస్తున్నారు. ఇంత దూరం ఎంతో భారమైనప్పటికీ దీన్ని 'భలే మంచి చౌకబేరంగా' కొందరు శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఇతర దేశాలు ఇంకా తక్కువ కాలంలోనే తమ ఉపగ్రహాలను చంద్రునిపైకి పంపుతున్నాయని కొందరు లెక్కలు తేలుస్తున్నప్పటికీ భారత్‌కు ఉన్న వనరులను బట్టి గ్రహాలపై పరిశోధనల్లో ఇప్పుడిప్పుడే వడివడిగా అడుగులు వేస్తున్న మన ఇస్రో ఈ మార్గాన్నే దగ్గర దారిగా భావించక తప్పదు.

చంద్రయాన్-3 ఉపగ్రహంలోని ల్యాండర్, రోవర్ అనే శక్తివంతమైన పరికరాలు ఆగస్టు 23 లేదా 24 తేదీలలో చంద్రుని దక్షిణ ధ్రువంపై క్షేమంగా దిగి 14రోజుల పాటు పరిశోధనలు జరపాల్సి ఉంది. వాస్తవానికి అది జరిగినప్పుడే మన ప్రయోగంలో పూర్తి విజయం సాధించినట్లు లెక్క వేయాల్సి ఉంది. అయితే ఎల్‌విఎం3-ఎం4 రాకెట్ చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోని నిర్ణీత కక్ష్యకు చేర్చిన క్షణాల్లోనే దేశ ప్రజలు సంబరాలు చేసుకున్నారు. ఇస్రో శాస్త్రవేత్తల్లో ఉత్సాహం ఇనుమడించింది. ఈసారి గతంలోలాగా కాకుండా జాబిలిపై సాఫ్ట్ ల్యాండింగ్ జరిగి తీరుతుందని దేశ ప్రజల్లో గట్టి నమ్మకం ఏర్పడింది. శాస్త్రవేత్తలు కూడా ధీమాగా కనిపిస్తున్నారు. ఈ రాకెట్ ప్రయోగంతోనే తాము పూర్తి విజయం సాధించలేదని అటు శాస్త్రవేత్తలకు తెలుసు. ఇటు దేశ ప్రజలకూ తెలుసు. అయినప్పటికీ భారతదేశ ప్రజలు తొలిదశ చంద్రయానాన్ని అంటే మన బాహుబలి రాకెట్ ఘన విజయాన్ని చాలా గొప్పగా చెప్పుకున్నారు. అసలు ఈ ప్రయోగం వీక్షించడానికే పోటీలు పడ్డారు. షార్ వారు వీక్షకులను ఆన్‌లైన్ ద్వారా ఆహ్వానిస్తే కేవలం గంటన్నర వ్యవధిలో 9వేల మందికి పైగా దరఖాస్తులు చేసుకున్నారు. దీనితో ఎన్నో వేలమంది ఔత్సాహికులు నిరాశ చెందక తప్పలేదు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా దేశంలోని విభిన్న ప్రాంతాల ప్రజలు చంద్రయాన్‌ను వీక్షించడానికి దరఖాస్తులు చేసుకుంటే అంతేమంది శుక్రవారం తెల్లవారుజాము నుంచి షార్ మార్గంలో బారులు తీరారు. తెలుగు రాష్ట్రాల్లోనూ అటు శ్రీకాకుళం నుంచి అదిలాబాద్ దాకా ఉత్సాహంగా తరలివచ్చారు. ప్రయోగం సమయాన ఈలలు వేశారు. చప్పట్లు చరిచారు. కేరింతలు కొట్టారు. విజయవంతం కాగానే షార్ కేంద్రం ప్రధానగేటు వద్దకు వెళ్లి అక్కడున్న నమూనా రాకెట్ల చుట్టూ చేరి ఫొటోలు తీసుకున్నారు. సెల్ఫీలు దిగారు. అభివృద్ధి చెందిన పెద్దపెద్ద నగరాల నుంచి అత్యంత ఖరీదైన కార్లు తిరుపతి జిల్లా సూళ్లూరుపేట-శ్రీహరికోట మార్గంలో లెక్కకు మించి కనిపించాయి. చీమల బారుల్లా కార్లు నిండిపోయాయి. వచ్చిన వారంతా సాహో ఇస్రో.. భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో హోరెత్తించారు. గ్రహాల పరిశోధనలో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ అగ్ర రాజ్యాలకు ఏమాత్రం తీసిపోమని చంద్రయాన్ ద్వారా మరోసారి చాటి చెప్పాలని ఉవ్విళ్లూరుతోంది. ఈ పరిశోధనలకు ఇప్పుడు బీజం పడలేదు. గతం లో ఇస్రో చైర్మన్లుగా పనిచేసిన ఎంతోమంది జాబిలి పరిశోధనలపై ఉత్సాహం చూపించారు. చంద్రయాన్-1ను ప్రయోగించినప్పుడు ఛైర్మన్‌గా మాధవన్ నాయర్ ఉన్నారు. చంద్రయాన్-2 ప్రయోగించినప్పుడు ఇస్రోఛైర్మన్‌కె.శివన్, ప్రస్తుతం చంద్రయాన్-3 ప్రయోగ సమయంలో ఎస్.సోమనాథ్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. వీరితో పాటు అంతరిక్ష పితామహుడు, దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ అంతరిక్ష పరిశోధనల్లో తన సహచర శాస్త్రవేత్తలను ఉత్సాహపరచడం కాకుండా సుదూరంగా ఉన్న గ్రహాలను కూడా శోధించాలని పిలుపునిచ్చారు. శ్రీహరికోట కేంద్రాన్ని అంతరిక్ష ప్రయోగ కేంద్రంగా గుర్తించిన విక్రమ్ సారాభాయ్, మొదట్లో ఈ ప్రాంత వాసులతో కలిసి తిరిగిన ఇస్రో ఛైర్మన్ ప్రొఫెసర్ సతీష్‌ధవన్ యుఆర్ రావు, డాక్టర్ కస్తూరి రంగన్, కె.రాధాకృష్ణన్, ఎఎస్ కిరణ్‌కుమార్ తదితరులు కూడా ఎప్పటికప్పుడు అంతరిక్షంలో మన అభివృద్ధిని ప్రపంచానికి చాటినవారే. శుక్రవారం ఈ రాకెట్ ప్రయోగ విజయం తర్వాత కేంద్రమంత్రి జితేంద్రసింగ్ శాస్త్రవేత్తలను అభినందించి కేంద్ర ప్రభుత్వం అంతరిక్ష ప్రయోగాలపై చూపిస్తున్న శ్రద్ధాసక్తుల గురించి ప్రముఖంగా మాట్లాడారు. ఆగస్టు 23న ఈ సంబరాలు ద్విగుణీకృతం కావాలని ఆశిద్దాం. ●

# హింసావాదం!

**ఎ.వి.వి ప్రసాద్**

పశ్చిమబెంగాల్

భవిష్యత్తులో ఎన్నికల దృశ్యాలుఎంత భయంకరంగా ఉంటాయో చెప్పడానికి తాజా ఉదాహరణ పశ్చిమ బెంగాల్.అక్కడ జరిగినవి లోక్‌సభకో, అసెంబ్లీకో జరిగిన ఎన్నికలు కావు. గ్రామస్థాయిలోని పంచాయతి ఎన్నికలు. అంటే పార్టీల కంటె వ్యక్తుల పలుకుబడికే ప్రజలు ప్రాధాన్యమిస్తారు. కానీ పరిస్థితులు మారిపోయి, జాతీయ ఎన్నికలను తలపించేవిధంగా అవాంఛనీయ దృశ్యాలకు ఆలవాలం అవుతున్నాయి. ముఖ్యంగా హింసాకాండ అవధుల్లేకుండా పెరిగిపోతోంది. గతవారం కేవలం మూడురోజుల్లో దాదాపు 45 మంది వివిధ పార్టీల కార్యకర్తలు హింసాకాండలో మరణించారంటే, పరిస్థితులు ఎంతగా దిగజారాయో తెలుస్తుంది. తుపాకి పేలుళ్లు, బాంబుల మోతలు, పేలుడు పదార్థాల విస్ఫోటాలతో పోలింగ్ కేంద్రాలు దద్దరిల్లాయి. కొన్నిచోట్ల బ్యాలట్ బాక్స్‌లు ఎత్తుకుపోయారు. మరికొన్ని చోట్ల బ్యాలట్ పత్రాలను దగ్ధం చేశారు. గత శనివారం(8,జులై) పోలింగ్ సందర్భంగా ముర్షీదాబాద్, నాడియా, కూచ్‌బెహార్, దక్షిణ 24 పరగణాలు, ఇంకా మరికొన్ని ప్రాంతాల్లో పెద్దఎత్తున హింసాత్మక ఘటనలు జరిగి దేశం అంతటి దృష్టిని ఆకర్షించాయి. విషయం తెలియగానే గవర్నర్ ఆనంద్ బోస్ స్వయంగా ఆయా ప్రాంతాలకు వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. ఎవరు ఎందుకు ఆ హింసాకాండకు పాల్పడుతున్నారో ఎవరికీ తెలియదు. మరణించిన కార్యకర్తల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) తోపాటు, కాంగ్రెస్, సిపిఎం, ఐఎస్‌ఎఫ్ వారు కూడా ఉన్నారు. కూచ్‌బెహార్ జిల్లాలో తొలుత ఘర్షణలు తలెత్తి, అవి హింసాత్మకంగా మారడంతో బిజెపికి చెందిన ఓ పోలింగ్ ఏజెంట్ మరణించాడు. అది తెలియగానే అనేక ప్రాంతాల్లో ఒక్కసారిగా జ్వాలలు రేగాయి. మూడంచెలున్న పంచాయతీల్లో 73,887 సీట్లకు ఎన్నికలు జరిగాయి. రెండు లక్షల మంది అభ్యర్థులు పోటీపడ్డారు. అసలు ఎన్నికలు జరుగుతున్నాయనే విషయమే తెలియకుండా జరగవలసిన చోట ఇంత హింసాకాండ జరిగిందంటే, అంతమంది మరణించారంటే ఆ పాపం ఎవరిదనాలి? అన్ని పార్టీలు అందుకు బాధ్యత వహించవలసిందే. కేంద్ర బలగాలు కూడా పెద్దఎత్తునే మోహరించాయి. స్థానిక ఎన్నికల కోసం కేంద్రబలగాలు వచ్చాయంటేనేదానిలో అనుమానించవలసిన అంశాలు ఏవో ఉన్నాయనిపించింది. చివరికి అదే జరిగింది. ప్రతిపక్షాలు వెంటనే రాష్ట్రపతి పాలనను డిమాండ్ చేశాయి. అయితేతప్పు అధికారపక్షానిదే అనికూడా చెప్పలేం. ఎందుకంటే ఆపార్టీ కార్యకర్తలు కూడా పెద్ద సంఖ్యలోనే ప్రాణాలు కోల్పోయారు. అంటే ప్రతిపక్షాలు కూడా భారీగా హింసాకాండకు పాల్పడినట్లే కదా! పోలింగ్ కేంద్రాల వద్ద కార్యకర్తల తలలుపగిలాయంటే అది ఎంతటి దారుణమైన పరిస్థితితో అర్థమవుతుంది. జిల్లా పరిషత్‌లు, పంచాయత్‌సమితులు, గ్రామపంచాయత్‌లుమూడు అంచెలుగా ఉన్న స్థానిక



హింసాకాండ

సంస్థలకు చాలా ప్రశాంతంగా ఎన్నికలు జరిగిపోతుంటాయి. కానీ లోక్‌సభ ఎన్నికలు మరికొన్ని నెలల్లోనే జరుగుతుండడంతో ఈ స్థానిక ఎన్నికలను కూడా పార్టీలుప్రతిష్టాత్మకంగా తీసుకొని తాడోపేడో నిర్ణయించుకోవాలని భావించినట్లుగా కనిపిస్తుంది. 2013లో జరిగిన పంచాయత్ ఎన్నికల్లో అడ్రస్‌లేని బిజెపికి 2018 ఎన్నికలొచ్చేసరికి ఓటుబ్యాంక్ గణనీయంగానే పెరిగింది. సిపిఎంను పక్కకు నెట్టి, రెండోస్థానంలోకి వచ్చింది. అప్పటి నుంచి అధికార పార్టీకి సమఉజ్జీ కావడానికి బిజెపి ఎన్నిప్రయత్నాలు చేయాలో అన్ని చేస్తోంది.దాదాపు పన్నెండేళ్లుగా అధికారం చెలాయిస్తున్న టిఎంసి తన మొదటిస్థానం జారిపోకుండా ఉండడానికి ఎన్నితిప్పలు పడాలో అన్నీపడుతోంది.ఈఎన్నికలలో తృణమూల్ స్థానం పదిలంగానే ఉన్నా, బిజెపి మరింత ముందుకు వెళ్లింది. టిఎంసికి మూడింట రెండువంతుల పంచాయతులు లభించాయిగాని,దాదాపు 80శాతం సీట్లలో బిజెపిచాలా దగ్గరగా వచ్చింది. రాష్ట్రంలోని 42 లోక్‌సభనియోజకవర్గాలలో 12 చోట్ల బిజెపి ఆధిక్యత సాధించే స్థితికి వచ్చింది. 34 సీట్ల పరిధిలో ఆధిక్యత సాధించాలన్నది టిఎంసి లక్ష్యం. అయితే ఆ లక్ష్యానికి గండిపడేసరికి అసహనం కట్టలు తెంచుకొంది. అందుకేనేమో! ఫలితాలు వెలువడిన తర్వాత కూడా హింసాకాండ కొనసాగుతూనే ఉంది. గెలుపొందిన ఓ కాంగ్రెస్ అభ్యర్థి తన గ్రామం నుంచి మరోరాష్ట్రానికి వెళ్లిపోతూ 'ఇప్పట్లో ఇక్కడకు రాలేం, వచ్చిఉండలేం' అని వ్యాఖ్యానించాడంటే ఎంతటిదుర్భరమైన వాతావరణాన్ని ఈ పంచాయత్ ఎన్నికలు సృష్టించాయో అర్థమవుతుంది. పార్టీలు రానున్న లోక్‌సభ ఎన్నికలకు ఈ ఎన్నికలను ఒక 'పరీక్ష'గా భావించడం వల్లనే ఇంతటి దారుణమైన పరిస్థితులు నెలకొన్నట్లు కనిపిస్తుంది. 2021అసెంబ్లీ ఎన్నికలకు ప్రధాని మోదీ విస్తృతంగా ప్రచారం చేసినా, టిఎంసి అత్యధిక మెజారిటీతో గెలుపొందింది. అప్పటి నుంచి ఆ రెండు పార్టీల మధ్యఘర్షణ వాతావరణం మరింత పెరిగింది. రాష్ట్రప్రభుత్వ అవినీతిపై ఆరోపణలు ఎక్కువయ్యాయి. ఎఫ్‌ఎస్‌సి, బొగ్గుస్మగ్లింగ్ కేసుల్లో పలువురు టిఎంసి నేతలు అరెస్టయ్యారు కూడా. ముఖ్యమంత్రి మమత మేనల్లుడు అభిషేక్ బెనర్జీపై సిబిఐ గురిపెట్టింది. ఈ ఘర్షణవాతావరణం మధ్యపంచాయత్ ఎన్నికలు రావ డంతో వాటిలో కూడా అదే హింస ప్రజ్వరిల్లింది.పోలింగ్ రోజునేకాదు, తర్వాత కౌంటింగ్ కేంద్రాల వద్ద కూడా పేలుళ్లు సంభవించాయి.ఈ ఎన్నికలలో గెలుపు, ఓటములు జాతీయ ఎన్నికలపై ప్రభావం చూపినా, చూపకపోయినా ఇవి వినిపించిన హింసాత్మక సందేశాన్ని మాత్రం అన్నిపార్టీలు,ప్రజలు ఖండించవలసిందే. అవి పంచాయతి ఎన్నికలైనా, జాతీయ ఎన్నికలైనా ఎన్నికలెప్పుడూ హింసాత్మకం కాకూడదు. ప్రజాస్వామ్యాన్ని బూడిద కానివ్వకూడదు. అన్ని పార్టీల నేతలు 'హింసకు పాల్పడం' అని ప్రతిజ్ఞ చేస్తేనే ఓటు ప్రాణంతో నిలబడుతుంది. ●

# మాజీ ప్రధానికి 'రోబోడెట్' అప్రతిష్ట!

**గన్ని మోహన్**

ఆస్ట్రేలియా

ప్రపంచంలోని ఏదేశంలో చూసినా సంక్షేమ పథకాలను భారీగా అమలు చేసి ప్రజల ఆదరణను పెంచుకోవాలని తద్వారా భవిష్యత్తు ఎన్నికల్లో సైతం భారీఎత్తున లబ్ధిపొందాలని అధికారంలో ఉన్నపార్టీలు, ప్రభుత్వాలు కృషి చేస్తుంటాయి. కొన్ని అయితే లెక్కకు మించిన సంక్షేమపథకాలు అమలు చేస్తాయి. మరికొన్ని భారీ మొత్తంలో అనుచిత లబ్ధిని చేకూర్చేందుకుసైతం వెనుకాడవు. ప్రపంచంలో ఏఒక్క అగ్రరాజ్యంచూసినా ఇలాంటి అనుచిత లబ్ధిని చేకూర్చడంలో ముందుకు పోతున్నాయి. కేవలం ఓటుబ్యాంకుకోసమే ఈ రాజకీయ పథకాలన్నీ వెలుగులోకి వస్తుంటే ఒక్క ఆస్ట్రేలియాలో మాత్రం విచిత్రమైన కార్యాచరణ అమలు చేసింది. సంక్షేమపథకాలు పొందిన లబ్ధిదారులు ప్రభుత్వానికి తిరిగి సొమ్ములు చెల్లించేయాల్సిందేనంటూ డిమాండ్ నోటీసులు పంపించి అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఆస్ట్రేలియాలో భారీ ఎత్తున కొనసాగిన ఈ నోటీసుల వ్యవహారాన్ని రోబోడెట్‌గా పిలుస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో లబ్ధిదారులు అనుచిత ప్రయోజనాలు పొందారనికాబట్టి ఆ సొమ్ము అంతా కూడా తిరిగి చెల్లించాలని నోటీసులు జారీ అయ్యాయి. అనుచిత లబ్ధిని పొందినట్లు నిర్ధారించిన మొత్తం చెల్లించాలని నోటీసుఇస్తే పర్వాలేదని అయితే ఏకంగా సంక్షేమ పథకం కింద ఇచ్చిన సొమ్మును మొత్తం చెల్లించాలంటూ నోటీసులు జారీచేయడంతో ప్రజలు బెంబేలెత్తిపోయారు. కొందరు ఆత్మహత్యలపాలయ్యారు. మరికొందరు దేశం వీడి పారిపోయే పరిస్థితులు తలెత్తాయి. ఆస్ట్రేలియాలో సుమారు ఐదు లక్షలమందికిపైగా ఈరోబోడెట్ నోటీసులు అందుకున్న వారిలో ఉన్నారు.ఆల్గోరిథమ్ వ్యవస్థలో లోపాల కారణంగా ప్రజలకు ఈ నోటీసులు అందాయని, వేల డాలర్లను ఆసీస్‌ప్రభుత్వానికి చెల్లించాలని వాటిలో ఉంది. 2016 నుంచే ఈ పథకాన్ని అమలుచేస్తున్నారు. సుమారు ఐదులక్షలమంది ఇపుడు 11.6 మిలియన్ డాలర్ల మేర పొందినప్రయోజనాలను వెనక్కు చెల్లించాలన్న నోటీసులు చూస్తే లబ్ధిదారులు బెంబేలెత్తిపోయారు. చట్టవ్యతిరేకమైన రోబోడెట్ స్కీం ద్వారా అనుచిత లబ్ధిని పొందారని రాయల్‌కమిషన్‌సైతం నివేదిక ఇచ్చింది. సుమారు 990 పేజీల నివేదికలో ఆనాటిప్రధాని స్కాట్ మారిసన్ పర్యవేక్షించిన సామాజిక సంక్షేమశాఖనుంచే అమలుకావడం మాజీ ప్రధాని ఈనోటీసులను లక్ష్యపెట్టకపోవడం,స్కీంలో ఉన్న లొసుగులను పరిశీలించకపోవడంతో ఇపుడు ఐదు లక్షలమందిపై ఈ భారం పడుతోంది. అయితే తనపై వచ్చిన ఆరోపణలన్నింటినీ ఒక్క మాటగా ఖండించి స్కాట్ చేతులు దులిపేసుకున్నారు. తనశాఖలోని అధికారులు ఇచ్చిన నివేదికలు, సిఫారసుల ప్రకారమే తాను సంతకాలుచేసానని, అప్పుడే ఈస్కీం అమలు సాధ్యం కాదని చెపితే నిలిపివేసేందుకు వెనుకాడేవాడిని కాదంటూ మాజీ ప్రధాని తననుతాను సమర్థించుకునే ప్రయత్నంచేసారు. అయితే విచారణ జరిపిన రాయల్



స్కాట్‌మారిసన్

కమిషన్ మాత్రం తననివేదికలో మాజీ ప్రధాని వైఫల్యాన్ని ఎత్తిచూపించింది. డన్‌అండ్‌బ్రాడ్‌స్ట్రీట్, నౌ ఇల్లియన్, ఆస్ట్రేలియన్ రిసీవబుల్స్,సంస్థలకు ఇందుకోసం 11.6 మిలియన్ డాలర్లు ఫెడరల్ ప్రభుత్వం చెల్లింపులు చేసిందని సమాచారం. మిలియన్లకొద్దీ డాలర్లను పన్నులరూపంలో ప్రజలు చెల్లించిన సొమ్మును దుర్వినియోగంచేసారని ప్రతిపక్షాలకు ఇపుడు రోబోడెట్ బ్రహ్మాస్త్రంగా మారింది.పైగా కొన్ని వారాలు మాత్రమే గడువు ఇచ్చి మొత్తం తిరిగి జమచేయాలన్న ఆదేశాలతో లబ్ధిపొందిన ప్రజలు ఎంతో అవమానంగా భావించారు.ఈ కుంభకోణంపై ఆస్ట్రేలియాలోని అత్యున్నత విచారణసంస్థ రాయల్‌కమిషన్ విచారణజరిపి తుదినివేదికను ఈ వారంలోనే అందచేసింది.ఈ స్కీం అత్యంత ఖరీదైన వైఫల్యంగా అభివర్ణించింది. సుమారు 11 నెలలపాటు విచారించి వందలమందినుంచి సమాచారం సేకరించి 990పేజీల నివేదికలను అందచేసింది. ఈ స్కీంకారణంగానే రోబోడెట్ లబ్ధిదారులుగా భావిస్తున్న ముగ్గురు ఆత్మహత్యలుచేసుకున్నట్లు వారి తల్లితండ్రులు కమిషన్‌కు వాంగ్మూలం కూడా ఇచ్చారు. ఒక్కొక్కరు 11 వేలఆస్ట్రేలియా డాలర్లు తిరిగి చెల్లించాలంటూ నోటీసులు అందుకున్నారు.ఈ పథకాన్ని కూడా మాజీ ప్రధాని స్కాట్‌మారిసన్ ప్రభుత్వం తీసుకువచ్చింది. పైగా ఈ స్కీం ఆమలుకు చట్టసభల ఆమోదం అవసరంలేదని ఆనాటిప్రధాని సభను తప్పుదోవపట్టించారని రాయల్‌కమిషన్ విచారణలో పేర్కొంది. ఒక సంక్షేమ విధానాన్ని రాజకీయం చేయడంవల్ల అప్పటికే సంక్షేమపథకాల లబ్ధిదారులు ఎదుర్కొంటున్న ఆత్మన్యూనత భావనను మరింత పెంచినట్లయిందని రాయల్ కమిషన్ కమిషనర్ హోమ్స్ చెప్పారు. ఇకఎలాగైనా తమకు ఎదురైన పరిస్థితిని అధిగమించాలని కొందరు 2019లో ఫెడరల్ కోర్టును ఆశ్రయించారు. కోర్టు తన విచారణలో ఇది చట్టవిరుద్ధమని తేల్చడంతో ఆనాటి స్కాట్ మారిసన్ ప్రభుత్వం ఈ కార్యాచరణకు ముగింపు పలికింది. అంతేకాదు కొందరు బాధితులకు 70 కోట్లకుపైగా ఆస్ట్రేలియా డాలర్లను పరిహారంగా అందచేసింది. ఇలా నష్టపరిహారం కోరుతూ చాలామంది బాధితులు వేసిన కేసులను పరిష్కరించి ప్రభుత్వ పెద్దలు చెల్లింపులు జరిపారు. అందుకే ఆర్థికరంగనిపుణులు, సామాజిక వేత్తలు, సమాజాన్ని ఔపోసన పట్టిన మేధావులు ఊరికే చెప్పరని, ఆచరణకు, అమలుకు సాధ్యంకాని పథకాలను నెత్తినవేసుకుని ఆపై విచారించడం, లేదా చేతులెత్తేయడం ప్రజావ్యతిరేక చర్యలకిందకే వస్తాయని అన్నారు. ఇపుడు ఆస్ట్రేలియా ప్రభుత్వం గొప్పలకుపోయి అలవికాని సంక్షేమ పథకాన్ని అమలుచేసి అనుచితలబ్ధిని పొందారని తిరిగి ప్రభుత్వానికి చెల్లించాలంటూ నోటీసులు జారీచేయడం అంటే ప్రజలను అవమానపరచడమే. అంతేకాకుండా రాజకీయంగా కూడా ఆ పాలకపార్టీ చరమాంకంలోకి చేరినట్లే భావించాలి. ఇపుడు ఆస్ట్రేలియాలో మాజీ ప్రధాని పరిస్థితి ఇదేనని ఖచ్చితంగా చెప్పవచ్చు. ●

# సంక్షోభంలో గ్రామీణ పాడి రైతులు!

**బొల్లిముంత సాంబశివరావు**

ప్రపంచంలో ఏ దేశం కన్నా భారతదేశానికి పాడి పరిశ్రమ ప్రాణప్రదమైనది.పేద రైతులకు, భూమి లేని గ్రామీణ పేదలకు పాడిద్వారా వచ్చే దినసరి ఆదాయం కుటుంబానికి భరోసాగా ఉంటుంది. దేశంలోని 15 కోట్ల మంది చిన్నరైతులు, పాల సహకార సంఘాలు,చిన్న చితక పాల వ్యాపారుల సమూహాలు వీళ్లందరి కృషివల్ల భారతదేశం పాలఉత్పత్తిలో స్వయంసమృద్ధి సాధించి ప్రపంచంలోనే అత్యధిక పాల ఉత్పత్తి దేశంగా ఎదిగింది. ఇంతటి ప్రసిద్ధి పొందిన పాడి పరిశ్రమ నేడు సంక్షోభంలోపడి పాడి రైతులకు నష్టదాయకంగా మారటానికి కారణమేమిటి? దాదాపు 1966 వరకు పశుపోషణ అనేది గృహ వినియోగంగా ఉండేది. వ్యవసాయ కూలీలతో సహా గ్రామీణ ప్రాంతంలో ప్రతి కుటుంబానికి కనీసం ఒక పాడి గేదె ఉండేది. పశుగ్రాస సమస్యల ఉండేదికాదు. పశువుల మేతకోసం ప్రతి రైతు కొంత భూమిని కేటాయించేవారు. రెండవ పంటగా వేసిన మినుము, పెసర చేలల్లో ఒడ పచ్చిగడ్డిరూపంలో విస్తారంగా లభించేది. వ్యవసాయ కూలీలు కూడా రైతుల పొలంలో పనులు చేసి వచ్చేటప్పుడు పశువులకు పచ్చిగడ్డి తీసుకువెళ్లేవారు. పాలు అమ్మకం సరుకుగా కాక,కుటుంబ ఆహార అవసరాలకు ఉపయోగించేవారు. పెరుగు,మజ్జిగ,నెయ్యి ఆహారంలో తీసుకునేవారు. చుట్టుపక్కల వాళ్లకు కూడా మజ్జిగ ఇచ్చేవారు. పండగల సందర్భంలో పాలు కూడా ఇచ్చేవారు. ఆ విధంగా పాడి అనేది గ్రామీణ ప్రజల అవసరాలను తీర్చేది. పాలకుల ఆర్థిక విధానాల ఫలితంగా కుటుంబ ఖర్చులు పెరిగి పాలద్వారా కొంత ఆదాయం పొందేందుకు చిలికిన వెన్నను స్థానిక వ్యాపారులకు అమ్మటం ప్రారంభించారు. దాని ద్వారా వచ్చే ఆదాయం కుటుంబాలకు ఆసరాగా ఉండేది. ఈ క్రమంలో కొందరు స్థానికంగా రైతాంగం నుంచి పాలను సేకరించి పట్టణ ప్రజలకు విక్రయించేవారు. ఆ విధంగా రైతాంగం పాల అమ్మకం ప్రారంభించారు. క్రమంగా గ్రామాల్లో పాలసహకార సొసైటీలు ఏర్పడ్డాయి. బ్రిటిష్ వలస పాలనలో 1919లో మొదటిసారి పాడి పశువుల లెక్కలు జరిగాయి. 1920లో భారతదేశంలో ఆధునిక పాల ప్రాసెసింగ్, మార్కెటింగ్ సాంకేతికాలు ప్రవేశపెట్టబడ్డాయి. 1937లో వెలువరించిన ఒక నివేదిక దేశంలో పాలవినియోగం రేటును సూచించింది. దాని ప్రకారం 200 గ్రాముల తలసరి వినియోగంగా ఉంది. గ్రామస్థాయి సహకార సంఘాలు,(ప్రాథమిక ఉత్పత్తి దారులు) జిల్లాస్థాయి సహకార ఉత్పత్తి దారుల సంఘాలతో కూడిన మూడు- స్థాయి సంస్థాగత నిర్మాణం, మార్కెటింగ్ కోసం రాష్ట్ర స్థాయి సమాఖ్యలు, ఈ నమూనా గుజరాత్‌లోని ఆనంద్‌లో 1946లో ప్రారంభించబడింది. ఇది దేశవ్యాప్తంగా ఆమోదించబడింది. ఫలితంగా వ్యాపారం కోసం పాల సేకరణ ప్రారంభమైనది. అధికార మార్పిడి తర్వాత పాలరైతుల్లో గూడు కట్టుకున్న అసంతృప్తినిగమనించి దేశ పాలకులు నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు 1965లో స్థాపించబడింది. ఇది 1969-70లో ఆపరేషన్ ఫ్లడ్‌ను ప్రారంభించింది. సహకార సంఘాలను ఉపయోగించి పాడి పరిశ్రమను ఆధునీకరించడం,అభివృద్ధి చేయడం లక్ష్యంగా ప్రకటించింది. అనేక రాష్ట్రాల్లో జిల్లాస్థాయి పాల డెయిరీ సహకార సంఘాలు ఏర్పడ్డాయి. గుజరాత్‌లో అమూల్, కర్ణాటకలో నందిని, కేరళలో మిల్మా, తెలంగాణలో విజయా డెయిరీ, ఆంధ్రప్రదేశ్‌లో విశాఖ డెయిరీ, కాళహస్తి కో ఆపరేటివ్ సొసైటీవ్యవస్థీకృత డైరీలుగా పాలుసేకరించి విక్రయించాయి. ప్రతి జిల్లాలోనూ జిల్లాస్థాయి డైరీలకు లోబడి అత్యధిక గ్రామాల్లో పాలసేకరణ సొసైటీలున్నాయి.భారతదేశంలో నేడు 1,85,903 పాల సహకార సంఘాలు పనిచేస్తున్నట్లు లెక్కలు తెలుపుతున్నాయి. వీటిల్లో 32 వేల సహకార సంఘాలను మహిళలే నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు.ఇవికాక 210 సహకార పాల డెయిరీలు, 9 పెద్దపాల ఉత్పత్తిదారుల కంపెనీలున్నాయి.2019 గణన ప్రకారం భారతదేశంలో 19,20,49 వేల పశువులు ఉంటే అందులో 10,90,85వవేల గేదెలు ఉన్నాయి. పాల ఉత్పత్తిలో సగంపైనా గేదెల నుంచే జరుగుతున్నది. పాలఉత్పత్తి లెక్కలు వాస్తవ విరుద్ధంగా ఉన్నాయి. 2020-21 వార్షిక సంవత్సరంలో దేశం మొత్తం మీద 209.96 కోట్ల టన్నుల పాల ఉత్పత్తి జరిగిందని కేంద్ర ప్రభుత్వం ఎకనామిక్ సర్వే 2021-22 తెలిపింది. భారత దేశంలో రోజుకు 14 కోట్ల లీటర్లపాలు ఉత్పత్తి జరుగుతుంటే, 50 కోట్ల లీటర్ల పాలు అమ్ముతున్నట్లు సోషల్ మీడియాలో పోస్టు షేర్ అయింది. అంటే 36 కోట్ల లీటర్లపాలు కల్తీవన్నది అర్థమవుతుంది. కల్తీపాల వల్ల ప్రమాదకర జబ్బులకు ప్రజలు



లోనవుతారు. ఒకప్పుడు పాల ఉత్పత్తి రైతాంగం ఆధీనంలో ఉండేది. నేడు సంపన్నవర్గాల చేతుల్లోకి వెళ్లింది. సాంప్రదాయ గేదెల,ఆవుల స్థానంలో హైబ్రీడ్ గేదెలు,ఆవులు దిగుమతి అయ్యాయి. ఒక్కో గేదెధర 30నుంచి 40వేలకుపైగా ధర ఉంది. ఇంత ధరపెట్టి పేద, మధ్యతరగతి రైతులు గేదెలను కొనలేని పరిస్థితి ఏర్పడింది. అప్పుచేసి కొన్నా దాని పోషణ భారంగా మారింది. వ్యవసాయంలో వచ్చిన మార్పులవలన వీరికి పశుగ్రాసం సమస్యగా మారింది. విదేశాల నుంచి దిగుమతి అయిన జబ్బులతో గేదె చనిపోతే చేసిన అప్పుతీర్చడం రైతుకు గగనమై ఉన్న కొద్దిపాటి ఆస్తులు అమ్మాల్సి వస్తున్నది. ఇలాంటి పరిస్థితుల్లో పేద, మధ్యతరగతి రైతులు పశుపోషణకు దూరమవుతున్నారు. సంపన్న వర్గాలు ఒక పరిశ్రమగా గేదెలు, ఆవులు కొనుగోలు చేసి వాటి కోసం షెడ్లు నిర్మించి పాలఉత్పత్తుల ద్వారా లాభాలు గడిస్తున్నారు. దేశ పాల ఉత్పత్తిలో వీరిదే ప్రధాన భాగంగా ఉంది. ఈ విధంగా పాల ఉత్పత్తి రైతుల చేతుల నుంచి వీరి చేతుల్లోకి పోయింది. గ్రామాల్లో కూడా కొన్ని పెద్ద రైతుల కుటుంబాలు మాత్రమే గేదెల పెంపకం చేస్తున్నాయి. గ్రామీణ చిన్న రైతులకు పాల ద్వారా వచ్చే ఆదాయం గిట్టుబాటు కావడం లేదు. పశుగ్రాసం కొరతతో గేదెలకు ఇతర దాణాలు పెట్టాల్సి వస్తుంది. అందుకు అవసరమైన మొక్కజొన్న, జొన్న, బియ్యం ధరలు విపరీతంగా పెరగడంతో పశుపోషణ ఖర్చుబాగా పెరిగింది. అందుకు అనుగుణంగా పాలదిగుబడులు రాకపోవడం,పాలకేంద్రాల్లో వెన్నశాతాన్ని బట్టిపాలకు ధర నిర్ణయించడం వలన లీటరకు 50 రూపాయలకు మించి లభించకపోవడంతో రైతులకు దాణా ఖర్చులు కూడా రావడం గగనమవుతున్నది.పశుపోషణ నష్టదాయకంగా మారింది. రంగనాథన్ కమిటీ సిఫార్సులకు అనుగుణంగా పాల ద్వారా వచ్చే ఆదాయంలో రైతులకు 70 శాతం డెయిరీల నిర్వహణకు 30 శాతం కేటాయించినప్పుడే పశుపోషణ చేయగలమని రైతులు చెబుతున్నారు.పాల ఉత్పత్తుల్లో స్వయం సమృద్ధి సాధించి దేశీయ ఆదాయంలో నాలుగు శాతం భాగం పంచుకొన్ని పాడి పరిశ్రమ నేడు తీవ్రసంక్షోభంలో ఎందుకు ఉన్నది అనేదానికి సమాధానం పాలకుల విధానాలని సమాధానం వస్తుంది. ప్రజల అవసరాలకు సరిపడా దేశంలో పాల ఉత్పత్తులు పెంచేవిధానాలు అమలు జరపకుండా వాటిని పెద్దఎత్తున దిగుమతి చేసుకుంటున్నారు. అందుకోసం 2020లో మిల్క్‌పౌడర్, కొన్నిపాల వస్తువులు దిగుమతికి సంబంధించి వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖ నోటిఫికేషన్ విడుదలచేసింది. పదివేల మెట్రిక్ టన్నుల దిగుమతికి అనుమతించింది. 2014-15లో స్కిమ్డ్ మిల్క్‌పౌడర్ నుండి పాలనుతయారు చేయడానికి అవసరమైన వెన్నకొవ్వును యూరోపియన్ యూనియన్, అమెరికాల నుంచి తక్కువ ధరకు పెద్ద ఎత్తున దిగుమతి జరిగింది. ఈ దిగుమతులు 25వేల నుంచి 7,04,167 కిలోలు పెరిగింది. ఇదే కాలంలో భారతదేశంలోని వెన్నకొవ్వు ఎగుమతి 2014లో 20లక్షల కిలోలుండగా 2016 నాటికి దాదాపు జీరోకు చేరింది. దిగుమతుల ఫలితంగా దేశంలో వెన్నకొవ్వు నిల్వలు అమ్ముడు కాకుండా పేరుకుపోయాయి. అమెరికా, యూరోపియన్ యూనియన్,న్యూజిలాండ్ దేశాలు అంతర్జాతీయ మార్కెట్లో పుష్కలంగా తక్కువ ధరకు పాలు విక్రయిస్తున్నాయి.ఈ దేశాల భాగస్వామ్యం ప్రపంచ మార్కెట్‌ను స్వాధీనం చేసుకుంటున్నాయి. ఈ దేశాల రైతులకు పెద్దఎత్తున సహకారం అందుతున్నది. భారత పాడి రైతులకు అటువంటి సహాయం అందటంలేదు. ఫలితంగా భారత పాల ఉత్పత్తులు అమ్ముడుపోక పేరుకుపోతున్నాయి. దీనికితోడు భారత పాలరంగంలోకి ప్రైవేట్ సంస్థల ప్రవేశంతో దేశపాడి రంగం తీవ్ర సంక్షోభంలో పడింది. దీనికి మోడీప్రభుత్వం మరింత ఆజ్యంపోసేలా పాల ఉత్పత్తులపై 5 నుంచి 18శాతం పెంచాలని నిర్ణయించడంతో వాటి ధరలు పెరిగి కొనుగోళ్లు తగ్గనున్నాయి. పాలకుల విధానాల ఫలితంగా దేశంలోరాష్ట్రంలో అనేక పాలసంఘాలు మూతపడ్డాయి. ఫలితంగా 60వేలపాల ఉత్పత్తిదారులు సంక్షోభంలో పడ్డారు. దేశంలోనే అతిపెద్దదైన చిత్తూరులోని మూతపడిన విజయాడెయిరీని జగన్మోహన్‌రెడ్డి సహకార డెయిరీ నుంచి కార్పొరేట్ స్థాయికి ఎదిగిన అమూల్ డెయిరీ సంస్థకు 99 సంవత్సరాల లీజుకు కట్టబెట్టాడు. వేల కోట్ల విలువగల మిషన్‌లను ఉచితంగా అమూల్‌కు అప్పగించారు. పాడిరంగం సంక్షోభం నుంచి బయటపడాలంటే అధిక దిగుబడులు ఇచ్చేవిధంగా పశుశాస్త్రవేత్తలు పశువులను అభివృద్ధి చేయాలి. విదేశాల నుండిదిగుమతులు ఆపాలి.మూతపడ్డ డెయిరీలను తిరిగిప్రభుత్వమే తెరవాలి.పాడి రైతులకు పూర్తి సహకారం అందించాలి.పాలకు న్యాయమైన ధరఇవ్వాలి. దాణాధరలను తగ్గించాలి. పశుగ్రాస కొరత నివారణ చర్యలు చేపట్టాలి. ●

# కామన్ కరెన్సీగా భారత్ రూపీ

## శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘే



**కొలంబో,జులై 15:** భారత్‌కరెన్సీ రూపీని కామన్ కరెన్సీగా వినియోగించడానికి తమ దేశానికి ఎలాంటి అభ్యంతరాలు ఉండవని శ్రీలంక అధ్యక్షుడు, ఆదేశ ఆర్థిక మంత్రి రణిల్ విక్రమ్‌సింఘే పేర్కొన్నారు. అయితే అములుచేసే విధాన వ్యవస్థపై కొంత కసరత్తులుచేయాల్సి ఉంద న్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో శ్రీలంక వరంగా ఇతర దేశాలకు మరింత స్నేహపూర్వకంగా మెలగాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ప్రస్తు త ప్రపంచ అధ్యయనం ప్రకారం భారత్ శరవేగంగా అభివృద్ధిచెందు తున్నదని, ప్రత్యేకించి ప్రధాని మోదీ నాయకత్వంలో మరింత ప్రకాశిస్తోందన్నారు. భారత్‌నుంచి శ్రీలంకకు ఎంతో మేలు జరిగిందని, చరిత్రపరంగా సాంస్కృతిక వారసత్వం పరంగాను, సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న వాణిజ్య బంధం 2500 ఏళ్లనుంచి కొనసాగుతున్నదని అన్నారు. ఆర్థికవృద్ధి మందగమనంతో ఉన్నప్పటికీ దేశ ఆర్థిక సంక్షోభంనుంచి కోలుకుంటున్నదని అన్నారు. రుణపునర్‌వ్యవస్థీకరణ పూర్తికాగానే సమగ్ర అభివృద్ధి అజెండావైపు వస్తామన్నారు. ఇందుకోసం మన ఆర్థికవ్యవస్థ పూర్తిగా ప్రక్షాళన కావాల్సి ఉందన్నారు. 74 ఏళ్ల రణిల్ విక్రమ్‌సింఘే గోటబయ రాజపక్ష స్థానంలోనే అధ్యక్షుడిగా ఎన్నికైన సంగతి తెలిసిందే. రుణసంక్షోభంనుంచి ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకుల బెయిలౌట్‌ప్యాకేజీలు, భారత్ రుణ సాయం ఆర్థిక సాయం వంటి వాటితో కోలుకుంటున్న ప్రస్తుత తరుణంలో మొట్టమొదటిసారి శ్రీలంక అధ్యక్షుడు విక్రమ్‌సింఘే భారత్‌పర్యటనకు వస్తున్నారు. భారత్‌చేయూతనిచ్చిన ఎల్‌ఒసిలను ఆధారంచేసుకుని నిత్యావసరాలను దిగుమతులుచేసుకోగలిగింది. విదేశీ కరెన్సీ ఖజానా క్షీణించడంతో భారత్ స్నేహపూర్వంతోనే శ్రీలంక రికవరీ కాగలిగిందన్న అభిప్రాయాన్ని శ్రీలంక అధ్యక్షుడు వ్యక్తపరిచారు. తూర్పు ఆసియాలో జపాన్, కొరియా,చైనా దేశాలు వెల్లువెత్తిన అభివృద్ధిని సాధించాయని, ఇపుడు భారత్ వంతు వచ్చిందని, హిందూమహాసముద్రం ప్రాంతంలో శరవేగంగా అభివృద్ధిచెందుతున్న దేశంగా భారత్‌నిలిచిందన్నారు. అధ్యక్ష హోదాలో విక్రమ్‌సింఘే వచ్చే వారం న్యూఢిల్లీపర్యటనకు వస్తు న్నారు. భారతీయ కార్పొరేట్ సంస్థల సదస్సులో మాట్లాడిన విక్రమ్‌సింఘే భారత రూపీ కరెన్సీని కామన్ కరెన్సీగా విని యోగించడంలో శ్రీలంకకు అభ్యంతరం ఉండదని అన్నారు.



# టమాటా సాగుతో కోటీశ్వరుడైన పుణె రైతు

**పూణె, జులై 15:** టమోటాధరలకు రెక్కలు రావడంతో దేశంలోని అన్ని ప్రాంతాల్లోను ఇంచుమించుగా టమోటాల వినియోగం భారీగా తగ్గింది. ఇదే సమయంలో టమోటా రైతులు కోటీశ్వరులవు తున్నారు. మహారాష్ట్రలోని పూణెకు చెందిన తుకారాం భగోజీ గాయకర్ అనే రైతు టమాటాను సాగుచేసాడు. తనకు ఉన్న 18 ఎకరాల భూమిలోని 12 ఎకరాల్లో తనకుమారుడు కోడలు సాయంతో టమాటా పంట వేసాడు. ప్రస్తుతం టమాటా భారీ ధర పలుకుతుండటంతో నెలరోజుల్లోనే తుకారాంభాగోజీ కోటీశ్వరుడు అయ్యాడు. ఈనెలరోజుల్లో 13వేల టమోటా బాక్సులు విక్రయించి 1.5 కోట్లు సంపాదించాడు. నారా యణగంజ్‌లో ఒక్క టామాటా బాక్సు అమ్మితే 2100 వచ్చినట్లు తెలి పాడు. ఒక్కరోజులోనే 900 బాక్సుల టమోటాలను విక్రయించి 18లక్షలు వచ్చాయని అన్నాడు. తనకుమారుడు ఇష్వార్ గాయకర్,కోడలు సోనాలి సాయంతోనే 12 ఎకరాల టామాటాను సాగుచేసానని భాగోజి వెల్లడించాడు. కోడలు సకాలంలో నీరు, ఎరువులు అందించేదని, తనకుమారుడు వాటిని కోయడం అమ్మడం చూసు కున్నారని చెప్పాడు. తమ కుటుంబం మేలురకమైన టమోటాలు పండించిం దన్నాడు. టమాటా పంటను చీడపీడలనుంచి రక్షించేందుకు సకాలంలో ఎరువులు పురుగుమందులు వేసామని అన్నాడు. గతనెలలో ఒక టమాటా బాక్సు అమ్మితే రకాన్ని బట్టి వెయ్యినుంచి 2400 వరకూ రాబడి వచ్చిందని, పూణె జిల్లాలోని జున్నార్ ప్రాంతంలో చాలామందిరైతులు భారీగా టమోటా పంటను పండించారని ధరలు అధికంగా ఉండటంతో వారంతా కోటీశ్వరులు అయ్యారని తుకారాం అన్నాడు. నారాయణగంజ్‌లో ఉన్న వ్యవసాయ మార్కెట్ కమిటీలో 20 కిలోల మంచిరకం టమోటాలధర 2500 ఉందని, ఒక్కో కిలో 125కి విక్రయిస్తున్నట్లు తెలిపాడు. అదే ఢిల్లీ, ఇతర ఉత్తరాది రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో కిలో టమోటా 250 వరకూ విక్రయిస్తున్నట్లు తెలిపాడు. ఈసీజన్‌లో టమాటాలకు మంచి డిమాండ్ వచ్చిందని అందుకే తమకు సాగుబడితో అధిక రాబడి సమకూరిందని తుకారాం బాగోజి చెప్పాడు.

# నవజాత శిశువుల ఆకలి తీర్చిన అమ్మకు గిన్నిస్ రికార్డు

**వాషింగ్టన్, జులై 15:** తల్లి పాల గొప్పతనం ఏంటో అందరికీ తెలుసు. బిడ్డ ఎదుగుదలలో అవి ఎంతో కీలకం. అయితే కొందరు పసిపిల్లలు వివిధ కారణాలతో తల్లిపాలకు దూరం అవుతుంటారు. అలాంటి ఎంతో మంది పిల్లల ఆకలి తీర్చిందో మాతృమూర్తి ఆమె సహృదయానికి గిన్నిస్ రికార్డూ దక్కింది. అమెరికాలోని ఒరెగాన్‌కు చెందిన పాలిసాబెత్ అండర్సన్ సియోర్రాకు ఇద్దరు సంతానం. తన బిడ్డలకు పాలు పట్టడంతో పాటు 2015 నుంచి 2018 మధ్యలో 1599.68 లీటర్ల చనుబాలను విరాళంగా అందించింది. ఈ స్థాయిలో పాలను దానం చేయడంతో ఆమె గిన్నిస్ రికార్డు సొంతం చేసుకుంది. ఈ లెక్క కేవలం పాల బ్యాంకులకు ఇచ్చినవి మాత్రమే. ఇంక ఆమె వివిధ రూపాల్లో తన పాలను అందించింది. ఎలిసాబెత్ గిన్నిస్ వరల్డ్ రికార్డుతో మాట్లాడుతూ,' ఓ సారి ఫ్యూర్టెకికో'లో ఒక నవజాత శిశువుకు పాలుపట్టాను. ప్రసవం సమయంలోని సమస్యలతో ఆ బిడ్డ తల్లిని కోల్పోయింది. ఆ చిన్నారిని రక్షించుకోవడానికి తండ్రి ఒక మిల్క్ బ్యాంకు నుంచి పాలుకొంటున్నారు. నా భర్తది ఫ్యూర్టెరికో కావడంతో ఓ సారి నేను ఆ ద్వీపానికి వెళ్లాను. అప్పుడే ఆ బిడ్డ గురించి తెలిసి పాలిచ్చాను' అని చెప్పారు. తర్వాత అలా వేలాది మంది పసికందులకు ఆకలి తీర్చడం సంతోషంగా అనిపించేదంటూ ఆనందం వ్యక్తం చేశారు. హైపర్‌లాక్టేషన్ సిండ్రోమ్ కారణంగా ఎలిసాబెత్‌కు పాలు ఎక్కువగా ఉత్పత్తి అయ్యేవట. ఇలా తనలోని లోపం ఎందరో చిన్నారుల ఆకలి తీర్చడానికి ఉపయోగపడిందని, చివరకు గిన్నిస్ రికార్డును ఇచ్చిందని సంతోషం వ్యక్తంచేశారు. అలాగే తల్లిపాలు ఇవ్వడానికి ఉపయోగించే పరికరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.



# హర్యానా నీటిని మళ్లించడం వల్లే ఢిల్లీలో వరదలు : ఆప్

**న్యూఢిల్లీ, జులై15:** ఢిల్లీతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో మూడు రోజులుగా వర్షాలే లేవు. అయినా యమునా నది నీటిమట్టం తగ్గకపోగా పెరుగుతోంది. లోతట్టు ప్రాంతాల్లోకి నీళ్లు చేరాయి. ఇందుకు కారణం హర్యానా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నీటిని మళ్లించడమే అని ఆప్ ఎంపి సంజయ్‌సింగ్ ఆరోపించారు. ఆప్ అధికార ప్రతినిధి ప్రియాంక కక్కర్ కూడా ఇవే ఆరోపనలు చేశారు. ఢిల్లీ సర్కార్‌ను బదనాం చేయడానికే హర్యానాలోని బిజెపి ప్రభుత్వం హత్నికుండ్ బ్యారేజీ నుంచి నీటిని వదులుతోందని ఆప్ నేతలు విమర్శించారు. హత్నికుండ్ బ్యారేజీకి మూడు కెనాల్స్ ఉన్నాయని, ఒక కాలువకు నీళ్లు వదిలితే ఉత్తరప్రదేశ్‌కు వెళతాయని, మరోదాంట్లో నుంచి ఢిల్లీ, మూడో కాలువ నుంచి హర్యానాకు నీళ్లు వదలవచ్చని ఎంపి సంజయ్‌సింగ్ చెప్పారు. అయితే హర్యానాలోని బిజెపి ప్రభుత్వం మాత్రం ఢిల్లీ సర్కార్‌ను ఇరుకున పెట్టాలనే ఉద్దేశంతో మూడు కాలువలను తెరిచి నీటిని వదిలితే ఢిల్లీలో ఈ స్థాయిలో వరదలు వచ్చేవి కాదని చెప్పారు. అయితే ఆప్ ఎంపి సంజయ్‌సింగ్ ఆరోపణలను హర్యానా ప్రభుత్వం ఖండించింది. ప్రభుత్వం తరపున సమాచారశాఖ ట్విటర్‌లో జవాబిచ్చింది. ఆప్ ప్రభుత్వ ఆరోపణలు ప్రజలను తప్పుదోవపట్టించేలా ఉన్నాయని ఆరోపించింది. వరదల నివారణలో తమ అశక్తతను, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని కప్పిపుచుకునేందుకు ఆప్ నేతలు ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని హర్యానా ప్రభుత్వం విమర్శించింది. హర్యానా ముఖ్యమంత్రి సలహాదారు, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి దేవేంద్ర సింగ్ ఈ విషయంపై స్పందించారు. సెంట్రల్ వాటర్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం హత్నికుండ్ బ్యారేజి నుంచి విడుదల చేసే నీటి పరిమాణాన్ని బట్టి ఏ కాలువలోకి వదలాలనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. బ్యారేజ్ ఔట్‌ఫ్లో ఒక లక్ష క్యూసెక్కుల కన్నా ఎక్కువగా ఉంటే తూర్పు, పశ్చిమకాలువలోకి నీటిని విడుదల చేయకూడదని వివరించారు. ఆ రెండు కాలువల నిర్మాణాలు, గేట్ల సామర్థ్యం ఆధారంగా సిడబ్ల్యుసి ఈ సూచనలు చేసిందని చెప్పారు. అందువల్లే ఆ రెండు కాలువలను క్లోజ్ చేసి యమునా నదిలోకి నీటిని వదులుతున్నామని దేవేంద్రసింగ్ చెప్పారు.

# చిరాగ్ పాశ్వాన్‌కు ఎన్డీయే ఆహ్వానం

**న్యూఢిల్లీ, జులై15:** లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో పాత మిత్రులను కలుపుకుని వెళ్లే ప్రయత్నంలో బిజెపి పావులు కదుపుతోంది. ఈ నెల 18న జరగనున్న జాతీయ ప్రజాస్వామ్య కూటమి సమావేశానికి హాజరుకావాల్సిందిగా లోక్‌జన్‌శక్తి పార్టీ చిరాగ్ పాశ్వాన్‌ను బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా ఆహ్వానించారు. ఈ విషయాన్ని నడ్డా ఒక ట్వీట్‌లో తెలియజేశారు. నరేంద్ర మోడీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం 9 యేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఢిల్లీలో జరిగే ఎన్‌డిఎ సమావేశానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధ్యక్షత వహించనున్నారు. కాగా కేంద్రంలోని బిజెపితో ఎల్‌జెపికి పొత్తు ఉంది. 2021లో చీలిక తలెత్తడంతో ఎల్‌జెపికు ఎన్నికల సంఘం కొత్త గుర్తు కేటాయించింది. కేంద్ర మంత్రి పశుపతికుమార్ పరస్ నాయకత్వంలోని ప్రత్యర్థి ఎల్‌జెపి వర్గం రాష్ట్రీలయ లోక్‌జనశక్తి పార్టీగా కొనసాగుతోంది. ఎల్‌జెపికు లోక్‌సభలో ఒక సీటు ఉంది. ఎన్‌డిఎ సమావేశానికి బిజెపి ఆహ్వానంపై ఎల్‌జెపి చీఫ్ చిరాక్ స్పందించారు. ఎన్‌డిఎ సమావేశానికి హాజరుకావడం, లోక్‌సభ ఎన్నికల్లో అధికార కూటమితో పొత్తు విషయంపై పార్టీ నేతలు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి ఒక నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. సమయం సందర్భం వచ్చినప్పుడు వివిధ అంశాలపై తాము బిజెపికి మద్దతిచ్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.



# వరదనష్టం కింద 2000 కోట్లు అందించండి కేంద్రానికి హిమాచల్ సిఎం విజ్ఞప్తి

**సిమ్లా, జులై 15:** హిమాచల్‌ప్రదేశ్‌లోకురిసిన భారీ వర్షాలు, వరదలకు నష్టపరిహారంగా రెండువేల కోట్లు మంజూరుచేయాలని హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ సుఖు కేంద్రానికి విజ్ఞప్తిచేసారు. తాత్కాలిక పరిహారంగా అందచేస్తే ప్రజలకు ఎంతో మేలుచేసినట్లవుతుందన్నారు. రాష్ట్రంలో వరదలనష్టం ఎనిమిదివేల కోట్లకుపైగా ఉందని చెప్పిన ముఖ్యమంత్రి పరిహారం పెంపుకోసం వరద పరిహారాల నియమావళిని సైతంసవరించనున్నట్లు తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో మాట్లాడిన సుకుకు కేంద్రం అన్ని విధాలా సాయంగా ఉంటుందని హామీ ఇచ్చారు.తక్షణ సాయంగా 189 కోట్లు విడుదలచేస్తున్నట్లుప్రకటించారు. ప్రస్తుతం ప్రతి బాధితుడు ఐదువేల రూపాయలు సాయం పొందుతున్నాడని, ఈ మొత్తం సవరించి రెట్టింపు అందించాలనిచూస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలంతా కూడా వరద సహాయనిధికి ఒక నెల జీతం విరాళంగా ప్రకటించినట్లుముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రంలోని ఐఎఎస్ అధికారులు, హిమాచల్ పాలనా సేవల అధికారులసంఘాలు కూడా సిఎం నిధికి ఒకరోజు జీతం అందచేసారు. బిజెపి ఎమ్మెల్యేలు కూడా ప్రజలకోసం జీతం విరాళంగా అందించాలని కోరారు. రక్షణ, పునరావాసం, పునరుద్ధరణ అంశాలప్రకారం నడుస్తోందని, మొత్తం 75వేలమందికిపైగా చిక్కుకుపోయిన పర్యాటకులను రక్షించామని, లాహౌల్, స్పిటిలోని మంచుప్రాంతంలో నిలిచిపోయిన 250 మందిని కూడా రక్షించినట్లు సీఎం తెలిపారు. ఇప్పటివరకూ 67 వేలమంది పర్యాటకులు సురక్షితంగా బయటకువచ్చినట్లు తెలిపారు. మౌలికవనరుల పునరుద్ధరణపై ఫోకస్‌పెంచినట్లు తెలిపారు. కసోల్, తీర్థన్ వ్యాలీల్లో కొందరు పర్యాటకులు ఉన్నారని, వారందరికీ నిత్యావసరాలను అందించినట్లు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం ప్రకృతి విపత్తుల సహాయనిధినుంచి 1100 కోట్లు విడుదలచేసిందని, ప్రజాపనులశాఖ, జలశక్తి శాఖలకు రాష్ట్ర ఉపద్రవ నివారణ సహాయ నిధి వంటివి వెచ్చిస్తున్నట్లు సుఖు వివరించారు. 180 కోట్లరూపాయలు కేంద్రంనుంచి వచ్చినట్లు తెలిపారు. కేంద్రం గతేడాదినుంచి 315 కోట్లు విడుదల చేయాల్సి ఉందని ఆమొత్తం కూడా వెంటనే విడుదల చేయాలని కోరారు. హిమాచల్‌లో ప్రకృతి విపత్తుల కారణంగా 108 మందిచనిపోయారు. ఇప్పటికీ 12 మంది ఆచూకీ గల్లంతయింది. 667 ఇళ్లు ధ్వంసం అయ్యాయి. 1264 ఇళ్లు పాక్షికంగా దెబ్బ తిన్నాయి. విద్యుత్, మంచినీరు, రోడ్లు దారుణంగా దెబ్బతిని రాకపోకలకు అంతరాయం కలిగింది.



# నేనే ప్రిగోజిన్ స్థానంలో ఉంటే..

## వాగ్నర్ బాస్ గురించి బైడెన్ ఆసక్తికర వ్యాఖ్యలు

**వాషింగ్టన్, జులై 15:** వాగ్నర్ గ్రూప్ అధినేత ప్రిగోజిన్ భవితవ్యంపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తనదైన శైలిలో స్పందించారు. ఆయనపై విషప్రయోగం జరగొచ్చేమోనంటూ వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ప్రిగోజిన్ చేసిన తిరుగుబాటు, ఆ తర్వాత పరిణామాలను ఉద్దేశించి బైడెన్ ఈ విధంగా స్పందించారు. 'ప్రిగోజిన్ ఎక్కడున్నారో అమెరికాకు తెలీదు. అతడి స్థానంలో నేనుంటే..నేను తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉంటాను. నా మెనూపై ఓ కన్నేసి ఉంచుతాను' అంటూ ప్రిగోజిన్‌పై విష ప్రయోగం జరగొచ్చేమోనన్న సందేహాన్ని వ్యక్తం చేశారు. ఇక సరదా మాటలన్నీ పక్కన పెడితే, రష్యాలో ప్రిగోజిన్ భవిష్యత్తు ఏంటో ఎవరికీ కచ్చితంగా తెలియదని నేను భావిస్తున్నాను అని కూడా అన్నారు. రష్యా సైన్యంతో కలిసి ఉక్రెయిన్ యుద్ధంలో పోరాడుతోన్న వాగ్నార్ గ్రూప్, జూన్ 24న తిరుగుబాటుకు దిగిన విషయం విదితమే. దానిలో భాగంగా రొస్తోవ్-ఆన్-డాన్ నగరంలోని రష్యా సైనిక కార్యాలయాన్ని ఆధీనంలోకి తీసుకుంది. మాస్కోలోని సైనిక నాయకత్వాన్ని కూలదోసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. బెలారస్ అధ్యక్షుడు లుకషెంకో మధ్యవర్తిత్వంతో ఈ తిరుగుబాటు ఆగిపోయింది. దీని తర్వాత రష్యా అధ్యక్షుడు పుతిన్-ప్రిగోజిన్ మధ్య చర్చలు జరిగాయి. తర్వాత పుతిన్ మాట్లాడుతూ, వాగ్నర్ పిఎంసి అనేది లేదు. మా చట్టాలు ప్రైవేట్ సైన్యాలకు అనుమతి ఇవ్వవు. వాస్తవానికి వాగ్నర్ గ్రూప్ ఉంది. కానీ చట్టం దృష్టిలో మాత్రం అటువంటి సంస్థ లేదు. దీనిని చట్టపరంచేయడం ఓ ప్రత్యేకమైన విషయం. ఆ విషయాన్ని స్టేట్ డూమా చర్చించాల్సి ఉంటుంది అని పేర్కొన్నారు. అలాగే వాగ్నర్ బాధ్యతల నుంచి ప్రిగోజిన్‌ను పక్కనపెట్టినట్లు తెలుస్తోంది. మరోవైపు ప్రిగోజిన్‌పై విష ప్రయోగం జరగొచ్చని గతంలోనూ ఊహాగానాలు వినిపించాయి. ఈ మధ్య పుతిన్‌ను ఎదిరించిన ప్రతిపక్ష నేత అలెక్సీ నవానీ సహా కొందరిపై విషప్రయోగం జరిగినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే బైడెన్ దీనిపై స్పందించారు.



# హిమాచల్‌కు మరో రూ.180 కోట్ల సాయం

**న్యూఢిల్లీ,జులై 15:** వరదలతో అతలాకుతలమైన హిమాచల్ ప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం మరోసారి ఆర్థిక సాయం అందించింది. రాష్ట్రం వరద ప్రభావం నుంచి కోలుకోవడానికి రెండో విడత సహాయ నిధిని ముందస్తుగా విడుదల చేసేందుకు కేంద్ర మంత్రి అమిత్ షా ఆమోదం తెలిపారు. రూ.180.40 కోట్లకు ఎస్‌డిఆర్‌ఎఫ్‌కి కేటాయించారు. వరద బాధితులను ఆదుకోవాలనే ఉద్దేశంతో కేంద్రం హిమాచల్ ఎస్‌డిఆర్‌ఎఫ్‌కి 2023-24 సంవత్సరంలో విడుదల చేయాల్సిన సహాయ నిధిని ముందుగా విడుదల చేయనున్నట్లు అధికారిక ప్రకటనలో వెల్లడించారు. ఇప్పటికే జులై 10న మొదట విడత కింద రూ.180.40 కోట్లను విడుదల చేసింది. రెండో విడతలో మరో రూ.180.40 కోట్లను విడుదల చేసేందుకు మంత్రి ఆమోదం తెలిపారు.

హిమాచల్ ప్రదేశ్‌లో ఇటీవల భారీ వర్షాలకు భీకర వరదలు సంభవించిన విషయం విదితమే. దీంతో రాష్ట్రాన్ని ఆదుకునేందుకు కేంద్రం ముందుకొచ్చింది. ఎన్డీఆర్‌ఎఫ్ బలగాలతో పాటు బాధితులను తరలించేందుకు ఒక పారా ఎస్‌ఎఫ్‌తో పాటు 205 ఆర్మీ ఏవియేషన్ స్క్వాడ్రన్లను అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. వీటిలో రెండు ఎంఐ-17వి5 హెలికాప్టర్‌లను బాధితులను తరలించేందుకు పనిచేస్తున్నాయి.

# ఆస్ట్రేలియాలో దారుణం

## భారతీయ విద్యార్థిపై ఇనుపరాడ్లతో దాడి

**మెల్‌బోర్న్, జులై 15:** ఖలిస్తానీ తీవ్రవాదాన్ని వ్యతిరేకించే ఓ భారతీయ విద్యార్థిపై ఆస్ట్రేలియాలో దాడి జరిగింది. అతడిని ఖలిస్తానీ మద్దతుదారులు ఇనుపరాడ్లతో కొట్టి తీవ్రంగా గాయపరిచారు. సిడ్నీ నగరంలోని మేరీలాండ్‌లో ఈ ఘటన జరిగింది. భారతీయ విద్యార్థి తన వాహనంలో బయటకు వెళ్లేందుకు సిద్ధమవుతుండగా అయిదుగురు ఖలిస్థానీ వాదులు యువకుడిని చుట్టుముట్టారు. కారులో ఉన్న అతడి దవడపై ఇనుపరాడ్డుతో పొడిచాడు. ఈ లోపు మరికొందరు వాహనం తలుపు తెరిచి విద్యార్థిని బయటకు లాగి కింద పడేసి ఇనుపరాడ్లతో ఇష్టారీతిన దాడి చేశారు. ఖలిస్థానీ ఉద్యమాన్ని వ్యతిరేకిస్తే ఇలాగే జరుగుతుందని అతడికి వార్నింగ్ ఇచ్చారు. ఈ ఘటనను ఓ గుణపాఠంగా భావించాలని యువకుడికి సూచించిన వారు అతడి తీరు మారకపోతే ఇలాంటి గుణపాఠాలు మరిన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. యువకుడికి తల, చేతులు, కాళ్లపై తీవ్ర గాయాలు కావడంతో అతడు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కేసు నమోదు చేసుకున్న న్యూసౌత్ వేల్స్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. కాగా, మేరీలాండ్ ఎంపి ఈ ఘటనను ఖండించారు. తమ ప్రాంతంలో హింసాత్మక చర్యలకు స్థానం లేదని వ్యాఖ్యానించారు.

# అధ్యక్ష భవనానికి తెగిన వేలు పార్సిల్, ఫ్రాన్స్‌లో కలకలం



**పారిస్, జులై 15:** ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ అధికారిక నివాసం ఎలిసీ ప్యాలెస్‌లో 'తెగిన వేలు'తో ఉన్న ప్యాకేజీ కలకలం సృష్టించింది. ఈ వారం ఆరంభంలో అధ్యక్ష భవనానికి వచ్చిన ఓ ప్యాకేజీలో ఈ వేలును సిబ్బంది గుర్తించినట్లు తెలుస్తోంది. ఈ ఘటనను పారిస్ ప్రాసి క్యూ టర్ అధికారి తాజాగా ధ్రువీకరించినట్లు వెల్ల డించాయి. దీనిపై అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ వేలు.. ప్యాకేజీని పంపించిన వ్యక్తిదే అయి ఉంటుందని ప్రాసిక్యూటర్ అధికారి అనుమానిస్తున్నట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. అతడి మానసిక స్థితి సరిగా లేకపోయి ఉండొచ్చని భావిస్తున్నట్లు తెలిసింది. ఈ వార్తలపై ఎలిసీ ప్యాలెస్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఇటీవల ఫ్రాన్స్‌లో పెద్ద ఎత్తున అల్లర్లు చోటు చేసుకున్న కొద్ది రోజులకే అధ్యక్ష భవనానికి ఇలా తెగిన వేలితో బెదిరింపులు రావడం విశేషం. గత నెల పోలీసుల కాల్పుల్లో ఓ 17 యేళ్ల యువకుడు మృతి చెందడటంతో పెద్ద ఎత్తున అల్లర్లు చోటు చేసుకున్న విషయం విదితమే.


వేలాది మంది ఆందోళనకారులు కొన్ని వారాల పాటు రోడ్లపై చేపట్టిన నిరసనలు హింసా త్మకంగా మారాయి. పలు ప్రభుత్వ భవనాలు, వాహనాలకు ధ్వంసం చేశారు. ఈ క్రమంలో పోలీసులు, నిర సనకారుల మధ్య జరిగిన ఘర్షణల్లో పలువురు గాయ పడ్డారు. దీంతో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యు యేల్ మెక్రాన్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి పరిస్థి తులను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. ఆందోళ నకారులు శాంతించాలని పిలుపు నిచ్చారు.

# విద్యార్థినిని తాకింది 10 సెకన్లేనంటూ నిర్దోషిగా తేల్చిన కోర్టు!

**రోమ్, జులై 15:** విద్యార్థినిపై లైంగిక వేధింపులకు సంబంధించిన కేసులో ఇటలీలోని ఓ కోర్టు ఇచ్చిన తీర్పు అందర్నీ నివ్వెరపర్చింది. ఈ కేసులో నిందితుడు కేవలం 10 సెకన్ల కంటే తక్కువ సమయమే ఆ విద్యార్థినిని తాకడని పేర్కొంటూ అతడిని నిర్దోషిగా తేల్చింది. దీంతో ఈ తీర్పుపై పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళితే..రోమ్‌కు చెందిన ఓ 17 యేళ్ల విద్యార్థిని స్థానిక ప్రైవేట్ స్కూల్లో చదువుతోంది. ఈ స్కూల్లో కేర్‌టేకర్‌గా పనిచేస్తున్న 66 యేళ్ల ఆంటోనియో అవోలా తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని గతేడాది ఏప్రిల్‌లో ఫిర్యాదు చేసింది. ఆ రోజు తాను స్నేహితురాలితో కలిసి స్కూల్లో మెట్లెక్కుతుండగా, కేర్‌టేకర్ తనతో అస భ్యంగా ప్రవర్తించాడని బాధితురాలు పేర్కొంది. తన వెనుక భాగంపై చేతులతో తడిమి, తన లోదుస్తులను కిందకు లాగేందుకు అతడు ప్రయ త్నించినట్లు తెలిపింది. ఆ తర్వాత తనను పైకెత్తాడని, తాను భయపడిపోవడంతో జోక్ చేశా నంటూ కేర్‌టేకర్ అక్కడి నుంచి వెళ్లిపోయాడని ఫిర్యాదులో పేర్కొంది. దీంతో పోలీసులు ఆంటోనియోపై కేసు నమోదు చేశారు. దీనిపై స్థానిక కోర్టులో విచారణ జరగ్గా, ఆ విద్యార్థినిని తాను తాకడం నిజమేనని అతడు అంగీకరించాడు. అయితే తాను సరదాగానే అలా చేశానని కోర్టుకు తెలిపాడు. వాదోపవాదాలు విన్న న్యాయస్థానం తాజాగా అతడిని నిర్దోషిగా తేలుస్తూ తీర్పు వెలువరించింది. ఈ సందర్భంగా కోర్టు చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి.'కామ వాంఛతో తాను ఈ పనిచేయలేదని, కేవలం సరదాగా చేసినట్లు నిందితుడు చెప్పిన వాదనను మేం అంగీకరిస్తున్నాం. బాలికను అతడు కేవలం 5 నుంచి 10 సెకన్ల లోపు మాత్రమే తాకాడు. నేరంగా పరిగణించడం అనాలోచితమంది.

# నివాసయోగ్యంకాని నగరాల్లో కరాచికి ఐదో ర్యాంకు

**కరాచి, జులై 15:** ప్రపంచంలో అత్యంత దయనీయంగాను, నివసించేందుకుఅనుకూలంగాలేని అధ్వాన్న నగరంగా కరాచీ నమోదయింది. ఇపుడు ప్రపంచంలో ఎవరూ కూడా ఈనగరంలో నివసించేందుకు ఇష్టపడరనిఎకనామిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ నివేదిక విడుదలచేసింది. 2023 గ్లోబల్ లివబులిటీ ఇండెక్స్ సూచీని ఈఐయు విడుదలచేసింది. ప్రపంచంలో 173 నగరాల్లో 169వ స్థానంలో కరాచీ ఉంది. కరోనా మహమ్మారి తర్వాత సాధారణ స్థితిని పునరుద్ధరించడానికి చేసిన ప్రయత్నాల ఆధారంగాచేసుకుని సుస్థిరత, ఆరోగ్యసంరక్షణ, సంస్కృతి, పర్యావరణ, విద్య,మౌలిక సదుపాయాలను పరిగణనలోనికి తీసుకని జీవన పరిస్థితులను అంచనావేస్తోంది. కరాచీలో వీటన్నింటి ఏర్పాటుల్లోను పరిస్థితులు అత్యంత దారుణంగా ఉన్నాయి. పాకిస్థాన్‌లోని కరాచీని ప్రపంచంలోని మొదటి ఐదు అత్యల్ప నివాసయోగ్యమైన పట్టణ కేంద్రాల్లో ఒకటిగా పరిగణిస్తున్నారు. లాగోస్, అల్జీర్స్, ట్రిపోలి, డమాస్కర్‌లు మాత్రమే కరాచి కింది ర్యాంక్‌లోఉన్నాయి. నివాసయోగ్యతను అంచనావేయడానికి 1-100 రేటింగ్స్‌ను నిర్ణయిస్తుంది ఇక్కడ ఒక పాయింట్ వస్తే భరించలేనిదిగాను, 100 రేటింగ్ వస్తే దానిని ఆదర్శమైనదిగాను ఎకనామిక్స్ ఇంటెలిజెన్స్‌యూనిట్‌పరిగణించింది. ఐదు అంశాల్లో కరాచీ నగరం 42.5 స్కోరును మాత్రమే సాధించింది. స్థిరత్వ సూచికలో 20 పాయింట్లు,ఆరోగ్యంసరక్షణలో 50, సంస్కృతిపర్యావరణంలో 38.7,విద్యలో 75,మౌలిక సదుపాయాల్లో 51.8 స్కోరుచేసింది. ఇది ఆదర్శం కంటే తక్కువ కావడంతో అతి తక్కువ నివాసయోగ్యమైన నగరాల్లో ఐదో ర్యాంకును దక్కించుకుంది. ఈఐయు సూచీలో కరాచి చరిత్రకూడా అంతగా లేదు.



# దేశంలోని 50శాతం ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు

**న్యూఢిల్లీ,జులై 15:** దేశంలో సుమారు సగం మంది ఎమ్మెల్యేలపై క్రిమినల్‌కేసులు ఉన్నాయని ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక ఎడిఆర్ ప్రకటించింది. 29 శాతం మంది ఎమ్మెల్యేలపై హత్య, అత్యాచారం వంటి తీవ్రమైన నేరాభియోగాలుకూడా ఉన్నాయి. సుమారు 44శాతంమందిప్రజాప్రతినిధులపై ఈక్రిమినల కేసులున్నట్లుఎడిఆర్ వివరించింది. దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల అసెంబ్లీల్లోని 4001 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఎన్నికల సమయంలో ఇచ్చిన అఫిడవిట్లను పరిశీలించి ఈ నివేదికను రూపొందించామని ఎడిఆర్ వెల్లడించింది. 1136 మంది ఎమ్మెల్యేలు తమపై అత్యంత తీవ్రమైన క్రిమినల్ కేసులున్నాయని వెల్లడించారు. హత్య, హత్యాయత్నం, కిడ్నాప్, మహిళలపైనేరాలు వంటి ఆరోపణలు వీరిపై ఉన్నాయి. అత్యధికంగా కేరళలో 70శాతంమంది మొత్తం 135 మంది ఎమ్మెల్యేల్లో 95 మంది సిట్టింగ్‌లపై క్రిమినల్‌కేసులున్నాయి. ఆ తర్వాత బీహార్‌లోని 242 మంది ఎమ్మెల్యేల్లో 161 మందిపై కేసులున్నట్లు తేలింది. అలాగే దేశరాజధాని ఢిల్లీలోని 70 మంది ఎమ్మెల్యేల్లో 44 మందిపై కేసులున్నాయి. మహారాష్ట్రలోని 284 మంది ఎమ్మెల్యేల్లో 175మందిపైనా, తెలంగాణలోని 118 మంది ఎమ్మెల్యేల్లో 72 మందిపైనా కేసులున్నట్లు ఎడిఆర్ వెల్లడించింది. తమిళనాడులోని 224 మందిలో 134 మంది క్రిమినల్‌కేసులు ఎదుర్కొంటున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని 403 మంది ఎమ్మెల్యేలకుగాను 155 మందిపై తీవ్రమైన క్రిమినల్‌కేసులున్నాయి. ఢిల్లీలో 53శాతం, బీహార్‌లో 50శాతం, మహారాష్ట్రలో 40శాతం, జార్ఖండ్‌లో 39శాతం, తెలంగాఈణలో 39శాతం సిట్టింగ్ ఎమ్మెల్యేలపై తీవ్రస్థాయి నేరాలతో అభియోగాలున్నాయి. దేశవ్యాప్తంగా 114 మంది ఎమ్మెల్యేలు మహిళలపై నేరాలకు పాల్పడినట్లు అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా 14 మందిపై అయితే అత్యాచారంచేసినట్లుగా కేసులున్నాయి. ఇక దేశంలోని అన్నిరాష్ట్రాల ఎమ్మెల్యేల ఆస్తులను పరిశీలిస్తే ఎమ్మెల్యేల సగటు ఆస్తి 13.63 కోట్లుగా ఉంది. అత్యధికంగాకర్ణాటకలో ఎమ్మెల్యేల సగటు ఆస్తి 64.39 కోట్లుగా ఉంటే తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో సగటున ఒక్కో ఎమ్మెల్యేకు 28.24 కోట్లు ఆస్తి ఉంది. అత్యల్పంగా త్రిపురలో ఎమ్మెల్యేల సగటు ఆస్తి 1.54కోట్లుగా ఉంది. మొత్తం 4001 మంది ఎమ్మెల్యేల్లో 88మంది బిలియనీర్లు వీరిలో ఒక్కొక్కరికి 100 కోట్లకుపైనే ఆస్తులున్నాయి. కర్ణాటకలో అత్యధికంగా 32 మంది బిలియనీర్ ఎమ్మెల్యేలున్నారు. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, మహారాష్ట్ర, హిమాచల్‌ప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్‌లలోనూ కొందరు ఎమ్మెల్యేల ఆస్తులు 100 కోట్లకుపైనే ఉన్నట్లు ఎడిఆర్ తన నివేదికల్లో స్పష్టంచేసింది.

మొత్తం ఎమ్మెల్యేల్లో 88 మంది బిలియనీర్లు

ADR Association for Democratic Reforms

కర్ణాటకలో 32 మంది బిలియనీర్ ఎమ్మెల్యేలు

ఎన్నికల అఫిడవిట్లు అధ్యయనంచేసిన ఎడిఆర్ నివేదిక

# శ్రీకాళహస్తి సిఐ అంజూయాదవ్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకోండి

## - డిజిపికి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య లేఖ

**అమరావతి, జూలై 15, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఒకవర్గం పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని, ఇటీవల చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తిలో కొట్టేసాయి అనే జనసేన నేతను సిఐ అంజూయాదవ్ నడిరోడ్డుపై చెంపలుపై కొట్టి అవమానించారని, తక్షణమై సిఐపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య రాష్ట్ర డిజిపికి ఫిర్యాదు చేస్తూ లేఖ పంపారు.. ప్రతిపక్ష నేతలను, కార్యర్తలను టార్గెట్ చేసి వారిని చిత్రహింసలకు గురిచేస్తూ దోషులను మాత్రంఫ్రీగా వదిలిపెడతున్నారని పేర్కొన్నారు. మందికొంత మంది పోలీసులు ప్రజలపై దాడులు చేస్తూ చట్టఉల్లంఘనలకు పాల్పడుతున్నారని ఫిర్యాదు చేశారు.. శ్రీకాళహస్తిలో సిఐ అంజూయాదవ్ జనసేన నేత సాయిని చెంపలుపై కొట్టి అవమానించటమే కాకుండా అతని కాలర్ పట్టుకుని పోలీసుస్టేషన్‌కు లాక్కెళ్లారని అన్నారు. అధికార పార్టీ నేతల ఆదేశాలకు అనుగుణంగా అంజూయాదవ్ గతంలోనూ దురుసుగా ప్రవర్తించిన సంఘటనలు ఉన్నాయన్నారు. 2022 సెప్టెంబర్‌లోధనలక్ష్మి అనే మహిళపై సైతం అంజూయాదవ్ తన జులుం ప్రదర్శించటం జరిగిందన్నారు. అపుడు అంజూయాదవ్ దాడిలో గాయపడిన మహిళ ధనలక్ష్మి ఆసుపత్రి పాలైందని కూడ తెలిపారు.. ఇలాంటి పోలీసులు దురుసు ప్రవర్తనతో రాష్ట్రంలో పోలీసుల ప్రతిష్ట రోజురోజుకీ దిగజారుతోందన్నారు.



అంజూయాదవ్ వంటి పోలీసుల ప్రవర్తనతో పౌరులకు రాజ్యాంగంలోప్రసాదించిన ప్రాథమిక హక్కులను భంగం కలుగుతోందని పేర్కొన్నారు. అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్న సిఐ అంజూయాదవ్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, తమరు తీసుకునే సత్వరచర్యలు మాత్రమే పోలీసుల ప్రతిష్టను కాపాడుతాయని వర్ల రామయ్య లేఖలోపేర్కొన్నారు.



# దేశీయ గోజాతుల అభివృద్ధి సత్ఫలితాలు

## - సరోగసీ విధానం ద్వారా జన్మించిన దూడకు పాలు పట్టించిన ప్రభుత్వ సిఎస్ డాక్టర్ జవహర్‌రెడ్డి

**తిరుమల,జులై 15ప్రభాతవార్తప్రతినిధి:** ఉత్తరభారతదేశం నుండి తీసుకువచ్చిన మేలుజాతి దేశీయ గోజాతుల అభివృద్ధికి తిరుమల తిరుపతి దేవస్థానం చేపట్టిన చర్యలు సత్ఫలితాలనిస్తున్నట్లు రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి తెలిపారు. ప్రత్యేక సాంకేతికతతో టిటిడి ఎస్వీగోశాల,ఎస్వీపశువైద్యవిశ్వవిద్యాలయం సంయుక్తంగా పిండమార్పిడి చేసి దేశీయ గోజాతులైన సాహివాల్, కాంక్రీజ్,ఘిర్ మేలుజాతి ఆవుల్లో ప్రస్తుతం జన్మించిన ఆరు దూడల్లో ఒకటిమాత్రమే మగదూడ అన్నారు. సరోగసీ విధానం ద్వారా 90శాతం ఆడదూడలే జన్మిస్తాయని చెప్పారు.ఇదే విధారం ద్వారా గర్భందాల్చిన 13 ఆవులు త్వరలో దూడలకు జన్మనివ్వబోతున్నాయన్నారు. తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి దేశీయ పాలతో కైంకర్యాలు, ప్రసాదాలు తయారుచేయడానికి కూడా చేపట్టిన ఈ ప్రయోగం స్వామివారి ఆశీస్సులతో సత్ఫలితాలనిస్తోందని డాక్టర్ జవహర్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. దేశవాళీ గోజాతుల సంరక్షణ, అభివృద్ధి కోసం శ్రీవేంకటేశ్వర పశువైద్యవిశ్వవిద్యాలయంతో కలసి టిటిడి చేపట్టిన ఈ ప్రాజెక్టు మంచి ఫలితాల దిశగా వెళుతోందని అన్నారు.శనివారం రాత్రి తిరుపతికి వచ్చిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్వీగోశాలను సందర్శించారు. ఇక్కడ ఇటీవల సరోగసీ ద్వారా సాహివాల్‌కు జన్మించిన దూడలను బిడ్డలవలే దగ్గరకు తీసుకుని నిమిరారు. స్వయంగా పాలు పట్టించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, ఎస్వీ పశువైద్యవిశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పద్మనాభరెడ్డి, టిటిడి గోసంరక్షణట్రస్ట్ సభ్యుడు రామ్‌సునీల్‌రెడ్డి, గోశాల డైరెక్టర్ డాక్టర్ హరినాథరెడ్డి, డిప్యూటీ ఇఒ గోవిందరాజన్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి తిరుచానూరుకు చేరుకుని పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు.

# కందుకూరు నియోజకవర్గంలోకి ప్రవేశించిన యువగళం పాదయాత్ర

**కందుకూరువ్రలేటివారిపాలెం(నెల్లూరు) జూలై 15, ప్రభాతవార్త:** తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర శనివారం సాయంత్రం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కందుకూరు నియోజకవర్గం లోకి ప్రవేశించింది. లింగసముద్రం మండలం రాళ్లపాడు ప్రాజెక్టు సమీపంలోని కొత్తపేట వద్ద ప్రజలు యువనాయకుడికి అపూర్వ స్వాగతం పలికారు.కందుకూరు తెదేపా ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఘనంగా స్వాగతం పలికారు. ఉమ్మడి ప్రకాశం నేతలు బారీగాస్వాగతించారు. సీనియర్‌నేతలు దివి శివరామ్,పోతుల రామారావు, ఇంటూరి రాజేష్, దామచర్ల జనార్దన్,నూకసాని బాలాజి,గొట్టిపాటి రవి, ఎం.ఎం కొండయ్య, ముత్తమల అశోక్‌రెడ్డి, బిఎన్ విజయకుమార్ తదితరులు నాయకులు లోకేష్‌ను సాదరంగా ఆహ్వానించారు.బారీగా జనం తరలి వచ్చారు. దారిపోడువునా కటౌట్లు, ఫ్లెక్సీలు,స్వాగత ద్వారాలు ఏర్పాటుచేశారు. బాణాసంచాలు, గజమాలలు, మంగళవాయిద్యాలు, డప్పువాయిదాల్యలతో ప్రజలు నీరాజనలు పలికారు.చీమలపెంట గ్రామస్తులు లోకేష్‌ను కలిసి రాళ్లపాడు ఎడమ కాలువ పొడిగించాలన్నారు. తద్వారా 10గ్రామాలకు సాగునీటి సౌకర్యం కలుగుతుందతన్నారు. అదికారంలోకి వచ్చిన వెంటనే తగిన చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో చుండి, పోలినేనిచెరువు, వలేటివారిపాలెం తదితర గ్రామాల టీడీపీ కార్యకర్తలు పలు వాహనాలలో తరలివెళ్లి పాద యాత్రకు సంఘీబావం తెలిపారు. మండలపార్టీఅధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, మండల కోశాధికారి చెరువుపల్లి సాంబయ్య, పోలినేనిచెరువు పార్టీ అధ్యక్షుడు శనివారం మాల్యాద్రిరెడ్డి,కూనిపాలెం సర్పంచ్ నవులూరి రాజారమేష్,సీనియర్ నేతలు తాటికొండ వెంకటరమణయ్య, చెంచునాయుడు తదితరుల ఆధ్వర్యంలో తెదేపా కార్యకర్తలు తరలివెళ్లారు.

# జగ్గయ్యపేట మున్సిపల్ కార్యాలయ ప్రహారీ ఆక్రమణ

## మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన టిడిపి కౌన్సిలర్లు

**జగ్గయ్యపేట, జూలై 15, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ కార్యాలయ ప్రహారీగోడను కూల్చి బడ్డీకొట్టు ఏర్పాటుచేసిన సంఘటనలో మున్సిపల్ అధికారులు చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోవటంలేదని తెలుగుదేశం పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు ప్రశ్నించారు. శనివారం ఈమేరకు మున్సిపల్ కమిషనర్ సిహెచ్ మల్లేశ్వరరావుకు లిఃత పూరకంగా ఫిర్యాదు అందజేశారు. అనంతరం కౌన్సిలరుల కన్నెబోయిన రామలక్ష్మి, పేరం సైదేశ్వరరావు, నకిరికంటి వెంకట్, గొట్టె నాగరాజు, ఇర్రి నరసింహారావు మాట్లాడుతూ పాత మున్సిపల్ కార్యాలయ గోడను రెండోసారి మరికొంత కూల్చి బడ్డీకొట్టు ఏర్పాటుచేసుకున్న వారిపై టౌన్‌ప్లానింగ్ అధికారులు ఎందుకు స్పందించలేదు, ఆక్రమిత బడ్డీని తొలగించకుండా ఎందుకు తాత్సారం చేస్తున్నారంటూ ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్థిని ధ్వంసం చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చెయ్యాలని కమిషనర్‌ను కోరారు. కాగా దాదాపు రెండు నెలల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు ప్రహారీగోడ కూల్చి బడ్డీని ఏర్పాటుచేసిన సంఘటనపై మున్సిపల్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు అప్పటి ఇన్‌ఛార్జి కమిషనర్ అయిన డిఇఇ ఉలిసి శివకోటేశ్వరరావు తెలిపారు. అయితే శనివారం పట్టణ ఎస్ఐ బివి రామారావును ఈవిషయమై ప్రభాతవార్త ప్రశ్నించగా బడ్డీకొట్టును తొలగించేందుకు పోలీసు సిబ్బందిని పంపాలని కోరుతూ మాత్రమే లేఖ ఇచ్చారని, గోడ కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయలేదన్నారు. పైగా గతంలో ఇచ్చిన లేఖను అప్పుడే మున్సిపల్ అధికారులు వెనక్కుతీసుకున్నారన్నారు.



తొలిసారి గోడ కూల్చిన సంఘటనలో ఇన్‌ఛార్జి కమిషనర్ శివకోటేశ్వరరావు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుపై తదనంతర చర్యలపై మౌనం వహించటం వలన తిరిగి మళ్ళీ బడ్డీకొట్టును ఆక్రమిత కార్యాలయ స్థలంలో ఏర్పాటుచేశారని పబ్లిక్‌గా ఈవిధంగా మున్సిపల్ కార్యాలయాన్ని ఆక్రమించినా ఎందుకు ఉపేక్షిస్తున్నారని తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు ప్రశ్నిస్తుండగా అధికార వైఎస్ఆర్‌సిపి నాయకులు గాని, మున్సిపల్ పాలకపక్ష సభ్యులు గాని పెదవి విప్పలేదు. ప్రస్తుత కమిషనర్ మల్లేశ్వరరావును ప్రశ్నించగా గోడ కూలి్చ బడ్డీకొట్టు పెట్టారని, బడ్డీని తొలగించేందుకు పోలీసుల సహకారం కావాలని రెండు అంశాలతో తాజాగా పోలీసులకు ఫిర్యాదుచేసినట్లు తెలిపారు. ఖాళీగావున్న ప్రభుత్వ స్థలాలను ఆక్రమించటం సహజం కాగా మరొక అడుగు ముందుకు వేసి నేరుగా మున్సిపల్ కార్యాలయ గోడను కూల్చిమరీ ఆక్రమించటం ద్వారా అధికారపార్టీ వారి నిర్లిప్తవైఖరిపై పట్టణంలో చర్చజరుగుతోంది. తాము కూడా మున్సిపల్ కార్యాలయం ఆవరణలో బడ్డీకొట్లు పెట్టుకుంటామని తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు చేస్తున్న వ్యాఖ్యానాలకు అధికార వైఎస్ఆర్‌సిపి నాయకులు ఎలా స్పందిస్తారనేది చూడాల్సివుంది మరి !

# తెలుగు రాష్ట్రాలతో పాటు జాతీయ స్థాయిలో రైల్వే డిఆర్ఎం నియామకం

## - గుంతకల్లు రైల్వే డిఆర్‌ఎంగా మనీష్ అగర్వాల్

**గుంతకల్లు రైల్వే, జులై 15 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలతో సహా, జాతీయ స్థాయిలో దేశ వ్యాప్తంగా భారీగా డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం)లను నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం పంపిన ఫైల్‌ను రాష్ట్రపతి ద్రౌపతి ము ర్ము ఆమోద ముద్ర వేశారు. దీంతో రైల్వే బోర్డు ఎస్టాబ్లిష్‌మెంట్ ప్రత్యేక సంచాలకులు శనివారం సాయంత్రం డిఆర్ఎంలుగా నియమితులైన 35 మందికి సంబంధించిన పోస్టింగ్ ఉత్తర్వులను జారీ చేశారు. తెలుగు రాష్ట్రాలకు నియిమతులైన డిఆర్ఎంలు.. గుంతకల్లు డిఆర్ఎంగా ప్రస్తుతం గోరఖ్‌పూర్‌లోనినార్త్ ఈస్టన్ రైల్వే మెకానికల్ క్యాడర్‌లో చీఫ్ రోలింగ్ స్టాక్ ఇంజినీర్‌గా పని చేస్తున్న మనిష్ అగర్వాల్‌ను నియమించగా, విజయవాడ డిఆర్ఎంగా పశ్చిమ రైల్వేలో ఐఆర్‌టిఎస్ అధికారిగా పని చేస్తున్న నరేంద్ర ఆనందరావు పాటిల్‌ను నియమించారు. సెంట్రల్ రైల్వేలో పని చేస్తున్న మరో మెకానికల్ క్యాడర్ అధికారి సౌరభ్ ప్రసాద్‌ను విశాఖపట్నం డిఆర్ఎంగా నియమించారు. ఆగ్నేయ రైల్వేలో ఇంజినీరింగ్ క ఆ్యడర్‌కు చెందిన బర్దేష్‌కుమార్ జైన్‌ను సికింద్రాబాద్ డిఆర్ఎంగాను, సైత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే ఐఆర్ఎస్ఈఈ అధికారిగా పనిచేస్తున్న లోకేష్ వైష్ణవ్‌ను హైదరాబాద్ డిఆర్ఎంలుగా నియమించారు. దక్షిణ మధ్య రైల్వే ఇంజినీరింగ్‌క్యాడర్‌లో పని చేస్తున్న ఈర్య భూ క్యా విశ్వనాథ్‌ను చెన్నై డిఆర్ఎంగాను వీరితోపాటు మరో 29 మందిని కలిపి మొత్తం 35 మంది డిఆర్ఎం ఆయా డివిజన్లకు నియమించారు.



గుంతకల్లు డిఆర్ఎంగా నియమితులైన మనీష్ అగర్వాల్ నేపథ్యం :

గుంతకల్లు రైల్వే డివిజన్‌కు డార్ఎంగా నియమితులైన మనీష్ అగర్వాల్, యూనియన్ పబ్లిక్ సర్వీస్ క మిషన్ జాతీయ స్థాయిలో నిర్వహించే స్పెషల్ క్లాస్ స్పెషల్ క్లాస్ రైల్వే అప్రెంటీస్ 1992వ బ్యాచ్ ద్వారా ఎంపికై, బీహార్‌లోని ఇండియన్ రైల్వే ఇని స్టిట్యూట్ ఆఫ్ మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో శిక్షణ పొదంఆరు. అనంతరం ఎఎంఇ, డిఎంఇలుగా దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో మౌలాలి, ఖాజీ పేటతో సహా వివిధ ప్రాంతాలలో పనిచేశారు. ప్రస్తుం గోరఖ్‌పూర్‌లోని నార్త్ ఈస్ట్రన్ రైల్వే జోన్‌లో చీఫ్ రోలింగ్ స్టాక్ ఇంజినీర్‌గా పనిచేస్తూ గుంతకల్లు డివిజన్‌కు డీఆర్ఎంగా నియిమతులైయ్యారు.

# విజయవాడ డివిజన్‌లో పలు రైళ్లు రద్దు

**విజయవాడ,జూలై 15,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ డివిజన్ పరిధిలో భద్రతా పనులు కారణంగా దక్షిణ మధ్య రైల్వే అధికారులు పలు ట్రెయిన్లను రద్దు చేసినట్లు వెల్లడించారు.ఈ నెల 17వ నుంచి 23 వరకు కాకినాడ- విశాఖ ఫ్యాసింజర్ స్పెషల్ ట్రైన్ రద్దు చేసారు. ఈ నెల 17 నుంచి 23 వరకు రాజమండ్రి- విశాఖ ప్యాసింజిరద్దు అయింది.ఈ నెల 23వరు విశాఖ- విజయవాడ ఉదయ్ ఎక్స్‌ప్రెస్ రద్దు చేసినట్లు తెలిపారు.ఈ నెల 18,21,22న దన్‌బాద్- అలెపీ బోకారో ఎక్స్‌ప్రెస్ దారి మళ్ళించనున్నట్లు తెలిపారు.ఈ నెల 21 టాటానగర్-ఎస్ఎంవీ బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ దారి మళ్ళింపు దారి మళ్ళించినట్లు తెలిపారు.మొత్తం 12రైళ్ళను రద్దు చేసారు.జ4 రైళ్ళను దారి మళ్ళించారు.మరో రెండు రైళ్ళను పాక్షికంగా దారి మళ్ళించినట్లు దక్షణి మధ్య రైల్వే అధికారులు తెలిపారు.విజయవాడ - బిట్రగుంట రైలు ఈ నెల 16 నుంచి 22 వరకు రద్దయిందివ.బిట్రగుంట- విజయవాడ మధ్య రైలు ఈ నెల 17నుంచి 23 వరకు రద్దు చేసారు.బిట్రగుంట నుంచి ఎంజీఆర్ చెన్నయి సెంట్రల్ రైల్వే ఈ నెల 17 నుంచి 23వ తేదివరకు రద్దు చేసారు.ఎంజీఆర్ చెన్నయి - బిట్రగుంట రైలు ఈ నెల 17నుంచి 23వ తేది వరకు పనిచేయదు. రాజమండ్రి-విశాఖ రైలు ఈ నెల17 నుంచి 23 వరకు రద్దు చేసారు. కాకినాడ పోర్టు నుంచి విశాఖపట్టణం రైలు ఈ నెల 17నుంచి 23వ తేది వరకు రద్దు అయింది. విజయవాడ - విశాఖ పట్టణం రైలు ఈ నెల17 నుంచి 23వతేది వరకు రద్దయింది.

# శనిత్రయోదశి సందర్భంగా శనీశ్వరునికి విశేషాభిషేకాలు

**శ్రీకాళహస్తి, జూలై 15 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది.శనిత్రయోదశి సందర్భంగా తమిళనాడు,కర్నాటకల నుంచి తండోపతండాలుగా జనం కదలి వచ్చారు. శనీశ్వరునికి పూజలు జరిపించారు. అంతేకాక ముక్కోటి దేవతలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్ల దర్శనానికి భక్తులు నిరీక్షించారు. ఇక్కడకు వచ్చిన భక్తులకు దర్శనాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు, మరో వైపు దర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షించారు. సమయ పాలనను పాటిస్తూదర్శనాలు కల్పించారు. సుమారు 30 వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు అంచనా. ఈ నేపధ్యంలో తమిళ ణాడు, కర్నాటకల సరిహద్దుల్లో ఉన్న దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం భక్త జనంతో కిటకిట లాడింది'. శని త్రయోదశి సందర్భంగా ఆలయంలోని శనీశ్వరునికి షోడసాభిషేకాలు ముఖ్యంగా తైలాభిషేకం, నువ్వులు సమర్పించుటకు భక్తులు గంటల కొద్ది నిరీక్షించారు. కలియుగ దైవమైన వెంకటేశ్వరస్వామిని దర్శించుకునే భక్తులు సమీపంలోని శాంతి సౌఖ్యాల్ని అందించే ముక్కంటీశుని దర్శనానికి తరలి వస్తున్నారు.తిరుమలేశుని సన్నిధికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం కావటంతో సమీపంలోని ముక్కంటీశుని దర్శనానికి విచ్చేస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఓ సతీష్ మాలిక్, లోకేష్‌రెడ్డి , టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, వెంకటముని వారి సహచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరునికి విశేషంగాషోఢసాభిషేకాలు నిర్వహించారు. దక్షిణభారత దేశంలో ఎక్కడా లేని విధంగా వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసినదివ్యక్షేత్రంలో శనీశ్వరుడు విగ్రహా రూపంలో వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఈ నేపధ్యంలో శనీశ్వరునికి షోఢసాభిషేకాలు అందించారు. ఈ ఆలయం వద్ద భక్తుల తాకిడి అధికంగా కనబడింది. అయితే దళారుల ఆట కట్టించుటకు అధికారులుసిసి కెమెరాలను పరిగణలోకి తతీసుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తులు పెరిగితే సన్నిధివీధి అంతా సందడే సందడిగా మారుతుంది. శనివారం సన్నిధివీధిలో అడుగు తీసి అడుగువేసే పరిస్తితి లేదు.ఇక కార్ల పార్కింగ్‌లోనే దళారుల హవా సాగింది. ఆలయంలో దళారుల దందాకు రక రకాల నిబంధనలున్నా ఆచరణలో అమలు జరగటం లేదు. దాంతో దళారుల వ్యాపారం విచ్చల విడిగా సాగింది. మరో వైపు కొందరు వ్యాపారులు తమ ప్రతిభనుచూపి భక్తులను బురిడి కొట్టించారు. ఇక్కడ ఒరెగ్యూలర్ ఇఓ లేకపోవటంతో పరిపాలన రోజు రోజుకు అస్తవ్యస్తంగా మారుతుంది. మూడు రోజులుగా అందుబాటులో ఇఓ లేరు, ఆయన 7 జిల్లాలకు అధికారి కావటంతో ఇక్కడ పరిపాలనపై పట్టు సాధించలేక పోతున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయ పాలనలో చోటు చేసుకుంటున్న లోపాలను స్థానిక నాయకుడు పట్టించుకునే పరిస్థితిలో లేదు. మరి ఆ భోళాశంకరుని దయ ఎప్పుడు కల్గుతుందో ఏమో చూడాలి.



# ఒక్కచోట కూడా ఎమ్మెల్యేగా గెలవని పవన్‌కళ్యాణ్

## నీది సిఎంను విమర్శించే స్థాయి కాదు - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

**వెంకటగిరి, జులై 15, ప్రభాతవార్త:** జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ ఒక్కచోట కూడా గెలవలేని అతను సీఎం జగన్మోహన్‌రెడ్డిని విమర్శించే స్థాయి లేదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి తెలిపారు. ఈ నెల 21వ తేది సీఎం జగన్మోహన్‌రెడ్డి వెంకటగిరికి వస్తున్న సందర్భంగా వెంకటగిరిలోని ఎస్ఎల్ఆర్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిలతో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు పవన్‌కళ్యాణ్‌ను ఛీ కొడుతున్నట్లు విమర్శించారు. 175 నియోజకవర్గాల నుండి ఆయన పోటీ చేసినా ఒక చోట కూడా గెలవలేరని తెలిపారు. వాలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శంగా ఉంటే ఆయన వీరిని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ కుటుంబాన్ని నాశనం చేశాడని విమర్శించారు. మామకు వెన్నుపోటు పొడిచి సీఎం అయ్యాడు అని తెలిపారు. 175 నియోజకవర్గాల్లో వైసీపీ విజయం సాధిస్తుందని తెలిపారు. నేదురుమల్లి కుటుంబం క్రమశిక్షణకు మారు పేరని తెలిపారు. రామ్‌కుమార్‌రెడ్డి తండ్రి సీఎంగా, తల్లి మంత్రిగా పని చేసి రాష్ట్రంలో ఎంతో మంచి పేరు తెచ్చుకున్నట్లు చెప్పారు. వారు ఉన్న పార్టీలో క్రమశిక్షణ కలిగిన నేతలుగా గుర్తింపు ఉందన్నారు. రామ్‌కుమార్‌రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని తెలిపారు. అందరూ వివాదాలను పక్కకు పెట్టి పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి సభను అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని తెలిపారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ పార్టీ టిక్కెట్ ఇచ్చి అందరం అఖండ మెజారిటీతో ఆనం రామనారాయణరెడ్డిని గెలిపిస్తే ఆయన అందరినీ మోసం చేశారని తెలిపారు. ఈ నెల 21వ తేది సీఎం జగన్మోహన్‌రెడ్డి వెంకటగిరి వస్తున్న సందర్భంగా అందరికీ మేలు చేస్తారని తెలిపారు. 2024 సంవత్సరంలో జరగబోవు ఎన్నికల్లో వైసీపీని అఖండ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు. ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ చేయగలిగింది రామ్‌కుమార్‌రెడ్డి చెబుతారని ముక్కుసూటి మనస్తత్వం కలిగిన వ్యక్తి అని తెలిపారు. నన్ను ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీలో పెట్టి గెలిపించారని చెప్పారు.



సమావేశంలో ఎమ్మెల్యేలు సంజీవయ్య ఆదిమూలం, ఎమ్మెల్సీలు బల్లి కళ్యాణచక్రవర్తి, మురళీధర్, రఘురాం, చిత్తూరు జెడ్పీ చైర్మన్ వాసు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ శారద, మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నక్క వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ గంగాధర్, ఎంపీపీ తనూజరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాశీ యాత్రికులకు టికెట్ ధరకే ప్రత్యేక రైలు బోగీలు ఏర్పాటు చేయాలి

**విజయవాడ, జులై 15, ప్రభాతువార్త' :** తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ కాశీ యాత్రీకులకు రైల్వే టికెట్ ధరకే ప్రత్యేక భోగీలు ఏర్పాటు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీని కోరుతూ శ్రీ ఆది శంకరాచార్య గోసేవా ట్రస్ట్ విజయవాడ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు శ్రీ కంఠ ఋష్యాశ్రమం వ్యవస్థాపకులు శ్రీకంఠ బాబాజీ పుల్లేటికుర్తి మాధవ రామ కామేశ్వర శర్మ మీడియా సమావేశంలో తెలిపారు. గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పవిత్ర కార్తీక మాసంలో కాశీ వెళ్లే ఆంధ్రప్రదేశ్ భక్తులకు తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం నుండి ప్రత్యేక రాయి తీలతో ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేయాలని భారతీయ సనాతన హిందు ధర్మంలో తీర్థయాత్రలు ఒక బాగం' జీవితంలో ఒకసారయినా కాశీని దర్శించి 9 రోజులు కాశీవాసం చేసి మోక్షాన్ని పొందాలని తెలుగు వారికోసం రాబోయే కార్తీక మాసంలో అతి తక్కువ ధరకే రానుపోను టికెట్లతో 10 రోజులు వసతి కల్పిస్తామన్నారు. ధర్మ పరిరక్షకుడైన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కాశీని 'భవ్యకారి దివ్యకాశీ'కి కార్తీకమాసంలో 3000 మంది బ్రాహ్మలను తీసుకెళ్ళి కాశీని చూపించాలనే శ్రీ ఆదిశంకరాచార్య గోసేవా ట్రస్ట్ చేసే ప్రయత్నంలో తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం నుండి వారణాశికి టికెట్ ధరకే ప్రత్యేక రైలు ఏర్పాటు చేయాలని, హిందూ భక్తులకు ఎట్టి ఆటంకాలు కలుగకుండా కాశీయాత్రలు నిర్వహించేలా చూడాలని ఆయన అభ్యర్తించారు. వీరితో ట్రస్ట్ ప్రెసిడెంట్ రమణమూర్తి, ఆంధ్రప్రదేశ్ శబరిమలై అయ్యప్ప సేవా సమాజం వైస్ ప్రెసిడెంట్ చిత్రపు శ్యామ సుదర్శన్‌రావు, కృష్ణాజిల్లా బ్రాహ్మణ సేవాం సంఘం అధ్యక్షులు ప్రయాగ కృష్ణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీకంఠ బాబాజీ

# ఫ్రాన్స్ అధ్యక్షుడి సతీమణికి పోచంపల్లి చీరను బహూకరించిన ప్రధాని మోడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూలై15:** తెలంగాణ ఖ్యాతి ఖండాంతరాలకు వ్యాపిస్తున్నది. భారత ప్రధాని నరేంద్రమోడీ ఫ్రాన్స్ పర్యటన సందర్భంగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఆమ్మాన్యుయేల్ మెక్రాన్‌కు చందనపు చెక్కతో చేసిన సితార సంగీత వాయిద్యాన్ని, సరస్వతి విగ్రహాలు కానుకగా అందజేశారు. అలాగే మెక్రాన్ సతీమణి బ్రిగెట్టి(ఆ దేశ ప్రథమ మహిళ)కి చందనం పెట్టెలో తెలంగాణకు చెందిన పోచంపల్లి (చేతితో నేసిన) సిల్క్ ఇకత్ చీరను బహూకరించారు. ప్రధాని నరేంద్రమోడీ రెండు రోజుల పర్యటన ముగిసింది. ఈ సందర్భంగా ఇరు దేశాభినేతలు బహుమతులు ఇచ్చిపుచ్చుకున్నారు. ఫ్రాన్స్ పర్యటనలో భాగంగా మోడీకి కూడా మెక్రాన్,ఫ్రాన్స్ ప్రధాని పలు బహుమతులను ఆందజేశారు. కాగా, శుక్రవారం పారిస్‌లో అట్టహాసంగా జరిగిన బాస్టీల్ డే పరేడ్ వేడుకలకు ప్రధాని మోడీ గౌరవ అతిథిగా హాజరైన సంగతి తెలిసిందే. ఈ పర్యటనలో ప్రధాని మోడీ అరుదైన గౌరవాన్ని అందు కున్నారు. ఫ్రాన్స్ అత్యున్నత పౌర,సైనిక పురస్కారమైన గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది లీజియన్ ఆఫ్ ఆనర్‌తో మైక్రాన్ ప్రధాని మోడీని సత్కరించారు.




జగనన్న సురక్ష సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

# గ్రామ స్వరాజ్య స్థాపన దిశగా జగనన్న పరిపాలన

**జగ్గయ్యపేట, జూలై 15, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ స్వరాజ్య స్థాపన దిశగా కొనసాగుతుందని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని 14వ సచివాలయం (30, 31 వార్డులు), 6వ సచివాలయం (16, 17 వార్డులు), మండలంలోని బండిపాలెం గ్రామంలో శనివారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఉదయభాను ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా ప్రజలకు మేలు చేసే ఆలోచనలతో సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి నిరంతరం సంక్షేమం, అభివృద్ధి గురించి తపన పడుతున్న సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి జగనన్న సురక్ష వంటి బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టటం ప్రశంశనీయమన్నారు. నయాపైసా ఖర్చు లేకుండా అవసరమైన పత్రాలను ప్రజలు పొందుతున్నారన్నారు. గతంలో ధృవీకరణ పత్రాలు పొందాలంటే కార్యాలయాల చుట్టూ తిరుగవలసి వచ్చేదని, నేడు జగనన్న సురక్ష ద్వారా ఇంటి వద్దకే వాలంటీర్ వ్యవస్థ అవసరమైన ధృవపత్రాలను ఉచితంగా అందిస్తోందని వివరించారు. కార్యక్రమాల్లో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, హాఫీజున్నీసా పఠాన్ ఫిరోజ్‌ఖాన్, కౌన్సిలర్లు పి రోశయ్య, గింజుపల్లి వెంకట్రామయ్య, తన్నీరు నాగమణి-నాగేంద్ర, కాశీ కిషోర్, దువ్వల రామకృష్ణ, పట్టణ సచివాలయాల కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్రరావు, లాహోరి బద్దునాయక్, బాజీ, భవానీప్రసాదు, కుంచపు నారాయణ, షేక్ మునిహీర, వార్డు గృహసారథులు, తదితర వైఎస్ఆర్‌సిపి ముఖ్యనాయకులు పాల్గొన్నారు.




నకిలీ దంత వైద్యుడి వద్ద జప్తు చేసిన వస్తువులు

# నకిలీ దంత వైద్యుడు సహా ఫోర్జరీ సర్టిఫికెట్ తయారీదారుడి అరెస్టు

**హైదరాబాద్, జూలై 15, ప్రభాతవార్త:** పాతబస్తీలో ఓ నకిలీ దంత వైద్యుడిని, అతనికి ఫోర్జరీ సర్టిఫికేట్‌ను అమ్మిన మరో నేరగాడిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఇతని వద్ద నుంచి దంత వైద్యం చేసేందుకు అవస రమయ్యే ఉపకరణాలతో పాటు నకిలీ సర్టిఫికేట్‌ను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు శనివారం మీడి యాకు వెల్లడించారు. ఫలక్‌నుమాలోని జుబైల్ కాలనికి చెందిన ఖాజా ముజమి లుద్దీన్ (29) ఇంటర్ ఫెయిల్ అయిన వ్యక్తి. 2016 నుంచి 2020 వరకు నాలుగేళ్ల పాటు మాసాబ్‌టాంక్ వద్ద గల మిస్వాక్ డెంటల్ ఆసుప త్రిలో ఓ వైద్యుడి వద్ద సహాయకుడిగా పనిచేశాడు. ఈ సందర్భంగా దంత వైద్యం గురించి కొంత అవగాహన పెంచుకున్నాడు. దీని తరువాత మలక్‌పేట్‌లోని తన మిత్రుడు సయ్యద్ అబ్దుల్ అస్లాం (23)ని కలిసి తనకు నకిలీ దంత వైద్యుడి సర్టిఫికేట్ ఇప్పించమని కోరగా అందుకు అతను అంగీకరించాడు. కర్నాటక స్టేట్ డెంటల్ కౌన్సిల్ పేరిట బిడిఎస్ ఉత్తీర్ణుడైనట్లు ఖాజా ముజమి లుద్దీన్‌కు అస్లాం నకిలీ సర్టిఫికేట్ ఇచ్చాడు. దీని తరువాత ఖాజా ముజమిలుద్దీన్ శాలిబండలో గల ఆక్సిజన్ డెంటల్ క్లినిక్‌లో దంతవైద్యుడిగా చేరి రోగులను ఏమార్చ సాగాడు.కాగా ఖాజాముజమిలుద్దీన్ వ్యవహా రరంపై పక్కా సమాచారం అందు కున్న సౌత్,ఈస్ట్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రమేష్ నాయక్ నేతృత్వంలోని పోలీసు బృందం శుక్రవారంరాత్రి ఖాజా ముజమిలుద్దీన్‌ను అరెస్టు చేసి అంతని బండారాన్ని రట్టు చేశారు. ఈ సందర్భంగా ఇతనితోపాటు అస్లాంను కూడా అరెస్టు చేసివారివద్ద నుంచి నకిలీ సర్టిఫికేట్‌తో పాటు బల్దియా నుంచి అను మతుల పత్రాలు, రెండు సెల్‌ఫోన్లను.

ఇంకొన్ని ఉపకరణాలను జప్తుచేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ శాలిబండ పోలీసులకు అప్పగించారు.

# ప్రజా ప్రభుత్వం రావాలి..ఫ్యూడల్ రాజ్యం పోవాలి

**బిజెపి భూస్వాముల అధ్వర్యంలో బిఆర్ఎస్**

**అరాచక పాలనపై అవగాహన కోసమే పాదయాత్ర**

**కాంగ్రెస్ శాసనసభ పక్షనేత భట్టి విక్రమార్క**



శనివారం హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న భట్టి విక్రమార్క

**హైదరాబాద్,జూలై 15 ప్రభాతవార్త:** దేశంలో క్యాపిటలిస్టు వర్గజాతి సంస్థల అధ్వర్యంలో రాష్ట్రంలో భూస్వాముల అధ్వర్యంలో అరాచక పాలన నడుస్తున్నదని ప్రజలకు అవగాహన కలిపించేందుకు పాదయాత్ర చేశానని కాంగ్రెస్ శాసనసభ పక్షనేత భట్టి విక్రమార్క చెప్పారు. ఇందిరాభవన్‌లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ బలంగా ఉందని తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం రావాలని భట్టివిక్రమార్క ఆకాంక్ష వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఫ్యూడల్, దేశంలో క్యాపిటలిస్టులు కలిసి తెలంగాణాని ఇబ్బంది పెడుతున్నారని భట్టి మండిపడ్డారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉండే ప్రభుత్వాన్ని తీసుకొస్తామని ధీమాను వ్యక్తంచేశారు. సంపద, వనరులు స్వేచ్ఛ పాలకులకు మాత్రమే పరిమితమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. తొమ్మిదేళ్ళలో ఏదో అద్భుతం జరుగుతున్నట్లు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు భ్రమ కలిపిస్తున్నారు అని విస్మయం వ్యక్తం చేశారు. తెలంగాణ వనరులు ప్రభుత్వ పెద్దలు దోచేస్తున్నారని ఆరోపించారు. ధరణి అనేది ఒక మహమ్మారిగా మారిందని విమర్శించారు. ధరణిలో మా భూములు మాకు కాకుండా చేస్తున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన విమర్శించారు. తెలంగాణలో యువత నిరాశలో ఉన్నారని టెబుల్ టెన్నిస్ మహిళా క్రీడాకారిణి జీవితాన్ని భట్టి వివరించారు. టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి దళిత మహిళ ఉద్యోగం దొరకక పోవడంతో సోడాలు కొట్టుకొని బ్రతుకుతున్నదని ఆయన చెప్పారు. వ్యాయామ ఉపాధ్యాయ శిక్షణ పొందిన ఆ మహిళ తొమ్మిదేళ్ళుగా టీచర్ల భర్తీ నియామక ప్రక్రియ చేపట్టక పోవడంతో నిరుద్యోగిగా ఉందని ఆయన చెప్పారు. వృత్తికులాలు నిర్లక్ష్యం చేయడంతో బిసిలు, మద్దతు ధర చెల్లించకపోవడంతో రైతులు అన్యాయానికి గురువుతున్నారని ఆయన అన్నారు.చేనేత కార్మికులు జిఎస్‌టి వల్ల ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు. సింగరేణిని బొందపెడుతున్న బిఆర్ఎస్‌ను బొందపెట్టాలని కాంగ్రెస్ కి పట్టంకట్టాలని నిరుద్యోగులు విద్యార్థులు భావిస్తున్నారని ఆయన చెప్పారు. ఇరిగేషన్‌లో కెసిఆర్ టోటల్‌గా ఫెయిల్ అయ్యారని ఆయన చెప్పారు. కెసిఆర్ పాలనలో ఒక్క వర్గం కూడా సంతోషంగా లేరు. స్వేచ్ఛలేకుండా పోయింది. భయం భయంగా బతుకాల్సిన పరిస్థితి తెలంగాణలో వుంది.

తెలంగాణలో సామాజిక ఆర్థిక అంతరాలు కూడా పెరుగుతున్నాయి. వేల కోట్ల కాంట్రాక్టులు పొందిన కాంట్రాక్టర్లు ఒక పక్క తినడానికి తిండిలేని ప్రజలు మరోపక్క, 20మిలియన్ స్క్వేర్‌ఫీట్స్ రియల్టర్లు ఒక పక్క 20 గజాల స్థలం కూడా లేని పేదలు మరో పక్క ఉన్నారని అందుకే ఇందిరమ్మరాజ్యం రావాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అందుతున్న సాగునీరంతా కాంగ్రెస్ చలవే, కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టుల నుంచి నీరు అందుతుంది. కొత్తగా కట్టిన ప్రాజెక్టులనుంచి ఎకరం భూమికి కూడా నీరు అందడం లేదు. ఏ ఐ సి సి ఆదేశాల మేరకు మార్చి 16 నుంచి జూలై 2 వరకు 1364 కి.మీ మేరకు పీపుల్ మార్చ్ చేశానని ఆయన చెప్పారు. త్వరలో కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు సందర్శించి సెల్ఫీలు తీసుకుంటూ వాటి ప్రాముఖ్యతను నిర్మాణ వ్యయాలను ప్రజలకు వివరిస్తాం అని భట్టి విక్రమార్క అన్నారు.

## 18న రైతుల రుణమాఫీ కోసం ఆందోళన

**బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఇంచార్జ్ గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి**

**హైదరాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ గత ఎన్నికలలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. 2018లో కెసిఆర్ ప్రభుత్వం లక్ష రూపాయల వరకు రైతుల అన్ని రుణాలను మాఫీ చేస్తామని వాగ్దానం చేసి అధికారంలో వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చినప్పటికీ రుణమాఫీ ఇప్పటి వరకు జరుగలేదన్నారు. తక్షణమే రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా అధ్వర్యంలో ఈనెల 18ననిరసన ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు.రైతులకు లక్షరూపాయలలోపు ఉన్న రుణాలను వెంటనే మాఫీచేయాలని డిమాండ్‌చేస్తూ నిరసనలు చేపడతామన్నారు.

## నేటి నుంచి పాత పెన్షన్ సాధన సంకల్ప యాత్ర

**జోగులాంబ గద్వాల జిల్లా నుంచి ప్రారంభం**

**సిపిఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ**

**హైదరాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** సీపీఎస్‌ను రద్దు చేసి... పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలనే ప్రధాన డిమాండ్‌తో నేటి(ఆదివారం) నుంచి సంకల్ప యాత్రను సీపీఎస్ యూనియన్ ప్రారంభించనుంది. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల గుండా సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులను సామాజిక భద్రత కలిగించే పాత పెన్షన్ ఆవశ్యకతను ప్రభుత్వ దృష్టికి తెలియజేడానికి సీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి ఈడిగ నరేష్ గౌడ్ రాష్ట్ర బృందం నేడు జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్‌లో మొదలై రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లా, రెవిన్యూ కేంద్రాల్లో జూలై 31 వరకు ఈ యాత్ర కొనసాగనుందని సీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞతెలిపారు. ముగింపు యాదాద్రి జిల్లాలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో ముగుస్తుందని తెలిపారు. టిప్పటికే రాష్ట్రంలోని టీజీవో, టీఎన్‌జీవో, పీఆర్‌టీయూ టీఎస్, రెవిన్యూ, ట్రెసా, జ్యుడీషియల్, అగ్రికల్చర్, ఇరిగేషన్, వైద్య, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, ఎస్‌టీయూ టీఎస్ ఇతర ఉపాధ్యాయ సంఘాలు సీపీఎస్ చేస్తున్న పెన్షన్ సాధన సంకల్ప యాత్రకు సంపూర్ణ మద్దతు తెలిపాయని చెప్పారు. ఇప్పటికే దేశంలో 5 రాష్ట్రాలు సీపీఎస్ రద్దుచేసి పాత పెన్షన్‌స్కీమ్‌ను అమలు చేయనున్నట్లు ప్రకటించాయని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో కూడా సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## ఫుడ్ కమిషన్ సభ్యులు, ఇంచార్జ్ చైర్మన్‌గా గోవర్ధన్‌రెడ్డి



**హైదరాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులుగా, అదేవిధంగా ఇంచార్జ్ చైర్మన్‌గా కొణతం గోవర్ధన్‌రెడ్డి ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. శనివారం ఈ మేరకు వినియోగదారులు, ఫుడ్ అండ్ సివిల్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఉన్న ఈ ఖాళీ స్థానంలో గోవర్ధన్‌ను నియమిస్తున్నట్లు ఉత్తర్వులలో పేర్కొంది.

## మంత్రిహరీష్‌రావు సమక్షంలో పలువురు బిఆర్ఎస్‌లో చేరిక

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** నాటి సమైక్య పాలనలో తెలంగాణ దుర్భిక్షంగా ఉండేదని..నేడు సిఎం కెసిఆర్ నేతృత్వంలో స్వపరిపాలనలో సుభిక్షంగా అభి వృద్ధి, సంక్షేమంలో దేశానికే అదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర అర్థిక, అరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. మెదక్, సంగారెడ్డి నియోజ వర్గాలకు చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు అయా పార్టీలకు రాజీనామా చేసి జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యా లయంలో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే హ్యాండ్లుమ్యా కార్పోరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్‌ల అధ్వర్యంలో శనివారం మంత్రి సమక్షంలో బిఅర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి మంత్రి హరీష్‌రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వా నించారు. కార్యక్రమంలో జయరాములు, కృష్ణ, అంజనేయులు, లక్ష్మయ్య, శ్రీనివాస్‌గౌడ్, మన్నె




అవగాహన ఒప్పంద పత్రాలతో మంత్రి మల్లారెడ్డి, టాస్క్, పలు సంస్థల ప్రతినిధులు

## మరో ప్రపంచంగా హైదరాబాద్ : మంత్రి మల్లారెడ్డి

**గచ్చిబౌలిలో ఘనంగా వరల్డ్ యూత్ స్కిల్స్ డే**

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జూలై 15 ప్రభాతవార్త:** డిగ్రీలు, పీజీలు చేశామా అనేది ముఖ్యం కాదని, నైపుణ్యం ఉంటేనే జీవితంలో రాణిస్తారని తెలంగాణ కార్మిక, స్కిల్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. వరల్డ్ యూత్ స్కిల్స్ డే సందర్భంగా తెలంగాణ టాస్క్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమానికి తెలంగాణ ఎక్సైజ్, యువజన సర్వీసుల శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి మంత్రి మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ నేటి యువత చదువుతోపాటు ఉత్తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, స్కిల్‌ని అందిపుచ్చుకున్న వారే జీవితంలో ముందడుగు వేస్తారన్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న టాప్ ఐటి ఉద్యోగులు, ఐటి సంస్థల అధినేతలు, డాక్టర్లు, ఇంజనీర్లు భారతీయులేనని, అందులోనూ తెలుగువారు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారన్నారు. హైదరాబాద్‌ను మరో ప్రపంచంగా తీర్చిదిద్దిన ఘనత తెలంగాణ ఐటిశాఖ మంత్రి కెటి.రామారావుకు దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ విజన్,మంత్రి కెటిఆర్ స్కిల్‌తో నేడు హైదరాబాద్ నగరం ప్రపంచ ఐటిరాజధానిగా మారుతుందన్నారు.మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ చదువుతో నిమిత్తం లేకుం డా ప్రతి ఒక్కరిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి జీవితంలో ఉత్తమ శిఖరాలను చేరుకునే విధంగా చేస్తుంది తెలంగాణ రాష్ట్రమని అన్నారు. బతకలేక ఇతరరాష్ట్రాలకు వెళ్లే పరిస్థితి నుంచి బతికేందుకు తెలంగాణ రావాలనే స్థితికి నేడు తెలంగాణ రాష్ట్రం చేరుకుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు రంజిత్‌రెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి రాణి కుమిదిని, ఐటి శాఖ కార్యదర్శి జయేష్ రంజన్‌లతో పాటు పలు సంస్థలు, విద్యా సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీరెల్లి కుట్ర కేసు ఎత్తివేసి, 'ఉపా' రద్దుకై ప్రజాకళాలు-గళాల గర్జన'

**హైదరాబాద్(చిక్కడపల్లి), జూలై 15 ప్రభాతవార్త:** గాయనీ విమలక్క, మోహన్‌బైరాగి తదితర ప్రజా కళాకారులపై ఉపా' కేసులు ఎలా పెడతారని వక్తలు ప్రశ్నించారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య(ఏసీఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బీరెల్లి కుట్ర కేసు ఎత్తివేత,' ఉపా' రద్దుకై పోరాడుదామని' ప్రజా కలాలు-గళాల గర్జన' కార్యక్రమం ఆ ప్రాంతమంతా దద్దరిల్లింది. కార్యక్రమానికి ముందు ప్రజాకళారూపాల నిరసన ప్రదర్శనలను ప్రొఫెసర్ జయధీర్ తిరుమలరావు ప్రారంభించారు. అనంతరం' ఆట-పాట-మాట' కార్యక్రమాన్ని ప్రముఖ పాత్రికేయులు కె.శ్రీనివాస్ ప్రారంభించారు. రచయిత మిత్ర రచించిన, గానం చేసిన విమలక్క, రాకేశ్‌ల వీడియో గీతం' పాటల గొంతున ఉపా కత్తి' అంబటి నాగయ్య ఆవిష్కరించగా,' హల్లా బోల్ దీర్ఘ కవితాగానం'ను భూపాల్ ఆవిష్కరించారు.

బైరాగి మోహన్ రచించగా రాచకొండ రమేశ్ గానం చేశారు.' ఏం జరుగుతోంది తెలంగాణ రాష్ట్రంలో' ఆడిటో పాటను సినీ డైరెక్టర్ బాబ్జీ ఆవిష్కరించగా ఆ పాటను సురేశ్ రచించి గానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో తెలంగాణ విద్యావంతుల వేదిక ప్రతినిధులు ప్రొఫెసర్ హరగోపాల్, అంబటి నాగన్న, న్యాయవాది ఆచార్య కట్టా భగవం త్‌రెడ్డి, రచయిత ఎనిశెట్టి శంకర్, సనుగుల రంజిత్, రచయిత్రి దాసోజు లలిత, రాచకొండ రమేశ్, రచయిత జయరాజు, రచయిత్రి జ్వలిత, రచయిత జూపాక సుభద్ర తదితరులు మాటలు, పాటలు, కవితా గానం చేశారు.

## నూతన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలు వేగంగా పూర్తిచేయాలి

**జిల్లాలకు అదనపు కలెక్టర్లు, డిపిఓలు,**

**డిఆర్‌డిఓలకు మంత్రి ఎర్రబెల్లి వీడియో కాన్ఫరెన్స్**

**హైదరాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలు వేగంగా పూర్తిచేయాలని, హరితహారంలో లక్ష్యాలకనుగుణంగా గ్రామాల్లో మొక్కలు విరివిగా నాటాలని, దశాబ్ది సంపద వనాలు, హార్టికల్చర్ ప్లాంటేషన్ పనులలో వేగం పెంచాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అధికారులను ఆదేశించారు. శనివారం సచివాలయంలో జిల్లాల అదనపు కలెక్టర్లు, డిపిఓలు, డిఆర్‌డిఓలతో పంచాయతీరాజ్ కమిషనర్ హనుమంతరావు, స్పెషల్ కమిషనర్ ప్రసాద్‌లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లిదయాకర్ రావు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నేతృత్వంలో ప్రభుత్వం అన్ని గ్రామాలను కడిగిన ముత్యంలా చేశారన్నారు. వారి ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రంలో 12,769 గ్రామపంచాయతీలలో 6544 గ్రామపంచాయతీ భవనాలు ఉన్నాయన్నారు. మిగిలిన 6,255 గ్రామపంచాయతీ భవనాల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. హరితహారంలో భాగంగా పంచాయతీరాజ్ శాఖకు 6.7కోట్ల మొక్కలు నాటే లక్ష్యం ఇవ్వగా ఇప్పటి వరకు 2.25కోట్ల మొక్కలు నాటినట్లు మంత్రి ఎర్రబెల్లి తెలిపారు. మిగిలిన మొక్కలను కూడా త్వరగా నాటాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కొత్త వ్యవసాయ భూముల్లో దశాబ్ది సంపదవనాలు ఏర్పాటు చేయాలని, హార్టికల్చర్ ప్లాంటేషన్‌ను 50వేలచోట్ల చేయాలని, నిర్దేశించుకున్న లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌లు, డిఆర్‌డిఓ, డిపిఓలు, పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని సెప్టెంబర్ 1న చలో హైదరాబాద్

**18, 19 తేదీల్లో మండలాల్లో బైక్ ర్యాలీలు**

**ఆగస్టు 12న జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు, ధర్నాలు**

**దశల వారీగా పోరాట కార్యక్రమాలు ప్రకటించిన యుఎస్‌పిసి**

**హైదరాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయులు సెప్టెంబర్ 1న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యుఎస్‌పీసీ) నిర్ణయించింది. అలాగే జులై18, 19 తేదిల్లో మండలాల్లో బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు యుఎస్‌పీసీ నేతలు తెలిపారు. భవిష్యత్ కార్యాచరణను నిర్ణయించడం కోసం యుఎస్‌పీసీ శనివారం టీఎస్ యూటీఎఫ్ కార్యాలయంలో సమావేశం నిర్వహించింది. సమావేశంలో స్టీరింగ్ కమిటీ నాయకులు చావ రవి జంగయ్య, లక్ష్మారెడ్డి, వై అశోక్ కుమార్, పి నాగిరెడ్డి, ఎం సోమయ్య, లింగారెడ్డి, పోచయ్య, సైదులు, బి.కొండయ్య,హరికృష్ణ, శ్రీను నాయక్, సయ్యద్ షౌకత్ అలీ, కొమ్ము రమేష్, విజయ్‌కుమార్, జాదవ్ వెంకట్రావ్ తది తరులు పాల్గొన్నారు.స్టీరింగ్ కమిటీలో తీసుకున్న నిర్ణయాలను సమావేశం అనంతరం నాయకులు మీడియాకు తెలిపారు. తెలంగాణ మొదటి పీఆర్‌సీ కమిటీ గడువు ముగిసినందున వెంటనే రెండవ పీఆర్‌సీని నియమించాలని తీర్మానించారు. జులై 1,2023నుంచే మధ్యంతర భృతిని ప్రకటించాలి, రాష్ట్రంలో సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్‌విధానాన్ని అమలు చేయాలి. ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల కోడ్‌ను రూపొందించాలి, జూనియర్ లెక్చరర్ పోస్టుల్లో స్కూల్ అసిస్టెంట్స్‌కు 40 శాతం ప్రమోషన్ కోటాను పునరుద్ధరించాలి. ఉద్యోగుల ఆరోగ్య పథకం(ఇహెచ్ఎస్) ఉద్యోగులపై భారం పడకుండా సమర్థవంతంగా అమలు చేయాలని సమావేశం తీర్మానించిందని తెలిపారు. జీవో 317 అమలు అనంతరం బ్లాక్ చేసిన 13 జిల్లాల స్పౌజ్ బదలీలను వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 22వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టులను, 2015లో రేషనలైజేషన్ సందర్భంగా సర్‌ప్లస్ పేరుతో డీఈవో పూల్‌లో ఉంచిన మరొక 6వేల ఖాళీ పోస్టులను బదలీలు, పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని సమావేశంలో తీర్మానించినట్టు తెలిపారు.

## దొరపాలనలో ఆత్మహత్యలే శరణ్యం

**వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**

**హైదరాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** రాష్ట్రంలో దొర పాలనలో జనాలకు ఆత్మహత్యలే శరణ్యమే, ఉరి తాళ్లే దిక్కు అని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. ఉద్యోగాలు లేక నిరుద్యోగులు, జీతాలు రాక ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నాలాగా మరొకరికి కష్టం రాకూడదని లేఖలు రాసి మరీ ప్రాణాలు వదులుతున్నారన్నారు. చివరకు పథకాలు దక్కాల్నా గుండెలు ఆగాల్సిందేనన్నారు. నల్గొండలో మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికులుగా పనిచేసిన, దంపతులను పొట్టపెట్టుకున్న పాపం బందిపోట్ల అధ్యక్షులు కెసిఆర్‌దే అన్నారు. గతంలో జీతాలు రావడం లేదని భర్త మహేష్ ఆత్మహత్య చేసుకుంటే భార్య పుష్పలత సైతం అదేకారణంతో ప్రాణాలు విడిచిందన్నారు. అనాథలైన ఇద్దరి బిడ్డల శాపం ఈ సర్కారుగా ఖచ్చితంగా తగులుతుందన్నారు. అభివృద్ధి అంటూ గొప్పలు చెప్పే మంత్రి హరీష్‌రావుకైనా మిషన్ భగీరథ కార్మికుల కష్టాలు పట్టడం లేదన్నారు.మిషన్ భగీరథలో పనిచేసే 16వేలమంది కాంట్రాక్టు ఉద్యోగులకు శ్రమకు తగ్గవేతనాన్ని పెంచి, వారికి ఉద్యోగ భద్రతకల్పించాలన్నారు. ఇంకో కుటుంబంప్రాణాలు తీసుకోకముందే మొద్దునిద్ర వీడాలన్నారు.

## వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీవర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి: మందకృష్ణ మాదిగ



శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్ (సికింద్రాబాద్), జూలై 15 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో ఎన్నికల ప్రచారం కోసం 2013లో వచ్చిన మోడీ బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పారని, ఇందుకు సాక్షం కూడా వెంకయ్య నాయుడు, కిషన్‌రెడ్డిలేనని మందకృష్ణ మాదిగ తెలిపారు. పార్సిగుట్టలోని జాతీయ ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో జరిపిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని ఇచ్చిన హామీని తప్పారని అన్నారు. ప్రధాని మోడి ఇప్పటికే మూడుసార్లు హామీ ఇచ్చారని, ఇచ్చిన ప్రతిసారి కిషన్‌రెడ్డి కూడా పక్కనే ఉన్నారని అన్నారు. రానున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని పెట్టాలని మందకృష్ణ మాదిగ కోరారు. ఎస్సీ వర్గీకరణ కోసం బీజేపీలో సాధారణ కార్యకర్త నుంచి అందరు అంగీకరిస్తున్నారని, పార్లమెంట్‌లో మాత్రం బిల్లు పెట్టడం లేదని తెలిపారు. ఇంకా ఎందుకు జాప్యం చేస్తున్నారో అర్థంకావడం లేదని అన్నారు. ఇంకా జాప్యం చేస్తే దక్షిణాదిలో మాదిగలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేసినట్లుగా బీజేపీని నిందించే పరిస్థితి వస్తుందని తెలిపారు. వర్గీకరణ సాధించుకునేందుకు కార్యచరణ సిద్ధం చేసుకుంటామని తెలిపారు. ఆగస్టు రెండో వారంలో మాదిగల శక్తిని బీజేపీ చూడాల్సి వస్తుందన్నారు. విశ్వరూప మహాసభ, ఆగస్టు రెండోవారంలో హైదరాబాద్ శివారులో మీటింగ్ జరుపుకుంటున్నట్లు తెలిపారు.వర్గీకరణ విషయంలో రాష్ట్ర బీజేపీ ప్రముఖులు చొరవతీసుకోవాలని కోరారు. లేందటే వారివారి ఇళ్ళను ముట్టడిస్తామని మందకృష్ణమాదిగ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద నరేష్ మాదిగ, ఎంఎస్‌పి జాతీయ నాయకులు రాగటి సత్యం మాదిగ, మంద కుమార్ మాదిగ, తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు సోమశేఖర్ మాదిగ, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ప్రధానకార్యాదర్శి రాగల్ల ఉపేందర్, ఎంఎస్‌పి సికింద్రాబాద్ కోఆర్డినేటర్ డప్పు మల్లికార్జున్ మాదిగ, ఎంఆర్‌పీఎస్ జిల్లా కన్వీనర్ గణేస్ మాదిగ, బిక్కి మురళి కృష్ణ, నర్సయ్య మాదిగ, రవి మాదిగ, అరుణ్ మాదిగ, శ్రీశైలం, అజిత్, మహేష్, నరసింహ్మా, రేణుక, నర్సింగ్, శాంసన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి కార్మికులు, ఉద్యోగులు మరో పోరాటానికి సిద్ధం కావాలి

**టిఎస్ఆర్‌టిసి జెఎసి చైర్మన్ అశ్వద్ధామరెడ్డి, కన్వీనర్ హనుమంతు ముదిరాజ్**

**హైదరాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** తమ సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసి కార్మికులు, ఉద్యోగులు మరో పోరాటానికి సిద్ధం కావాలని టిఎస్ఆర్‌టిసి జేఏసీ కన్వీనర్ హనుమంతు ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఆర్టీసి సమస్యల పరిష్కారంలో, ఉద్యోగులు, కార్మికుల్లో చైతన్యం తీసుకురావాలనే ఉద్దేశ్యంతో టిఎస్ఆర్‌టిసి జేఏసీ ఆధ్వర్యంలో బస్‌డిపోలను సందర్శించి కార్మికులకు కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని జేఏసీ చైర్మన్ అశ్వద్ధామరెడ్డితో కలిసి పంపిణీచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఎస్ఆర్‌టిసిలో కార్మికులపై అధికారు వేదింపులు తారస్థాయికి చేరడంతో కార్మికులు మృతి చెందుతున్నారని, పే స్కేల్ చేయకుండా డిఏలు ఇవ్వకుండా రావాల్సిన బకాయిలు ఇవ్వకుండా ఆర్థికంగా ఆర్టీసి కార్మికులను ఆర్టీసి కార్మికులను టిఆర్ఎస్‌ప్రభుత్వం నిండా ముంచిందన్నారు. ఇప్పటికైనా ఆర్టీసి కార్మికులు మేల్కొని పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కోకన్వీనర్‌లు నరేందర్, అబ్రహం, సుద్దాల సురేశ్, హరికిషన్, ఎర్రస్వామి, జేఏసీ భాగస్వామ్య మిత్రులు పాల్గొన్నారు.

## ఓయులో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల మహా ధర్నా

**హైదరాబాద్ (ఉప్పల్), జూలై 15 ప్రభాతవార్త :** కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ ఒయులో తలపెట్టిన మహా ధర్నా విజయవంతమైంది. రాష్ట్ర వ్యాప్తంగా 12 యూనివర్సిటీల నుంచి హాజరైన కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఒయు అర్ట్స్ కళాశాల ప్రధాన రహదారి పక్కన మహా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ఒయు టీచర్స్ అసోసియేషన్ వైస్ ప్రసిడెంట్ ప్రొఫెసర్ జి.మల్లేష్ హాజరై మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా బోధన, పరిశోధన, పరిపాలన విధుల్లో కాంట్రాక్ట్ ప్రొఫెసర్లు పనిచేస్తున్నారని చెప్పారు. రెగ్యులరైజ్ చేయాలనే కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డిమాండ్ చాలా న్యాయబద్ధమైందని పేర్కొన్నారు. ఒయు మ్యాథమెటిక్స్ హెడ్ ప్రొఫెసర్ కిషన్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లతోనే నేడు యూనివర్సిటిలు నడిపిస్తున్న పరిస్థితి ఉందన్నారు. రెగ్యులర్ టీచింగ్ ఫ్యాకల్టీలతో సమానంగా అన్ని అర్హతలతో యూనివర్సిటిలలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు పనిచేస్తు న్నారన్నారు. పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు ఎస్.నాగేశ్వర్‌రావు మాట్లా డుతూ అన్ని అర్హతలతో ఎన్నో ఏళ్లుగా యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల పట్ల శ్రమదోపిడికి పాల్పడుతుందన్నారు. ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు ఉదయ్ మాట్లాడుతూ యూనివర్సిటీల పట్ల రాష్ట్ర ప్రభుత్వంనిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఒబిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు వేలాద్రి, విద్యార్థి నాయకులు రామకృష్ణ, సుమంత్, జెఎసి స్టేట్ కన్వీనర్ డా.కరుణాకర్‌రావు, బైరి నిరంజన్, డా.రాజేష్, డా.వరందాములు,డా.దత్తహరి,నారాయణగుప్త,డా.చింతా శ్యాంసుందర్, డా.భూమయ్య, రవికుమార్; డా.యశ్వంత్, డా.సురేష్, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఒయులో శనివారం ధర్నా నిర్వహిస్తున్న 12వర్సిటీల కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు

## దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి ఆటంకాలు : ఎమ్మెల్యే రఘునందన్‌రావు



శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**దుబ్బాక, జూలై 15, ప్రభాతవార్త :** దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధిలో కొందరు నాయకులు అడుగడుగునా అటంకాలు కల్పిస్తున్నారని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు వాపోయారు. దుబ్బాక పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. 2016లో సిఎందుబ్బాకకు వచ్చినప్పుడు అగ్నిమాపక కేంద్రానికి ఎకరం భూమి రైతు ఇస్తే ఇంత వరకు ఎలాంటి నిర్మాణం చేపట్టలేదన్నారు. సాక్షాత్తు సిఎం కెసిఆర్ మున్సిపల్ భవనానికి ఇచ్చిన హామీకి అతిగతిలేదన్నారు. గజ్వేల్,సిద్దిపేటలో అఘామేఘాల మీద భవనాలు నిర్మిస్తున్నారు కానీ దుబ్బాకలో మాత్రం నిర్మించడంలేదన్నారు. దుబ్బాకలో అభివృద్ధి పనులకు శిలాఫకా లు వేయకుండా ఎందుకు అడ్డుకుంటున్నారో బిఅర్ఎస్ నాయకులు సమా ధానం చెప్పాలన్నారు. దుబ్బాక నియోజకవర్గానికి రావాల్సిన నిదులు, పెం డింగ్ భవనాలు, అభివృద్ధి కోసం రూ.50 కోట్లు మంజూరు చేయాలని మంత్రులు హరీష్‌రావు, కెటిఅర్‌కు లేఖ రాసినట్లు తెలిపారు. దుబ్బాక మీద ప్రేమ ఉంటే ఉప ఎన్నికలో హరీష్‌రావు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు.

## సిద్దిపేట అభివృద్ధికి నాశక్తి ధారపోస్తా: మంత్రి హరీష్‌రావు



2003 డీఎస్సీ ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** మీ ప్రేమ..అదరాభిమానం..ఉన్నంత కాలం సిద్దిపేట అభివృద్ధికి నా శక్తి ధారపోస్తానని రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం లైట్ మోటారు వెహికిల్ అసోసియేషన్, భట్రాజ్ సంఘం, మొండివారు, మొండి సంఘం, మొబైల్ అసోసియేషన్‌లకు స్థల భవనాల మంజూరు చేసిన పత్రాలను అందజేసి మాట్లాడారు.గత పాలకులు కుల సంఘాలను పట్టించుకోలేదన్నారు.కార్యక్రమంలో సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు సాయిరాం, మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ విజిత వేణుగోపాల్‌రెడ్డి,వివిధ అసోసియేషన్‌ల నాయకులు వెంకట్, సునీల్,రాజిరెడ్డి, రమేష్, దయానంద్, అశోక్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**బోనాల పండుగ ఉత్సవాలలో పాల్గొన్న మంత్రి హరీష్‌రావు:** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సమీపంలోని దీ కొండ మైసమ్మ అలయంలో అషాడ మాసం పురస్కరించుకొని బోనాల పండుగ ఉత్సవాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. ఈ మేరకు శనివారం మంత్రి హరీష్‌రావు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని 41వ వార్డు శ్రీ సత్యసాయిబాబా తొట్టెల ఊరేగింపు కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి అయన ప్రారంభించారు. అలాగే సిద్దిపేట అర్బన్ మండలం ఎల్లుపల్లి గ్రామం లో నిర్వహించిన అషాడ మాసం ఉత్సవా లలో మంత్రి పాల్గొని పోచమ్మ, మహంకాలమ్మ అలయంలో అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింప చేయాలి:** పిఅర్‌టియు అధ్వర్యంలో ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి నేతృత్వం లో శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రం లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో వెయ్యి మంది ఉపాధ్యా యులు మంత్రి హరీష్‌రావును కలిసి 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తిం చేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అంద జేశారు. ఈ సంద ర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లా డుతూ సిఎం కెసిఅర్ దృష్టికి తీసుకెళ్లి 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తించేటట్లు చూస్తానని తెలిపారు. కార్యక్రమంలో పిఅర్‌టియు జిల్లా శాఖ అధ్యక్షులు అదరాసుపల్లి శశిధర్‌శర్మ, ప్రధాన కార్యదర్శి పంతం వెంకటరాజం, గౌరవాధ్యక్షులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు దామోదర్‌రెడ్డి, కుషాల్,మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

**మంత్రిని కలిసి మీసేవ ఆపరేటర్లు**

తెలంగాణ మీ సేవ సంఘం అసోసియేషన్ అధ్వర్యంలో మీసేవ అపరేటర్లు పడుతున్న సమస్యలపై మంత్రి హరీష్‌రావుకు వినతి పత్రం అందజేశారు. మీసేవ అపరేటర్ల సమస్యలు పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మీ సేవ అపరేటర్ల గౌరవ సలహాదారులు పాల సాయిరాం, అధ్యక్షులు గందె నాగరాజు, ఉపాధ్యక్షులు సికిందర్, ప్రధాన కార్యదర్శి అడపు మహేష్, కార్యదర్శులు కోట శ్రీకాంత్, ఫెరోజ్

# రేంజ్ లో శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకున్నాం
## -రౌడీషీటర్లపై నిరంతర నిఘా ఏర్పాటు



### -ప్రధాన నిందితులపై ఎస్పీ, డీఎస్పీ స్థాయి అధికారుల నిరంతర పర్యవేక్షణ
### -ఏలూరులో వన్ టౌన్ పిఎస్ ను ఆకస్మిక తనిఖీ చేసిన డీఐజీ, ఎస్పీలు



ప్రభాతవార్త-ఏలూరు : ఏలూరు రేంజ్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్ఠ చర్యలు చేపట్టినట్లు డిఐజి అశోక్ కుమార్ స్పష్టం చేశారు. అదేవిధంగా ఏలూరు రేంజ్ పరిధిలో రౌడీ షీటర్ల కదలికలు, కార్యకలాపాలపై నిరంతర నిఘా ఏర్పాటు చేశామన్నారు. శనివారం ఏలూరులోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఎస్పీ మేరీ ప్రశాంతి తో కలిసి డిఐజి అశోక్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేశారు. అలాగే వన్ టౌన్ లో పెండింగ్లో ఉన్న కేసుల వివరాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిఐజి అశోక్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ 2024 ఎన్నికల సమయానికి రేంజ్ పరిధిలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. అలాగే రేంజ్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ఒక ప్రణాళిక బద్ధంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇందులో భాగంగానే ప్రధాన కేసుల్లో ఉన్న నిందితుల పై జిల్లా ఎస్పీ, డిఎస్పి స్థాయి అధికారులు నిరంతరం స్వీయ పర్యవేక్షణ చేసేలా కార్యాచరణ రూపొందించామని చెప్పారు. జైలు నుండి విడుదలైన నేరస్తులు, రౌడీషీటర్ల వివరాలను ఎప్పటికప్పుడు సేకరించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించామన్నారు. రేంజ్ పరిధిలో గంజాయి సాగు అక్రమ రవాణా వేసేందుకు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, లా అండ్ ఆర్డర్ అధికారులు సమన్వయంతో దాడులు నిర్వహించేలా చర్యలు చేపట్టామన్నారు. అలాగే సెన్సేషనల్ నేరాలు విషయంలో దర్యాప్తు వేగవంతం చేసి బాధితులకు న్యాయం జరిగి నేరస్థులకు శిక్ష పడే విధంగా ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. నేరాల్లో నిందితులకు శిక్ష పడితే వేరొకరు నేరం చేయాలనే ఆలోచన చేసేందుకు భయపడతారని చెప్పారు. పోలీస్ స్టేషన్లో పరిధిలో యాక్టివ్ గా ఉన్న రౌడీ షీటర్ల పై చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త



# ప్రజా సంక్షేమానికి వైకాపా ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది : ఎమ్మెల్యే ఆళ్ల నాని



ప్రభాతవార్త-ఏలూరు : ప్రజా సంక్షేమానికి వైసీపీ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, వైయస్ఆర్సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షులు ఆళ్ల నాని అన్నారు. శనివారం ఏలూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజల నుండి అర్జీలను అందుకున్నారు. ఈ సందర్భంగా గత 10 రోజుల క్రితం స్థానిక 22వ డివిజన్ కు చెందిన గంధం మహేష్ అనే వ్యక్తి ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తూ తనకు జీవనోపాధి నిమిత్తం రేషన్ సరఫరా వాహనం మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేయడంతో దీనిపై స్పందించిన ఆళ్ల నాని సురేష్ కు రేషన్ వాహనం మంజూరు చేయించి సంబంధిత ధ్రువీకరణ పత్రాన్ని శనివారం ఏలూరులోని క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సుధీర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కారుమూరి



తణుకు, అత్తిలి -ప్రభాత వార్త:తణుకు పట్టణ పరిధి లో 22,23 వార్డులు,17,18వ సచివాలయం నందు జగనన్న సురక్ష కార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు,జేసీ ఎస్ పట్టణ కన్వీనర్ ఇందుగపల్లి బలరామ కృష్ణ,మాజీ ఎ ఏం సి చైర్మన్ చిట్టూరి సుబ్బారావు, ఎ ఏం సి చైర్ పర్సన్ నత్త కృష్ణ వేణి,పట్టణ ప్రెసిడెంట్ మంగిన సూర్య, ప్రభుత్వ హాస్పిటల్ కమిటీ చైర్మన్ దాట్ల సుందర రామరాజు,సభ్యులు రేలంగి రాంబాబు , నాయకులు పొట్ల సురేష్,సలీం, మనేపల్లి శేఖర్ ,కోటిపల్లి శ్రీనివాసు,కర్రి గంగాధర అప్పారావు, పిల్లసూరిబాబు ,వన్నెం రెడ్డి రాజా గెడ్డాడ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు కృషి చేయాలి : ఐఎంఏకు ఆళ్ల నాని సూచన



ప్రభాతవార్త-ఏలూరు : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని వైద్యులంతా కృషి చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, వైయస్సార్ సిపి ఏలూరు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆళ్ల నాని సూచించారు. శనివారం ఏలూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఏలూరు శాఖ అధ్యక్షులు డా. సదాశివరావు, డా. కృష్ణ ప్రసాద్, డా.విజయభాస్కర్ రెడ్డి, డా.బసవరాజు, డాక్టర్ రమేష్, డాక్టర్ చంద్రశేఖర రావు తదితరులు ఆళ్ల నానిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎంఏ సభ్యులు తమ అసోసియేషన్ కు భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరగా దీనిపై సానుకూలంగా స్పందించిన ఆళ్ల నాని స్థలం మంజూరు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# క్రీడాల పట్ల మక్కువ పెంచేందుకే క్రీడా సామాగ్రి



భీమవరం జూలై 15 ప్రభాతవార్త : విద్యార్థులలో క్రీడల పట్ల మక్కువ ఏర్పడేందుకు క్రీడా సామాగ్రి దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మూడు లక్షల రూపాయల విలువైన క్రీడా సామాగ్రిని ఆంధ్రప్రదేశ్ క్రీడా సాధికార సంస్థ బోర్డ్ డైరెక్టర్ కర్రి విజయలక్ష్మి కి అందజేశారు. క్రీడా సామాగ్రి ఆంధ్రప్రదేశ్ క్రీడ సాధికార సంస్థ (శాప్) విజయవాడ డి ఎస్ ఏ ద్వారా పంపిణీ చేయడం జరిగింది. వాటిలో వాలీబాల్, వాలీబాల్ నెట్స్, ఫుట్ బాల్స్, బాస్కెట్ బల్ రింగ్ నెట్స్, టెన్ని కాయిట్ రింగ్స్, టేన్ని కాయిట్ నెట్స్, స్కిప్పింగ్ రోప్స్, ఐ జంపు పోల్ విత్ క్రాస్ బార్, ఫిట్నెస్ కనేస్, క్రికెట్ కిట్స్, క్రికెట్ ఫుల్ మట్స్, తదితర 14 రకముల సామాగ్రిని సమకూర్చడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి పి ప్రశాంతి మాట్లాడుతూ ఈ క్రీడా సామాగ్రిని తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గంలోని వివిధ పాఠశాలలు, స్లమ్ ఏరియాలో వెనుకబడి ఉన్నవారికి పంపిణీ చేయాలని బోర్డు డైరెక్టర్ శ్రీమతి కర్రీ విజయలక్ష్మికి కలెక్టర్ సూచించారు. తద్వారా యువత క్రీడలలో రాణించి చెడు మార్గాలు పట్టకుండా మంచి మార్గంలో నడిచి అభివృద్ధి చెందుతారని జిల్లా కలెక్టర్ శ్రీమతి పి ప ప్రశాంతి పేర్కొన్నారు. క్రీడాంశములలో ఇచ్చే క్రీడా సామాగ్రి మంచి నాణ్యత కలిగి ఉండాలన్నారు. అప్పుడే అవి పాడవకుండా కొంతకాలం ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ శ్రీమతి పి.ప్రశాంతి అన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎం డి హెచ్ మేహార్ రాజ్, పశ్చిమగోదావరి జిల్లా చీఫ్ కోచ్ రమేష్ బాబు. కర్రీ భాస్కరరావు. తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం భారీ ర్యాలీ





నర్సాపురం...ప్రభాత వార్త : నర్సాపురం లో తెలుగుదేశం పార్టీ ఆద్యర్యంలో భారీ ర్యాలీ జరిపారు.గ్రామాలనుండి పట్టణంలో వార్డులనుండి కార్యకర్తలు తరలి వచ్చారు.ఇంచార్జి పి.రామరాజు శ్రీమన్నారాయణ కె.పెద్దిరాజు,అనంత రామారావు,పాలురి బాబ్జీ,కె.రవీంద్ర ఎస్.రాజ్యలక్ష్మి టీ. సెశీ దేవి కె.పద్మ పాల్గొన్నారు.

# సంక్షేమం ప్లస్ అభివృద్ధి జగనన్న ధ్యేయం...
## - ముదునూరి ప్రసాద్ రాజు

నరసాపురం:ప్రభాతవార్త : పథకాలు ప్రవేశ పెట్టడమే కాకుండా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అందే విధంగా ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శనివారం నరసాపురం పట్టణం పరిధిలో 12,13 వ వార్డుల సచివాలయం, మండలం పరిధిలో చామకూరిపాలెం, పసలదీవి గ్రామ సచివాలయాల వద్ద జరిగిన "జగనన్న సురక్ష" కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పాల్గొన్నారు. 12,13 వ వార్డులకు సంభందించి 779, చామకూరిపాలెం గ్రామానికి సంభందించి 1173, పసలదీవి గ్రామానికి సంభందించి 1053 ధ్రువపత్రాలను జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఉచితంగా అందజేశారు. గతంలో ఏ ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమం నిర్వహించలేదన్నారు. దళారీ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించి ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పుట్టిన బిడ్డ నుండి వ్యక్తి మరణం తరువాత కూడా ప్రభుత్వం నుండి ధృవీకరణ పత్రం అవసరమని ఆయన అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వివిధ సమయాలలో ముఖ్యమైన ధ్రువపత్రాలు కోసం ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగి ప్రజలు ఇబ్బందులు పడి సమయాన్నీ వృదా చేసుకోకుండా, ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి 11 రకాల ప్రభుత్వ ధ్రువపత్రాలు అందించడం జరుగుతుందని ఆయన వివరించారు. సుమారు 550 సేవలు ఈ సచివాలయం ద్వారా ప్రజలకు అందుతున్నాయని, భవిషత్తు రోజులలో రిజిస్ట్రేషన్ సేవలు, ట్రైన్, బస్సు టికెట్స్ సేవలు కూడా ఇక్కడే లభిస్తాయని ఆయన తెలిపారు. 16 కోట్లు 38 లక్షల రూపాయలు వివిధ సంక్షేమం పథకాల ద్వారా పసలదీవి గ్రామ%శీ%లో లబ్ధిదారుల ఖాతాలో రాష్ట్ర ముఖ్యమంత్రి నేరుగా జమ చేశారన్నారు. పథకాలు ప్రవేశ పెట్టడమే కాకుండా వాటి అమలు పై గ్రామ సచివాలయం వ్యవస్థ ద్వారా ప్రత్యేక శ్రద్ధ ముఖ్యమంత్రి చూపిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ కె వెంకటేశ్వరరావు, కౌన్సిలర్ సఖినేటిపల్లి ఉమామహేశ్వరరావు, ఎంపీడీవో వై ఎన్ శివప్రసాద్ యాదవ్, తహసిల్దార్ సయ్యద్ మౌలానా ఫజిల్, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, ఎంపీటీసీ మల్లుల సత్యనారాయణ, సర్పంచ్ ఒక రామస్వామి, బోసరపు జయప్రకాష్, అబిదా సుల్తాన్, గుంపుల రత్నం రాజు, మైలాబత్తుల శ్రీను, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# వలంటీర్లపై చంద్రబాబు, పవన్, అనిత వ్యాఖ్యలు దారుణం...

భీమవరం జులై 15 ప్రభాతవార్త : వలంటీర్ల వ్యవస్థ పై చంద్రబాబు, పవన్ కళ్యాణ్, వంగలపూడి అనితల వ్యాఖ్యలు దారుణమని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మండిపడ్డారు. శనివారం వీరవాసరం మండలం లోని వీరవాసరం, రాయకుదురు, భీమవరంలోని ఏడవ వార్డు, 19 వార్డు సచివాలయాల వద్ద జరిగిన జగనన్న సురక్ష సభలలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా గడపగడపకు ప్రభుత్వ పాలనను చేరువ చేసేందుకే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వలంటీర్ల వ్యవస్థను అమలు చేస్తున్నారని అన్నారు. అయితే పేదలకు మేలు జరుగుతుంటే సహించలేని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు తమ అక్కసును ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పై చూపిస్తున్నారని అన్నారు. మగవాళ్ళు లేనప్పుడు ఇంటి తలుపులు తడుతున్నారని వలంటీర్లను చంద్రబాబు కించపరిచారని గుర్తు చేశారు. పవన్ కళ్యాణ్ అయితే మరీ దారుణంగా వలంటీర్ల వ్యవస్థపై వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. 60 ఏళ్ల వృద్ధులను తన దగ్గరికి వస్తావా పెన్షన్ ఇస్తాను అని వలంటీర్లు చెబుతున్నట్లుగా వంగలపూడి అనిత మాట్లాడుతున్నారని, అసలు వీరు మనుషులేనా అని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత నాలుగేళ్ల కాలంలో వలంటీర్లు తమ సేవలను రాజకీయాలకు, కుల,మతాలకు అతీతంగా ప్రజలకు అందించారని, ప్రజలు ప్రతి ఒక్కరు కూడా వలంటీర్ల సేవలను గుర్తుంచుకున్నారని అన్నారు. కరోనా సమయంలో కూడా వలంటీర్లు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజలకు సేవలందించారని, అటువంటి వారిపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్,అనితలు వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని అన్నారు. జగనన్న సురక్ష పథకంలో విద్యార్థులకు అవసరమయ్యే ప్రతి సర్టిఫికెట్లు కూడా వలంటీర్లు గుర్తించి ప్రభుత్వానికి నివేదించిన వెంటనే వారికి సర్టిఫికెట్లను ఒక్క రూపాయి ఖర్చు లేకుండా అందించడం జరుగుతుంది అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరినీ వలంటీర్లు గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకే జమ చేసే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. చంద్రబాబు హయాంలో జన్మభూమి సభలు పేరుతో లబ్ధిదారుల నుండి దరఖాస్తులు తీసుకుని సభ ముగిసిన వెంటనే ఆ దరఖాస్తులను చెత్తకుప్పల్లోకి పడేసేవారని గుర్తు చేశారు. కానీ నేడు తమ ప్రభుత్వంలో వాలంటీర్లే నేరుగా వారికి కేటాయించిన కుటుంబాల వద్దకు వెళ్లి వారికి నవరత్న పథకాలలో అర్హతలు ఉన్న ప్రతి సంక్షేమ పథకాన్ని స్వయంగా ఆన్లైన్ చేసి నిర్ణీత గడువులోగానే అందించే విధంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. 2019 ఎన్నికలలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను గత నాలుగేళ్ల పాలనలో 98 శాతానికి పైగా అమలు చేశారని, అమలు చేస్తున్నారని అన్నారు. 2014 ఎన్నికలలో చంద్రబాబు 600 కు పైగానే హామీలు ఇచ్చి ప్రజలను మోసగించారని, 2019 ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో పాటుగా, ఇవ్వని హామీలను కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో 175 సీట్లకు గాను 175 సీట్లను కచ్చితంగా దక్కించుకుంటామని ఇందులో ఎటువంటి సందేహం లేదని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ స్పష్టం చేశారు. అయితే కేవలం రాజకీయ లబ్ధి కోసమే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు వలంటీర్ల పై వ్యాఖ్యలు చేస్తున్నారని, వారిద్దరు కూడా ఈ రాష్ట్రంలో ఉండరని, హైదరాబాదులో ఉంటారని, వారి వల్ల రాష్ట్రానికి శని, పీడ తగులుతుందని అన్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.





# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం మున్సిపాల్టీలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలన్నింటిని అర్హులకు సచివాయాల వలంటీర్ల ద్వారా, వారి ఇళ్ల వద్దనే అందజేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్పర్సన్ బత్తిన నాగలక్ష్మి అన్నారు. శనివారం స్థానిక రోటరీ కమ్యూనిటీ హాలులో శనివారం ఐదవ సచివాలయం పరిధిలోని 12, 13, 14వ వార్డులకు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మున్సిపల్ కమిషనర్ భవానీప్రసాద్ అధ్యక్షత వహించారు. మున్సిపల్ చైర్పర్సన్ బత్తిన నాగలక్ష్మి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లోనూ సీఎం జగన్మోహన్రెడ్డి ఎన్నికవుతారన్నారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్చైర్మన్లు కంచర్ల వాసవీరత్నం, ముప్పిడి వీరాంజనేయులు (అంజి), పట్టణ వైసీపీ అధ్యక్షుడు పిపిఎన్.చంద్రరావు, పట్టణ సచివాలయాల కన్వీనర్ చనమాల శ్రీనివాసరావు, కౌన్సిలర్లు తాతకుంట్ల నాగలక్ష్మి, షేక్ రహీమా, మానవత అయినాల రమణమూర్తి, ఉగ్గం దుర్గాప్రసాద్, నేకూరి కిషోర్, తడికమళ్ళ మురళీ, చిటికెల అచ్యుతరామయ్య, జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు పడమటి గిరిబాబు, వైసీపీ నాయకులు బత్తిన చిన్న, సొసైటీ డైరెక్టర్ చిప్పాడ వెంకన్న, గూడపాటి రాధాకృష్ణ, కంచర్ల విష్ణు, వార్డు కన్వీనరన్ రవి, మున్సిపల్ ఏఈ సంధ్యారాణి, మున్సిపల్ మేనేజర్ రమణ, డిప్యూటీ తహసీల్దార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# నేలకూలిన ఏళ్ల నాటి వృక్షం



టి.నర్సాపురం-ప్రభాతవార్త : మండలంలోని తిరుమల దేవి పేట గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షానికి ఏళ్ల నాటి మర్రి చెట్టు నేల కూలిపోయింది. దీంతో చింతలపూడి-బొర్రంపాలెం మార్గంలో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పాడింది. ఈ నేపథ్యంలో టి.నర్సాపురం ఎస్సై కే సతీష్ కుమార్ తన సిబ్బందితో సంబంధిత అధికారులతో కలిసి రోడ్డుకు అడ్డంగా పడిపోయిన వృక్షాన్ని శనివారం తొలగించారు. ట్రాఫిక్ కు ఏ విధమైన అంతరాయం కలగకుండా శరవేగంగా పనులు పూర్తి చేశారు. రోడ్డు కు అడ్డంగా ఉన్న మర్రి చెట్టును తొలగించిన నేపథ్యంలో ఎస్ఐ సతీష్ కుమార్ ను, పోలీస్ సిబ్బంది ని గ్రామ ప్రజలు మరియు మండల ప్రజలు అభినందిస్తున్నారు.


# రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశించే సత్తా బాబుకే ఉంది

చీపురుగూడెం(చాట్రాయి) జులై15, ప్రభాతవార్త : రాష్ట్ర భవిష్యత్తుకు దశ దిశ నిర్దేశించగలిగిన వ్యక్తి ఒక్క నారా చంద్రబాబునాయుడుకే ఉందని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. చాట్రాయి మండలం లోని చీపురుగూడెం గ్రామంలో శనివారం భవిష్యత్తుకు గ్యారెంటి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలలో ప్రతి వర్గానికి మేలు చేసేలా నారా చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో రూపొందించారని అందువల్లే వైసిపి నాయకులకు నిద్ర పట్టడం లేదన్నారు. మహాశక్తి పథకం ద్వారా మేనిఫెస్టోలో మహిళలకు అగ్ర పీఠం ఇచ్చారన్నారు. అమ్మకు వందనం కింద ప్రతి విద్యార్థికి 15000, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500, బస్సుల్లో ఉచిత ప్రయాణం, నెలకు మూడు సిలిండర్లు ఉచితంగా అందించడం వంటి పథకాలు టిడిపి మేనిఫెస్టోలో చేర్చారన్నారు. పథకాల అమలుకు ప్రస్తుత ముఖ్యమంత్రి లా నారా చంద్రబాబు అప్పులు తీసుకురావాల్సిన అవసరం ఉండదని సంపద సృష్టించడం ఆయనకు తెలుసన్నారు. ఒక్కసారి అంటూ అందలం ఎక్కిన జగన్ రెడ్డి తాను ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాల కన్నా రద్దు చేసిన పథకాలు ఎక్కువ అన్నారు. సంక్రాంతి కానుక రంజాన్ తోఫా క్రిస్మస్ కానుకలతో పాటు కార్పొరేషన్లను పూర్తిగా నిర్వీర్యం చేసి ఉత్సవ విగ్రహాలుగా మార్చిన ఘనత జగన్ రెడ్డికి దక్కుతుందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు తిరిగి అభివృద్ధి పథంలో నడవాలన్నా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రావాలన్న రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలన్నా దేశమనే కిరీటంలో ఆంధ్రప్రదేశ్ పెరిగి అన్నదాతగా నిలవాలన్న చంద్రబాబు ని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చాట్రాయి మండల పార్టీ అధ్యక్షులు మరిడి చిట్టిబాబు, ప్రధాన కార్యదర్శి పలగాని దుర్గారావు, గ్రామ పార్టీ



అధ్యక్షుడు తమ్మిశెట్టి లక్ష్మణరావు, యూనిట్ ఇంచార్జ్ చీకటి చెన్నారావు, మాదాసు చంద్రకళ, మందలపు ప్రసాదరావు, మందలపు జగదీష్, మంచిన పూర్ణచంద్రరావు గారు, తెలుగు యువత అధ్యక్షులు మోదిగుమూడి రమేష్ పలువురు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరాల వెంకన్న ను దర్శించుకున్న భక్తులు.



అత్తిలి – ప్రభాత వార్త : అత్తిలి మండలం ఈడూరులో ఉన్న వరాల వేంకటేశ్వరస్వామి ని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు .ఆలయ అర్చకుడు వాడపల్లి శేఖరాచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికీ సుప్రభాత సేవ , అభిషేకం ,తోమాల సేవాకార్యక్రమాన్ని నిర్వహించారు .వివిధ పుష్పాలతో స్వామి వారిని విశేషం గా అలంకరించారు .దూరప్రాంతాలనుండి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం జరిపారు.అత్తిలి బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆలయ అర్చకులు వాడపల్లి సత్యనారాయణాచార్యులు , వల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో స్వామి వారికీ సుప్రభాత సేవ , తోమాల సేవ అనంతరం దర్శన ఏర్పాట్లు చేసారు .అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు .భక్తులకు ప్రసాద వితరణ జరిపారు.

## అన్న కాంటీన్ వద్ద 305 వరోజుపేదలకుఅన్నదానం



అత్తిలి – ప్రభాత వార్త :తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో నడుస్తున్న అన్న కాంటీన్ నందు 305 వ రోజు అత్తిలి మానవతా సంస్థ అధ్యక్షుడు బోడపాటి సూర్య చంద్రరావు పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అత్తిలి మండల టిడిపి అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణ రావు,కార్యదర్శి ఆల్తి సత్యనారాయణ, మాజిఎఎంసి చైర్మన్ పోలిశెట్టి చంటి,మాజీ ఎంపిపి కేతా సత్యనారాయణ ,పట్టణ పార్టీ అధ్యక్షుడు పూతినిడి శ్రీనివాసు,కొరిపల్లి హరి,వర్రీ శ్రీను,పూతినిడి శ్రీనివాస్,పోలిశెట్టి రంగారావు,కొరిపల్లి ప్రసాద్,బోడపాటి సూర్యచంద్రరావు,కౌరు ఉమాశంకర్, మన్యం దానయ్య,అప్పన్న,బోడపాటి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.


## తక్కువధరకు నిత్యావసర సరుకులు అందిస్తాం

అత్తిలి – ప్రభాత వార్త : పౌర సరఫరాల శాఖ ద్వారా త్వరలో తక్కువ ధరకు కందిపప్పును అందిస్తామని పౌర సరఫరాల జిల్లా జిల్లా మేనేజర్ శివప్రసాద్ అన్నారు .అత్తిలి ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనం లో తక్కువధరకు బియ్యం పంపిణీని ప్రారంభించారు. సాధారణ రాకం34 రూపాయలకు , ఫైన్ రకం 40 రూపాయలకు సూపర్ ఫైన్ రకం 46 రూపాయలకు అందచేస్తునట్లు తెలిపారు .బియ్యం పథకంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ఏఎంసీ చైర్మన్ భరణి ప్రసాద్ , ఎంపిపి మక్కా సూర్యారావు , జెడ్పిటిసి అడ్డాల జానకి , జెడ్పి కోఆప్టెడ్ సభ్యుడు హబిబుద్దీన్ , సర్పంచ్ గంటా విజేత నాగరాజు వైసీపీ అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ , తాసిల్దార్ ఏ .వి. రామాంజనేయులు చినబాబు తదితరులు పాల్గొన్నారు.



## మాధవ్ కోరారు ఎంపీ కదిపారు

### 17 నుంచి విజయవాడ వరకు గుంటూరు బండి పునరుద్ధరణకు ఎంపీ రఘురాం కృషి



నరసాపురం ప్రభాతవార్త : నరసాపురం – గుంటూరు పాస్ట్ ప్యాసింజర్ ట్రైన్ తిరిగి పట్టలెక్కెందుకు కృషి చేసిన ఎం.పి రఘురామ కృష్ణంరాజుకి కృతజ్ఞతలు తెలిపిన నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు. ఎం.పి రఘురామ కృష్ణంరాజు, మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు చొరవతో ఈ నెల 17 ఉదయం 6:05 నుండి విజయవాడ వరకు తిరిగి పట్టలెక్కనున్న నరసాపురం – గుంటూరు (17282) నరసాపురం – గుంటూరు (17282) పాస్ట్ ప్యాసింజర్ రైలును గుంటూరు లో ట్రాక్ రిపైర్ నిమిత్తం జూన్ 19 నుండి నిలుపుదల చేసిన విషయం విదితమే. ఈ ట్రైన్ లో వేలాది మంది ప్రజలు, చిరు వ్యాపారులు, విద్యార్థులు, విజయవాడ లో చికిత్స నిమిత్తం నరసాపురం పరిసర ప్రాంతాల నుండి ప్రజలు నిత్యం ప్రయాణం సాగిస్తుంటారు. ట్రైన్ రద్దుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని గుంటూరు పాస్ట్ ప్యాసింజర్ ను ప్రస్తుతానికి విజయవాడ వరకు నడిచేల చర్యలు తీసుకోవాలని ఎంపి రఘురామ కృష్ణంరాజు కి మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు వివరించారు. దీనిపై ఎంపి రఘురామ కృష్ణంరాజు స్పందిస్తూ విజయవాడ రైల్వే శాఖ అధికారులతో సంప్రదించి గుంటూరు పాస్ట్ ప్యాసింజర్ విజయవాడ వరకు నడిచేలా చర్యలు తీసుకున్నారు. సోమవారం నుండి విజయవాడ వరకు ట్రైన్ తిరిగి ప్రారంభించేందుకు కృషి చేసి నరసాపురం తో పాటు పరిసర గ్రామాల ప్రజల ఇబ్బందులు తొలగించిన రైల్వే శాఖ అధికారులకు, ఎంపి రఘురామ కృష్ణంరాజు కి నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## భవిష్యత్తు గ్యారెంటీ సభ విజయవంతం చేయాలి

### మాజీ మంత్రి పితాని

పెనుమంట్ర, జులై–15, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తేతలి రాజారెడ్డి వ్యవసాయ క్షేత్ర ఆవరణలో మాజీ మంత్రి పితాని సత్యనారాయణ భవిష్యత్తు గ్యారంటీ ప్రచారంలో భాగంగా బస్సుయాత్ర సందర్భంగా శనివారం పంచ గ్రామాల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆచంట నియోజకవర్గంలో ఆచంటలో (ఆచంట మార్కెట్ యార్డ్) నుండి ఆచంట, ములపర్రు, ఇలపర్రు, సిద్దాంతం, వడలి, పెనుగొండ గ్రామలు మీదుగా మార్టేరు వరకు మోటర్ సైకిల్ ర్యాలితో బస్సు యాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. పెనుమంట్ర మండలం పంచగ్రామాల పార్టీ శ్రేణులు పెనుగొండ నుండి బైక్ ర్యాలీగా పాల్గొనాలని తెలిపారు.

**బహిరంగ సభ:**

మార్టేరు నాలుగురోడ్డుల కూడలి అయ్యప్ప స్వామి గుడి వద్ద



సాయంత్రం 06.15 నుండి 07.45 వరకు బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు, శ్రేయోభిలాషులు, అభిమానులు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. పార్టీ కార్యకర్తలు, పార్టీలో ఉన్న వివిధ కమిటీ సభ్యులు, పంచాయతీ సర్పంచ్ లు, జెడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలు, వార్డ్ మెంబెర్స్, క్లస్టర్స్, కన్వీనర్స్, కో–కన్వీనర్స్ మరియు అభిమానులు అందురూ హాజరు కావాల్సిందిగా కోరారు.

## తాత్కాలికంగా ఆక్రమణల తొలగింపు నిలుపుదల



లింగపాలెం ప్రభాతవార్త జులై 15...లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామంలోని రోడ్డుకు ఇరువైపులా ఆక్రమించుకున్న స్థలాన్ని అధికారులు తొలగించేప్రయత్నం చేశారు. ఆక్రమణదారులు రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. దీంతో ధర్మాజీగూడెం ఎస్సై పలగాని చెన్నారావు ఆక్రమణదారులతో చర్చించారు. ఆర్ అండ్ బి అధికారులు, రెవెన్యూ అధికారులు, ట్రాన్స్కో అధికారులు సుమారు రెండు గంటలసేపు ఆక్రమణదారులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా పలువురు ఆక్రమందారులు ఇక్కడే చిన్న చిన్న షాపులు పెట్టుకుని జీవనం గడుపుతున్నామని, కావాలి అంటే రెండు మూడు అడుగులు వెనక్కి జరుగుతామని, తమ పొట్ట కొట్టవద్దని అధికారులకు విన్నవించుకున్నారు. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తాసిల్దార్ మురళీకృష్ణ, ఇతర శాఖ అధికారులు తెలియపరిచారు. అయితే ప్రస్తుతానికి ఆక్రమణ ఆపడం జరుగుతుందని , ఉన్నతాధికారి ఆదేశాల మేరకు తాము ముందుకు సాగుతామని దయచేసి అందరూ ఆక్రమణ తొలగింపునకు సహకరించాలని తాసిల్దార్ మురళీకృష్ణ , ఇతర శాఖ అధికారులు ఆక్రమించుకున్న వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఏ ఈ ఎస్ సుందరం, ఎస్సై పల్లగాని చెన్నారావు, పలు శాఖ అధికారులు పాల్గొన్నారు.

## తల్లి ,కూతురు, అదృశ్యంపై కేసు నమోదు

ఉండి. జులై15. ప్రభాతవార్త : మండల పరిధిలోని ఆరేడు గ్రామానికి చెందిన తల్లి, కూతురు ,బర్రి సత్తి వేణి,బర్రి జెస్సికా ఈనెల 14వ తేదీ అర్ధరాత్రి నుండి కనిపించడం లేదనిబర్రి విజయ్ కుమారిశనివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై కే. గంగాధర్ రావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## జగనన్న సురక్ష పథకాన్ని అందరు వినియోగించుకోవాలి

### ఎమ్మెల్యే వాసుబాబు


గణపవరం జూలై 15 ప్రభాతవార్త: క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష పథకాన్ని అందరూ వినియోగించుకోవాలని ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసు బాబు) అన్నారు. శనివారం గణపవరం మండలం చిలకంపాడు,అర్ధవరం గ్రామాలలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హత కలిగిన పథకాలకు అందకుండా మిగిలిపోతున్న లబ్ధిదారులను గుర్తించి వారికి లబ్ధి చేకూర్చేందుకే ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రభుత్వం అందజేయనున్న 11 రకాల ధ్రువపత్రాలను సంబంధిత క్యాంపు నిర్వహించే తేదీనే జారీ చేసేలా తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలని, క్షేత్రస్థాయిలో అర్హత కలిగి ఉండి ఏదైనా సాంకేతిక కారణంతో అనర్హులైన వారిని గుర్తించి వారి సమస్యలను సత్వరమే



పరిష్కరించి వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ సర్పంచ్ చుక్కా అప్పారావు, ఎంపీపీ దండు వెంకటరామరాజు (అర్ధవరం రాము), జడ్పిటిసి సభ్యులు దేవరపు సోమలక్ష్మి, మండల వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ దండ రాము, తహసిల్దార్ పి లక్ష్మి, ఎంపీడీవో గద్దల జ్యోతిర్మయి, తదితరులు పాల్గొన్నారు.

## పారిజాతగిరిలో విశేష పూజలు

జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో శనివారం, శనిత్రయోదశి పర్వదినం సందర్భంగా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు సర్వదర్శనం, హారతి, అష్టోత్తర పూజలు ఆలయ ప్రధానార్చకులు నల్లూరి రవికుమారాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. శనిత్రయోదశి కావడంతో విశేష సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు పర్యవేక్షణలో అన్నప్రసాద వితరణ జరిగింది. జంగారెడ్డిగూడెంకు చెందిన షేక్ నజీర్, కోయరాజమండ్రికి చెందిన దువ్వ రామసీత అన్నప్రసాద వితరణకు ఉభయదారులుగా వ్యవహరించారు.



## మెప్మా అర్బన్ మార్కెట్ ప్రారంభం

జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చొరవతో టై అప్ ఐ ఆన్‌లైన్ ద్వారా డ్వాక్రా మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను నేరుగా కస్టమర్ ఇంటికి డెలివరీ చేసే విధంగా చర్యలు తీసుకోవడం ఎంతో సంతోషదాయకంగా ఉందని జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి అన్నారు. శనివారం స్థానిక పురసాలక సంఘ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మెప్మా అర్బన్ మార్కెట్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో చైర్‌పర్సన్ నాగలక్ష్మి మాట్లాడుతూ చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా ఆదేశాల మేరకు డ్వాక్రా మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శన, అమ్మకాలకు మెప్మా అర్బన్ మార్కెట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. డ్వాక్రా బజార్లలో ఏర్పాటు చేసిన ఉత్పత్తులు ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.భవానీప్రసాద్,



వైస్‌చైర్మన్లు కంచర్ల వాసవీరత్నం, ముప్పిడి వీరాంజనేయులు (అంజి), పట్టణ వైసీపీ అధ్యక్షుడు పిపిఎన్.చంద్రరావు, వైసీపీ నాయకులు బత్తిన చిన్న, జిల్లా వైసీపీ యువజన సంఘం అధ్యక్షుడు పదమటి గిరిబాబు, పలువురు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, టీఎల్ఎఫ్ఓ బి మెంబర్లు, టౌన్ మిషన్ కోఆర్డినేటర్ పి.నాగమణి, సీవోలు రాధ, రాణి తదితరులు పాల్గొన్నారు. ప్రదర్శనలో ఏర్పాటు చేసిన ఉత్పత్తులను చైర్‌పర్సన్ నాగలక్ష్మి, కమిషనర్ భవానీప్రసాద్‌లు కొనుగోలు చేసి, వారిని ప్రోత్సహించారు.

# మండల అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తా

## -ఎంపీపీ లంకా నిర్మల



చాట్రాయి, జులై 15, ప్రభాతవార్త : చాట్రాయి మండల అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తానని మండల పరిషత్ అధ్యక్షురాలు లంకా నిర్మల చెప్పారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని చెప్పారు. మండల పరిషత్ కార్యాలయంలో వారానికి మూడు రోజులు పాటు ఉండి ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తానని చెప్పారు. ప్రతి సోమవారం,గురువారం, శనివారం మండల పరిషత్ కార్యాలయంలో అందుబాటులో ఉంటానని చెప్పారు. మిగిలిన రోజుల్లో కూడా ప్రజలకు సేవ చేసేందుకు వంతు కృషి చేస్తానని చెప్పారు. తాను బూరుగుగూడెం సర్పంచ్ గా విధులు నిర్వహించటం వల్ల పరిపాలన అనుభవం ఉందని మండలంలో గ్రామాల్లో ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకువస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే బాధ్యత తీసుకుంటానని చెప్పారు. ముఖ్యంగా గ్రామాల్లో డ్రైనేజీ సమస్య ఉందని దీనిపై ఇప్పటికే జిల్లా పరిషత్ లో అర్జీలు సమర్పించినట్టు చెప్పారు. నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తామని గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. దళిత మహిళ నైన నాకు మండల పరిషత్ అధ్యక్షురాలు పదవి దక్కటం అదృష్టంగా భావిస్తున్నానని దీనికి మండలంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకుల సహకారం అవసరమని కోరారు. తనకు వచ్చిన ఈ అవకాశం కు మండల ప్రజలు కి రుణపడి ఉంటానని అవినీతి రహిత పాలన అందించటమే లక్ష్యంగా ముందుకు అడుగులు వేస్తున్నట్లు చెప్పారు.

## ఉపాధి హామీలో కచ్చా డ్రైన్లు ఏర్పాటు చేయండి

ఆరుగొలనుపేట(చాట్రాయి)జులై 15, ప్రభాతవార్త : ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో కచ్చా డ్రైన్లు ఏర్పాటు చేయాలని ఆరుగొలనుపేట గ్రామ సర్పంచ్ పుచ్చకాయల అప్పిరెడ్డి కోరారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం ఆరుగొలనుపేట గ్రామంలో నిర్వహించగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ ఇబ్బందిగా ఉందని ఉపాధి హామీలు ఎస్టిమేట్ వేసి కచ్చా డ్రైన్లు ఏర్పాటు చేస్తే మురికి నీరు నిల్వ ఉండకుండా ఉండే అవకాశం ఉందని ఆయన చెప్పారు. ప్రస్తుతం వర్షం కాలం అవ్వటం వల్ల డ్రైనేజీ సరిగ్గా లేకపోవడంతో నీరు నిలువ ఉండి మురికిగా మారుతోందని దీనిపై ఉపాధి హామీ అధికారులు దృష్టి సారించాలని కోరారు. ఉపాధి హామీ ఏపీవో లక్ష్మీ కుమారి మాట్లాడుతూ అంచనాలు తయారు చేస్తున్నామని త్వరలోనే పనులు ప్రారంభించేందుకు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఉపాధి హామీ ద్వారా గ్రామంలో ఎన్నో పనులను గుర్తించామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల స్పెషల్ ఆఫీసర్ నెహ్రూ బాబు మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు గ్రామానికి వచ్చినందున సమస్యలు



ఉంటే తెలియ చెప్పాలని కోరారు. సచివాలయాల ద్వారా ఎన్నో సేవలు అందిస్తున్నామని అర్హులు ఎవరికైనా అందకుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘ యూనియన్ చైర్మన్ మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి భారతదేశంలోనే ఎక్కడా లేరని జగన్మోహన్ రెడ్డికే సాధ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి దుర్గాప్రసాద్, ఏపీఎం శేఖర్, అంగన్వాడి సూపర్వైజర్ గాయత్రి, డిప్యూటీ తాసిల్దార్ నాగార్జున, వ్యవసాయ అధికారి శివశంకర్, ఈవో ఆర్డి నాగరాజు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మండపాకలో 2250 సర్టిఫికెట్లు పంపిణీ

తణుకు , అత్తిలి – ప్రభాస్ వార్త :తణుకు మండలం మండపాక గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం రాష్ట్ర మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆదేశాల ప్రకారం ,తణుకు మండలం వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు బోడపాటి వీర్రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ పాల్గొన్నారు. బోడపాటి వీర్రాజు మాట్లాడుతూ మండపాక–1 సచివాలయం పరిధిలో మొత్తం కుటుంబాలు 1629 ఉండగా 2250 సర్టిఫికెట్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. జగనన్న ప్రవేశపెట్టిన పథకాలు ,మంత్రి కారుమూరి విశేష సేవలను కొనియాడారు. ఎమ్ ఎల్ సివంక రవీంద్రనాథ్ మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా అందుతున్న 11 రకాల సేవలను ప్రజలు ఉచితంగా అందించాలని లక్ష్యంతో సీఎం ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్టు తెలియజేసారు . జగనన్న ప్రవేశపెట్టిన పథకాలు ఇంతవరకు ఎవరూ ప్రవేశపెట్టలేదని ఈ పథకాలన్నీ ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని అన్నారు.



ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అన్నపూర్ణా దేవి, ఎంపీపీ రుద్రు ధనరాజు , తాసిల్దార్ పి ఎన్ డి ప్రసాద్ , ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు కాళ్ళ సన్యాసిరావు ,సొసైటీ అధ్యక్షురాలు విజయ మూర్తి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు జంగం ఆనంద్ కుమార్, , ఎల్లారమ్మ దేవస్థానం చైర్మన్ పెండ్యాల మణికంఠ ,మాజీ ఏఎంసీ చైర్మన్ ఉండవల్లి జానకి , ఇతర నాయకులు, కార్యకర్తలు పంచాయతీ పాల్గొన్నారు.

## సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యం

నిడమర్రు, జులై 15, ప్రభాతవార్త : క్షేత్ర స్థాయిలో సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టిందని ఉంగుటూరు ఎమెష్యేల్యే పుప్పాల శ్రీనివాసరావు (వానుబాబు) అన్నారు. శనివారం భీమడోలు–2, చిలకంపాడు, అర్ధవరం గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ అర్హత కలిగి ప్రభుత్వ పథకాలు అందని వారిని గుర్తించి, లబ్ధి చేకూర్చడమే జగనన్న సురక్ష కార్యక్రమం ఉద్దేశ్యమన్నారు. జగనన్న సురక్షలో 11 రకాల ధృవపత్రాలను ప్రత్యేక క్యాంపుల్లో జారీ చేసేలా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ



సంక్షేమ ఫలాలు అందాలన్నారు. అధికారులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## గురుకుల వసతి గృహాన్ని తనిఖీ చేసిన మెజిస్ట్రేట్

జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతీ అవకాశాన్ని ప్రతీ విద్యార్థి వినియోగించుకుని క్రమశిక్షణతో విద్యను నేర్చుకుని ఉన్నత విద్యావంతులు కావాలని జంగారెడ్డిగూడెం జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కేఎస్ఆర్.తేజస్వీ అన్నారు. శనివారం జంగారెడ్డిగూడెం ఉప్పులమెట్ట మీద గల డాక్టర్ బీఆర్.అంబేద్కర్ వసతి గృహాన్ని శనివారం మెజిస్ట్రేట్ తేజస్వి ఆకస్మిక తనిఖీ చేశారు. ఆమె భోజనశాల, వంట గదులు, విశ్రాంతి గదులు, మరుగుదొడ్లను పరిశీలించారు. విద్యార్థినులకు వారికి కలిగే సౌకర్యాలు, అసౌకర్యాల గు రించి అడిగి తెలుసుకున్నారు. ప్రతీ రోజూ హాస్టల్‌లో జరిగే షెడ్యూల్ గురించి విద్యార్థినులను అడిగి



తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.రాజేష్, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉన్నత విద్య ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన డిగ్రీ కాలేజీ విద్యార్థులు

గణపవరం జూలై 15 ప్రభాతవార్త: గణపవరం గవర్నమెంట్ కాలేజీలో డిగ్రీ ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఉన్నత విద్య చదవడానికి ఏడాది ఆంధ్ర విశ్వవిద్యాలయం 2023 సంవత్సరం జూన్ 6 తేదీ నుండి 10వ తేదీ వరకు ఉన్నత విద్య ప్రవేశం కొరకు నిర్వహించిన పీజీ సెట్ ప్రవేశ పరీక్షల్లో శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు 2020–23 బ్యాచ్ విద్యార్థి విద్యార్థులు ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మొత్తం 20 మంది విద్యార్థిని విద్యార్థులు ఉన్నత విద్యకు ప్రవేశ పరీక్షల్లో అర్హత సాధించాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిజి సెట్ ప్రవేశ పరీక్షల్లో శుక్రవారం విడుదైన ఫలితాల్లో ఉత్తమ ర్యాంకు సాధించిన కళాశాల విద్యార్థిని బిఎస్సి చదువుతున్న జి సంధ్య 55 ర్యాంకు సాధించిందని మొత్తం పీజీ సెట్ లో 16 మంది



ఐ సెట్లో ఇద్దరు ఎడ్ సెట్లో ఇద్దరు మొత్తం 20 మంది అర్హత సాధించారని తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను అధ్యాపక బృందం డాక్టర్ టీ అక్కి రాజు, బి శ్రీనివాసరావు, డాక్టర్ సిహెచ్ అనురాధ, డాక్టర్ జి వి రావు, జి వెంకటరమణ, డి.వి చిన సత్యనారాయణ, తదితరులు అభినందించారు.

## రొయ్యల ట్రై మెడ మీద పడి వ్యక్తి మృతి ....

ఉండి. జులై15. ప్రభాతవార్త : రొయ్యల ట్రై మెడ మీద పడి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది .దీనికి సంబంధించి పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి .మండల పరిధిలోని కోలమూరు గ్రామంలో ఈనెల 13వ తేదీ ఉదయం 10 గంటలకు కూనప రాజు రామచంద్ర రాజు రొయ్యల చెరువు పట్టుబడికి గణపవరం మండలం కేశవరం గ్రామానికి చెందిన నల్లి కుటుంబరావు కూలీ పనికి వచ్చాడు . ఆ క్రమంలోరొయ్యలు ఉన్న ట్రై తన తల మీద నుండి ప్రమాదవశాత్తు జారి మెడ మీద పడింది .మెడ మీద బలంగా ట్రై తాకటంతో మెరుగైన వైద్యం నిమిత్తం గుంటూరుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రిలో వైద్యం పొందుతూ శనివారం ఉదయం 10 గంటలకు మృతి చెందాడు .మృతుడు కుమారుడు నల్లి నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై కే. గంగాధర్ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు .

## తమాషాలు వద్దు

### - హిజ్రాలకు పోలీసుల కౌన్సిలింగ్



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : హిజ్రాలు ఒకరి ఇంటికి పోయి దౌర్జన్యంగా డబ్బులు వసూలు చేయడం సరికాదని, ఒకరి హక్కులకు భంగం కలిగించడం మంచిది కాదని జంగారెడ్డిగూడెం సీఐ రాజేష్ హెచ్చరించారు. జంగారెడ్డిగూడెం పట్టణంలోని హిజ్రాలకు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ వద్దకు పిలిపించి కౌన్సిలింగ్ శ్రీనిర్వహించారు. బతకడానికి ఎలాంటి అవకాశాలు ఉన్నాయో, వాటిని వినియోగించుకోవాలని సూచించారు. మండలం మొత్తం మీద ఎక్కడ ఎలాంటి సంఘటనలు జరిగినా రౌడీషీట్లు ఓపెన్ చేస్తామన్నారు. దానివల్ల ఏ ప్రభుత్వ జాబుకు అవకాశం ఉండదన్నారు. ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని హెచ్చరించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొన్న వారిపై మినిమం ఫోర్స్ వినియోగించవచ్చని కోర్టులు చెబుతున్నాయన్నారు. తమాషాలు చేయకుండా బుద్ధిగా ఉండాలన్నారు. రహదారుల మధ్యలో వేగంగా వెళ్తున్న వాహనదారులకు అడ్డుగా నిలబడి డబ్బులు వసూలుకు, దౌర్జన్యాలకు పాల్పడినతే అలాంటి వారిపై కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని సీఐ రాజేష్ హెచ్చరించారు.

## పెదవేగిలోని అంభేద్కర్ సోషల్ వెల్ఫేర్ ఆశ్రమ కళాశాలను తనిఖీ చేసిన ఆర్డిఓ



ప్రభాతవార్త-ఏలూరు : జిల్లాలోని పెదవేగి మండల కేంద్రంలో గల డా. బిఆర్. అంభేద్కర్ సోషల్ వెల్ఫేర్ ఆశ్రమ కళాశాలను ఏలూరు ఆర్డిఓ కె. పెంచల కిషోర్ శుక్రవారం రాత్రి సందర్శించి రాత్రి బస చేసారు. జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ వారి ఆదేశాలు మేరకు పెదవేగిలోని డా. బిఆర్. అంభేద్కర్ సోషల్ వెల్ఫేర్ ఆశ్రమ కళాశాలను ఆర్డిఓ పెంచల కిషోర్ సందర్శించి స్టడీ ఆవర్స్ లో భోదనా తీరును పరిశీలించారు. ఆశ్రమ కళాశాలలో ఆహార పదార్థాల తయారీ, నాణ్యత, పరిసరాలను ఆయన పరిశీలించారు. మరుగుదొడ్ల నిర్వహణను ఆయన పరిశీలించి సంబంధిత సిబ్బందికి తగిన ఆదేశాలు ఇచ్చారు. కళాశాలలో సౌకర్యాలపై విద్యార్ధులను ఆడిగి తెలుసుకున్నారు. రాత్రి ఆశ్రమ కళాశాలోని విద్యార్ధులతో కలిసి నిద్రచేశారు. శనివారం ఉదయం విద్యార్ధులతోపాటు అల్పాహారం తీసుకొని వాటి నాణ్యతను పరిశీలించారు. కళాశాల భోదనా సిబ్బందితో సమావేశమైన ఏలూరు ఆర్డిఓ పెంచల కిషోర్ అకడమిక్ స్టాండర్డ్స్ మరింత మెరుగ్గా ఉండేలా విద్యాబోధన ఉండాలన్నారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో పొదలు, తుప్పలను తొలగించే కార్యక్రమంలో పాల్గొని విద్యార్ధులతో కలిసి శ్రమదానం చేశారు.

## పేదల కోసమే జగనన్న సురక్ష



పోడూరు, జూలై 15, ప్రభాత వార్త : రాష్ట్రంలోని వాలంటీర్లు అందిస్తున్న సేవలను ప్రపంచమంతా గుర్తించి ప్రశంసిస్తుంటే వారిపై ప్రతిపక్ష పార్టీలు నీచంగా అనుచితంగా వ్యాఖ్యలు చేయడం దారుణమని ఆచంట నియోజకవర్గం ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీ రంగనాథరాజు అన్నారు. పి పోలవరం గ్రామంలో సర్పంచ్ కుచర్లపాటి పద్మనాభ రాజు అధ్యక్షతన శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాలంటీర్ల ద్వారా ఎలాంటి ఖర్చు,ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన శ్రమ లేకుండా మీ ఇంటికి వచ్చి సంబంధిత పత్రాలను 11 రకాల ధ్రువపత్రాలు అందజేస్తున్నారని తెలిపారు. క్యాలెండర్ అర్హత ప్రామాణికంగా మతాలకు వర్గాలకు పార్టీలకు అతీతంగా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పనిచేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి రుడా చైర్ పర్సన్, ఆచంట నియోజకవర్గ మేడపాటి షర్మిలారెడ్డి, జడ్పిటిసి గుంటూరు పెద్దిరాజు, ఎంపీపీ ఎస్. సుమంగళి సాగర్, పోతిమూడి రామచంద్రరావు, మండల వైఎస్ఆర్పీ నాయకులు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మొగల్తూరు గ్రామంలో భవిష్యత్తు గ్యారంటీ చైతన్య యాత్ర విజయవంతం



మొగల్తూరు జూలై 15 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన భవిష్యత్తు గ్యారంటీ చైతన్య యాత్ర శనివారం నరసాపురం నియోజకవర్గం నరసాపురం పట్టణంలో రాష్ట్ర నుండి మాజీ మంత్రులు, వివిధ ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు కలిసి బస్సు యాత్ర ద్వారా నరసాపురం చేరుకొని మాజీ శాసనమండలి చైర్మన్ , తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఏం ఎ షరీఫ్,నరసాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పొత్తూరి రామరాజు కలిసి ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు భవిష్యత్తు గ్యారంటీ చైతన్య బస్సు యాత్ర ప్రారంభించారు నరసాపురం పట్టణం నుండి రుస్తుంభాద వైపునుండి సితారామపురం మీదుగా మొగల్తూరు గాంధీ బొమ్మ సెంటర్ కి చేరుకొన్నారు అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన సభలో ప్రాశాంగించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులైన పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు, మాజీ ఎంఎల్ సి అంగర రామ్మోహనరావు, తాడేపల్లిగూడెం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వలవల బాబ్జి, రాష్ట్ర మత్స్యకార ప్రధాన కార్యదర్శి బర్రె ప్రసాద్, నర్సాపురం తెలుగుదేశం అబ్జర్వ్ గుత్తుల సాయి, మాజీ ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప జిల్లా మహిళా అధ్యక్షురాలు శిరిడి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ప్రజలకు వైద్యం విద్య వంటివి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించిన ఘనత చంద్రబాబు నాయుడు అన్నారు అలాగే ప్రతి గ్రామంలో సిసి రోడ్లు ఏర్పాటు డ్వాక్రా మహిళలకు రుణమాఫీలు రుణాలు వంటి ఎన్నో సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందజేశారు ఈ ప్రభుత్వం వైయస్సార్ ప్రభుత్వం గ్రామాలలో స్వనుమట్టిని వేసారని వైయస్సార్ ప్రభుత్వం నిలదిసారు అధికంగా కరెంట్ బిల్లులు పెరిగాయి పేద ప్రజలకు ఇసుకకొరువు పనులు లేక కరోనా టైంలో లబోదిబోమన్నారు తెలుగుదేశం ప్రభుత్వంలో పేద ప్రజలకు ఇల్లు మంజూరు చేస్తే కట్టిన ఇల్లును ఇంతవరకు ఇవ్వలేదని గుర్తు చేశారు రానున్న రోజుల్లో 2024 తెలుగుదేశం గద్దె ఎక్కడం కాయం అని జోస్యం చెప్పారు ప్రజలు తెలుగుదేశం పార్టీ ని చూసారు ఈ ప్రభుత్వాని చూస్తూ న్నారు మద్యం మాఫియా ఇచ్చిన ఎన్నికలో మద్యం మాఫియా చేస్తాను అని మాట మార్చిన జగన్మోహన్ రెడ్డికి రాబోయే ఎన్నికల ప్రజలు బుద్ధి చెప్తారన్నారు ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలకు తెలుగుదేశం నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గుబ్బల నాగరాజు జోగి పండు, అద్దాల బాబ్జి, డోల్ల రత్నం రాజ, వర్ధనపు సుధాకర్, పస్వాని ఏడుకొండలు సత్తినేని, త్రిమూర్తులు ,సర్వేశ్వరరావు నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమ వసతి గృహాల్లో అధికారుల పల్లెనిద్ర

### -హాస్టల్స్ లో సౌకర్యాలు, సమస్యలపై ఆరా తీసిన అధికారులు





ప్రభాతవాత్ర-ఏలూరు : జిల్లా వ్యాప్తంగా సంక్షేమ వసతిగృహాల్లో వసతి మౌలిక సదుపాయాలను పర్యవేక్షించడానికి క్షేత్ర పర్యటనలు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. ఈ మేరకు శుక్ర, శనివారాల్లో జిల్లా వ్యాప్తంగా సంక్షేమ వసతి గృహాలను సందర్శించిన పలు అధికారులు వసతి గృహాల్లో పల్లెనిద్ర చేశారు. ఆయా అధికారులకు నిర్ధేశించిన ప్రాంతాల్లో పర్యటించిన పలు శాఖల జిల్లా అధికారులు ఆయా సంక్షేమ వసతి గృహాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్ధులకు అందుతున్న వసతులు గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో సదుపాయాలు, ఆహార పదార్ధాల నాణ్యత, విద్యార్ధుల పడక, స్నానాల గదులను పరిశీలించారు. అనంతరం విద్యార్ధులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం వారికి అందుతున్న విద్యాభోదన గురించి ఆరా తీశారు. విద్యార్ధులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా రెవిన్యూ అధికారి ఎవిఎస్ఎస్ మూర్తి ఏలూరులోని ప్రభుత్వ బిసి హాస్టల్ నెంబరు-2 ను, ఏలూరు ఆర్డిఓ కె. పెంచల కిషోర్ పెదవేగిలోని డా. బిఆర్. అంభేద్కర్ సాంఘీక సంక్షేమ జూనియర్ కళాశాలను, జెడ్పి సిఇఓ కె.రవికుమార్ చింతలపూడిలోని సోషనల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్ ను, జంగారెడ్డిగూడెం ఆర్డిఓ ఝాన్సీరాణి వేలేరుపాడులోని గిరిజన ఆశ్రమపాఠశాల వసతి గృహాన్ని, ఐటిడిఎ ఇంఛార్జి పిఓ జివివి. సత్యనారాయణ పోలవరంలోని సోషల్ వెల్ఫేర్ బాలుర వసతి గృహాన్ని, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ జి. నెహ్రూబాబు ప్రభుత్వ గిరిజన సంక్షేమ హాస్టల్ ను, సోషల్ వెల్ఫేర్ జేడి వి. జయప్రకాష్ ముదినేపల్లిలోని బిసి బాలుర వసతి గృహాన్ని, జిల్లా విద్యాశాఖాధికారి కొయ్యలగూడెం మండలం అంకలగూడెం సోషల్ వెల్ఫేల్ బాలుర వసతి గృహాన్ని, ఎస్ఇ కార్పోరేషన్ ఇడి కుముదిని సింగ్ పూళ్లలోని సోషల్ వెల్ఫేర్ బాలికల వసతిగృహాన్ని, జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫీసరు ఆర్వి. నాగరాణి ఏలూరులో బిసి బాలికల వసతిగృహాన్ని, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు భీమడోలులోని సోషల్ వెల్ఫేర్ వసతిగృహాన్ని, డ్వామా పిడి రాము జంగారెడ్డిగూడెంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్సియల్ పాఠశాలను, ఏలూరు మున్సిపల్ కమీషనరు ఎస్. వెంకటకృష్ణ ఏలూరు లోని బిసి బాలుర హాస్టల్ ను, ఎపియంఐపి పిడి రవికుమార్ ద్వారకాతిరుమలలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ పాఠశాలను, జిల్లా ఆడిట్ ఆఫీసరు ఎవిఆర్. గంగాధరరావు లింగపాలెం మండలం సింగగూడెం సాంఘీక సంక్షేమ బాలుర వసతిగృహాన్ని, డిపిఓ తూతిక శ్రీనివాస్ వట్లూరులోని సోషల్ వెల్ఫేర్ బాలికల రెన్సిడెన్సియల్ పాఠశాలను, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎన్ ఎస్. కృపావరం కొవ్వలిలోని సోషల్ వెల్ఫేర్ బాలుర వసతి గృహాన్ని, ఏలూరు డిఎల్డిఓ రమణ ఉంగుటూరు మండలం కైకరం లోని సోషల్ వెల్ఫేర్ బాలుర వసతిగృహాన్ని సందర్శించారు. ఆయా వసతి గృహాల్లో సమస్యలను గుర్తించి అందుకు తగిన చర్యలు చేపట్టేందుకు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.

## దళితులకు న్యాయం చేయలేని హెూంమంత్రి



**నిడమర్రు, జులై 15, ప్రభాతవార్త** : రాష్ట్రంలో దళిత సామాజికవర్గానికి చెందిన హెూం మంత్రి ఉన్నప్పటికీ దళితులకు న్యాయం చేయలేకపోయారని ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గుడిసే దేవానంద్ విమర్శించారు. శనివారం ఉంగుటూరు ఎస్సీ బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా దేవానంద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎస్సీ యువత ఉపాధికి రూ. 59వేల కోట్లను కేటాయించిందన్నారు. ఒక్క ఆంధ్రప్రదేశ్‌కు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ. 15వేల కోట్లు మంజూరు చేసిందన్నారు. ఈ నిధులను ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పంపిణీ చేయవలసి ఉందన్నారు. ప్రతీ జిల్లాలోనూ 50వేల మంది ఎస్సీ నిరుద్యోగ యువత ఉన్నారని, వారికి వివిధ యూనిట్లు ఏర్పాటుకు ఎటువంటి పూచీకత్తు లేని రుణాలు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించిందన్నారు. అయితే, ఈనిధులను దారి మళ్ళించారన్నారు. లీ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకురాలు శరణాల మాలతీరాణి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగమోహనరావు, ఏలూరు పార్లమెంట్ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు వెంకటేష్, ఏలూరు జిల్లా ఎస్సీమోర్చా కార్యదర్శి కిరణ్‌కుమార్, బీజేపీ ఏలూరు జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు ఎం. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం ....

ఉండి . జూలై 15. ప్రభాతవార్త : జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చిత్రపటానికి ఆ పార్టీ ఉండి నియోజకవర్గ ఇన్చార్జ్ జుత్తిగ నాగరాజు ఆధ్వర్యంలోస్థానిక రిజిస్టర్ ఆఫీస్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం వద్ద పవన్ కళ్యాణ్ చిత్రపటానికి వీర మహిళలు జనసైనికులు శనివారం పాలాభిషేకం చేశారు . ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ వైసీపీ నాయకులు ప్రోత్భలంతో ఉండి పెద వంతెన సెంటర్లో పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను మండల వాలంటీర్లు దగ్ధం చేయటం సిగ్గుచేటు అన్నారు . వాలెంటీర్లపై పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించిన మాటలను వక్రీకరించి ఫెదర్థాలు వచ్చే విధంగా ప్రసారం చేసుకున్నారని విమర్శించారు. వైసీపీ తాటాకు చప్పుళ్ళకు జన సైనికులు వీర మహిళలు భయపడేది లేదని తెలిపారు . రానున్న ప్రజాక్షేత్రములో ఎవరి బలబలాలు ఎలాగ ఉంటాయో అనేది ప్రజలే తేలుస్తారని తెలిపారు. వైసీపీ నాయకులు అధికార బలంతో పవన్ కళ్యాణ్ పై ఇష్టరీతిన మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు . నోరు ,నాలుకను అదుపులో పెట్టుకోవాలని హితవు పలికారు . ఈ కార్యక్రమంలో ఉండి ,ఆకివీడు ,కాళ్ళ, పాలకోడేరు ,పార్టీ మండల అధ్యక్షులు ,వీర మహిళలు జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

## నిడదవోలులో రూ 87 లక్షలతో నీటి వనరుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జి శ్రీనివాస్ నాయుడు



నిడదవోలు జూలై 15 (ప్రభాతవార్త) : నిడదవోలు పట్టణంలోని గాంధీనగర్ 16వ వార్డు నందు మాలకోడు చెరువు 4.33 ఎకరాలలో 87 లక్షలతో నీటి వనరుల అభివృద్ధి పరుచు పనులకు శంకుస్థాపన చేసిన శాసనసభ్యులు జి శ్రీనివాస నాయుడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలకోడు ప్రాంతాన్ని సుందరవణంగా తీర్చిదిద్దడమే తమ ధ్యేయమని అన్నారు. పట్టణంలో పురపాలక సంఘ పరిధిలో పలు అభివృద్ధి పనులు ప్రాధాన్యత క్రమంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, మున్సిపల్ కమిషనర్ కె.వి పద్మావతి, వైస్ చైర్మన్లు కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**సుబ్బరాజుపేటలో సురక్ష కార్యక్రమం**


సుబ్బరాజుపేట సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఇంటింటికి నిర్వహించిన సర్వేలో కుల ధ్రువీకరణ పత్రాలు 736 ఆదాయ ధ్రువీకరణ పత్రాలు 489 ఆధార్ మొబైల్ లింక్ 43 వచ్చిన దరఖాస్తులను పరిష్కరించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గంగుల వెంకటలక్ష్మి మున్సిపల్ కమిషనర్ కేవీ పద్మావతి కౌన్సిలర్ పిట్ట పద్మావతి గోపిరెడ్డి శ్రీనివాస్ పట్టణ జగనన్న సురక్ష కార్యక్రమం కోఆర్డినేటర్ షేక్ షాన్ బాషా పలువురు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిఎంజిఎస్ వై పనులు జనవరిలోగా పూర్తిచేయండి : జెడ్పి చైర్మన్ పద్మశ్రీ



ప్రభాతవార్త-ఏలూరు : పిఎంజిఎస్ వై పథకం కింద రూ. 4.33 కోట్లతో సత్యవోలు గ్రామంలో చేపట్టిన రోడ్డు పనులను శనివారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ పరిశీలించారు. ఈ రోడ్డు నిర్మాణ పనులను పంచాయితీరాజ్ ఇంజనీరు ఇన్ ఛీఫ్ బాలునాయక్ తో ఆమె పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా పిఎంజిఎస్.వై. పథకం కింద సత్యవోలు నుండి వడ్డిగూడెం వెళ్లు 4.9 కిలోమీటర్లు రోడ్డు పనులు 2024 జనవరి కల్లా పూర్తిచేయాలని చైర్ పర్సన్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ రోడ్డుకు ఇరువైపులా కాలువ కలిగియుండటం వలన రోడ్డు నిర్మాణ పనులను ఆధునిక ఎఫ్ డిఆర్ సాంకేతికతతో నిర్మించుటకు అవసరమైన ఏర్పాట్లను పరిశీలిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఇంజనీరింగ్ అధికారులు రోడ్డునిర్మాణ పనులు వేగవంతం చేసి జనవరి లో రోడ్డు ప్రారంభానికి సిద్ధ చేయాలని ఆమె తెలిపారు. అనంతరం సత్యవోలు గ్రామంలో ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలైన రైతు భరోసాకేంద్రం, గ్రామ సచివాలయం, భవన నిర్మాణ పనులను చైర్ పర్సన్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ పద్మశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పరిపాలన సౌలభ్యంకోసం గ్రామాల్లో ప్రజలకు సత్వర పౌరసేవలు అందించడానికి సచివాలయాలు, వాలంటరీ వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలను వారి గ్రామాల్లో అందించడం జరుగుతుందన్నారు. రైతాంగానికి మేలు చేకూరే విధంగా గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల రైతాంగానికి అన్ని విధాలా సమాచారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. సత్యవోలు గ్రామం నుండి వడ్డిగూడెం రోడ్డు ఏర్పాటు ద్వారా ప్రజలకు ఎంతగానోమేలు చేకూరుతుందని తెలిపారు. ఈ పర్యటనలో పంచాయితీరాజ్ ఎస్ఇ చంద్రభాస్కరరెడ్డి, ఇఇ రమణమూర్తి, డిఇలు లీలామోహన్, సురేష్, వైసిపి బిసి సెల్ అధ్యక్షులు ఘంటా ప్రసాదరావు, ఇతర ఇంజనీరింగ్ అధికారులు మరియు స్థానిక నాయకులు ముంగర రమేష్, వైకుంతపు ధనుంజయ, సొంగల ఉమామహేశ్వరరావు, సకల కొత్తపల్లి గ్రామ సర్పంచ్ సేపేని రంగారావు, తెంటు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రాజెక్టు ప్రాంతం వద్ద 27.850 నీటిమట్టం



పోలవరం జూలై 15 (ప్రభాతవార్త) :ఎక్కువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు క్రమేపి గోదావరి వరద ప్రాజెక్టు ప్రాంతం వద్ద 27.850 నీటిమట్టం పెరిగింది. ఈ వరద నీరు అప్రోచ్ ఛానల్ మీదుగా పోలవరం ప్రాజెక్ట్ స్పిల్ వే లోకి ప్రవహించింది. ఇప్పటికే ఇరిగేషన్ అధికారులు స్పిల్ వే 48 గేట్లు ద్వారా 1.50 లక్షల క్యూసెక్కుల గోదావరి వరద నీటిని దిగువకు తరలిస్తున్నారు. ఈ సీజన్లో గోదావరి నది పెరిగినప్పటికీ రాక్ ఫీల్డ్ డ్యామ్ బండ్ 2 ప్రాంతంలో పనులు ఆగకుండా చర్యలు చేపట్టామని అధికారులు చెబుతున్నారు. ఉదృతంగా ప్రవహిస్తున్న గోదావరి వరద ఎగువ కాపర్ డాం ప్రాంతానికి ఉధృతంగా చేరుకుంది. శనివారం సాయంత్రానికి పోలవరం ప్రాజెక్టు వద్ద గోదావరి నీటిమట్టం 17.91 మీటర్లకు చేరుకుందని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. గోదావరి వరద పెరిగినప్పటికీ ప్రాజెక్టు ప్రాంతంలో రక్షణ చర్యలు ముందుగానే చేపట్టడం జరిగిందని చెప్పారు.

## అప్పల నాయుడు ను పరామర్శించిన మాజీ మంత్రి పితాని



పెనుమంత్ర, జూలై-15, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిసిని అప్పల నాయుడు(వంటల నాయుడు) ను మార్టేరు స్వగృహం నందు శనివారం మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ పరామర్శించారు. శుక్రవారం అప్పల నాయుడు చిన్న కుమారుడు పిసిని లక్ష్మణ్ కుమార్ (22) ఆకస్మిక మృతి చెందారు. మాజీ మంత్రి పితాని సత్యనారాయణ అప్పల నాయుడి ని ఓదార్చి ధైర్యం చెప్పారు. మార్టేరు రెండో వార్డ్ నెంబర్ అప్పలనాయుడు భార్య పిసిని దుర్గ ను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కర్రి అచ్యుత రామారెడ్డి, తమనంపూడి శ్రీనివాస్ రెడ్డి, కారిపల్లి భాస్కరరావు, కోణాల శ్రీనివాసరెడ్డి, తేతల సోమిరెడ్డి, తేతల రాజారెడ్డి, కోణాల చంద్రశేఖర్ రెడ్డి, నల్లిమిల్లి వివేకానంద రెడ్డి, ముదునూరి రాజేష్, కీర్తి చైతన్య, వెలగల బుల్లిరామ రెడ్డి, వెలగల మల్లికార్జున్ రెడ్డి, తోలేటి రాంబాబు, పితాని తో ఉన్నారు.

## పేద దళిత కుటుంబాలకు ఆర్థిక సాయం





**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త** : మండలంలోని పేరంపేటకు చెందిన మూడు పేద దళిత కుటుంబాలకు శనివారం స్థానిక నారా లోకేష్ సేవా సమితి అధ్యక్షుడు ఆకుమర్తి రామారావు ఆర్థిక సాయం చేశారు. మండల టీడీపీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామ టీడీపీ అధ్యక్షుడు గోలి రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చదలవాడ కిషోర్ పోలియో వ్యాధి వల్ల రెండు కాళ్ళు పనిచేయక ఆర్థికంగా ఇబ్బంది పడుతుండటంతో రామారావు రూ. 5వేలు, ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన కొట్ర నర్సయ్య కుటుంబానికి 25 కిలోల బియ్యం, వంట సామాగ్రి, దుప్పట్లు, రూ. 2వేలు నగదు, గుండెపోటుతో ఇటీవల మృతి చెందిన తమదిశ అంజయ్య కుటుంబానికి రూ. 3వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ మాట్లాడుతూ చింతలపూడి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు నారా లోకేష్ సేవా సమితి ద్వారా ఆకుమర్తి రామారావు ఆర్థిక సాయం అందించడం హర్షించదగ్గ విసక్ష్మీమన్నారు. మండల పార్టీ తరపున ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షుడు గోలి రామకృష్ణారెడ్డి, సర్పంచ్ కంకిపాటి కుమారి, గ్రామ ఉప సర్పంచ్ గోలి సత్తిరెడ్డి, చింతలపూడి నియోజకవర్గ టీడీపీ మహిళా కన్వీనర్ చిలపరెడ్డి ఇంద్రాణి, అద్దేపల్లి రవి, కారుమూరి దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న పాలనలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు రుడా చైర్మన్ షర్మిలరెడ్డి



పెనుమంత్ర, జూలై-15, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని రుడా చైర్మన్ మేడపాటి షర్మిల రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నత్తారామేశ్వరం, జుత్తిగ గ్రామములలోని సచివాలయం పరిధిలో స్థానిక శాసనసభ్యులు మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు తో కలిసి జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అర్హులైన లబ్ధిదారులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. జగనన్న పాలనలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. వాలంటీర్లు మీ గడప వద్దకే వచ్చి మీకు కావాల్సిన 11 రకాల సేవలను ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఎప్పటికప్పుడు ప్రజలకు ఇంకేం చెయ్యాలి అని ఆలోచిస్తూ,ఎన్నో కార్యక్రమాల ద్వారా ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు మాట్లాడుతూ మండలంలో నవరత్నాల ద్వారా ప్రధాన సమస్యలను తీర్చడం జరిగిందని అన్నారు. చెప్పిన దానికంటే ఎన్నడూ లేనంతగా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చడం జరిగిందని అన్నారు. సంక్షేమ పథకాలు మరిన్ని ప్రవేశపెట్టి అమలు జరపాలంటే కేవలం సీఎం జగన్ వల్లే సాధ్యమని పిలుపునిచ్చారు. రానున్న ఎలక్షన్లలో సీఎం జగన్ ను ఆశీర్వదించాలని కోరారు. మరల ప్రజలను మోసం చేయడానికి ప్రతిపక్ష పార్టీలు కుట్రలు చేస్తున్నాయని వాటిని తిప్పి కొట్టాలని కోరారు. అనంతరం నాయకులు ప్రజాప్రతినిధులతో కలిసి . లబ్ధిదారులకు జగనన్న సురక్ష ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు కర్రీ వెంకటనారాయణ రెడ్డి(వాసు),జడ్పిటిసి కర్రీ గౌరీ సుభాషిని,పెనుగొండ ఏఎంసీ చైర్మన్ వెలగల వెంకటరమణ(మిస్సమ్మ),తహసిల్దార్ అశోక్ వర్మ, ఎంపీడీఓ పూర్ణ బాబ్జి, హౌసింగ్ ఏఈ మల్లేశ్వరరావు, గ్రామ సర్పంచ్ లు వీర్రెడ్డి, వార్డు సభ్యులు, ఎంపిటిసిలు, గ్రామ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.